మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 20.08.2026 | సంపుటి : 01 | సంచిక : 231 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 20.08.2026 | Volume : 01 | Issue :231 | Pages : 12 | Cost : 2/- |





## ప్రతి రైతుకు సకాలంలో
# రుణాలు అందాలి

**● బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి ● వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి ● బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచన**



**హైదరాబాద్,ఆగస్టు 19 :** అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఓ-ఘాఓఇలకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. కింద రూ.4,463 కోట్ల విలువైన

మిగతా2లో...



## ఉచిత పథకాల పేరుతో
# ప్రజాధనం వృధా

**భూసేకరణలో బాధితులను పట్టించుకోరా..?**

**కళ్యాణలక్ష్మి విచారణపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఆగస్టు 19 :** ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలం గాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను

మిగతా2లో...



## లోక్‌సభ సీట్లు యథాతథంగా
# కొనసాగించాలి

**అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 19 :** లోక్‌సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర

మిగతా2లో...

## సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం



**- ప్రజలతో మమేకమే లక్ష్యంగా పీఏసీ సమావేశం**

**నిజామాబాద్, ఆగస్టు 19 :** జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

మిగతా2లో...

# కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

**● కోవిడ్ రికార్డుల దాపరికం నిజమేనని ఒప్పుకోలు ● నవంబర్ 12న శిక్ష ఖరారు చేయనున్న కోర్టు ● ప్రపంచవ్యాప్త తప్పిదాన్ని చైనాపైకి నెట్టే ప్రయత్నంవెల్లడవుతున్న వాస్తవాలు..అమెరికా ఫెడరల్ కోర్టులో నేరాన్ని అంగీకరించిన ఫౌచీ సలహాదారు డేవిడ్ మోరెన్స్**



**గ్రీన్‌బెల్ట్ (మేరీల్యాండ్),ఆగస్టు 19 :** కోవిడ్ మహమ్మారి చైనా లేబొరేటరీస్ నుంచి ప్రపంచంలోకి విస్తరించిందని అమెరికా చేసిన ప్రచారం అవాస్తవమని తేలిపోయింది. తాను చేసిన తప్పుల్ని చైనా మీదకు నెట్టి, ఆ దేశాన్ని అభాసుపాలు చేయాలనే ప్రయత్నాల గుట్టురట్టు అయ్యింది. కోవిడ్ సమయంలో అంతటి దుష్ప్రచారం తమ దేశంపై జరుగుతున్నా, చైనా భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టిందే తప్ప, ఏనాడు ఏ దేశాన్ని నిందించలేదు. దీనితో భారతదేశంలో కూడా చైనా లేబరేటరీల నుంచే కోవిడ్ మహమ్మారి వచ్చిందనే ప్రచారాన్ని

మిగతా2లో...




## ఫోటో జర్నలిస్టుగా
# చంద్రబాబు

## 22/ఎ సమస్యకు
# ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

**● ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి ● పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి ● అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం**



**హైదరాబాద్,ఆగస్టు 19 :** నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఎ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఎ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఎ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఎ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న

మిగతా2లో...

## అర్హులు ఓటరు జాబితాలో..
# అనర్హులు జాబితా బయట

**- ఎన్నికల సంఘం**

**సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం**




## పార్టీ లైన్ దాటిన
# కొండా సుస్మిత

**సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు**

**సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ**




# ప్రశ్నిస్తే..అరెస్టులా?

**● మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్**

**● నివాసాల వద్ద భారీగా మోహరించిన పోలీసులు**



**హైదరాబాద్,ఆగస్టు 19 :** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం దారుణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదారబాద్ సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసానిని పోలీసు లు హౌస్ అరెస్టు చేశారు. కోకాపేట్‌లోని హరీశ్‌రావు నివాసం వద్ద నార్సింగి ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసులు మోహరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దారుణమన్నారు.

కోకాపేటలోని హరీశ్‌రావు నివాసానికి నార్సింగ్ పోలీసులు వెళ్లి, వారిని బయటికి వెళ్లకుండా ముందుగానే హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్ట్ విషయాన్ని తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

మిగతా2లో...

# 22/ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

పత్రాలు ఏమిటి?
గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

22/ఎభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

22/ఎ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ధి పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

# ప్రశ్నిస్తే..అరెస్టులా?

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి చేరుకుని అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులకు ఆస్పత్రి సందర్శనకు వెళ్లకుండా ఎలాంటి అనుమతి లేదని చెప్పడం సరికాదన్నారు. ఆస్పత్రుల్లోని డొల్లతనం, ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతా యనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అరెస్టులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై నిరంతరం బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు.

## ఎమ్మెల్యే తలసాని హౌజ్ అరెస్ట్

సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకవైపు ప్రజా ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ మరోవైపు అక్రమ నిర్బంధాలు, తప్పుడు కేసులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు ఆస్పత్రిని సందర్శించకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆస్పత్రి సందర్శనకు వెళ్తామంటే ప్రభుత్వానికి ఎందుకంత భయమని నిలదీశారు. అక్రమ నిర్బంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలనే ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలకు త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# అర్హులు ఓటరు జాబితాలో..అనర్హులు జాబితా బయట

**హైదరాబాద్,ఆగస్టు 19 :** అర్హులైన ఓటరు మిగలకూడదు.. అనర్హుడు ఓటరు జాబితాలో చేరకూడదని ఉన్నతాధికారులకు తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎన్నిక సంఘం కార్యాలయంలో ఎస్ఐఆర్ సర్-2026పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓలు, ఈఆర్ఓలతో సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని వారిని ఆదేశించారు.
అనామలీస్, నో- మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

క్లకెయిమ్స్, అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణలు చేపట్టాలని తెలిపారు. జాబితాలోని కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని వారికి వివరించారు.

ఫారం 6, 6ం, 7, 8పై కెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం చేయ్యాలన్నారు. ఓటర్లకు నోటీసుల వివరాలు బీఎల్‌వోలు స్పష్టంగా చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నో- మ్యాపింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

**- సంస్కరణలపై సుప్రీంలో విచారణ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 19 :**నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్-2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# టేబుల్‌పై డిఎంకె అవినీతి ఫైల్స్

**వాటిని అప్పడే తెరిచేలా చేయకండి**

**తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు**

**చెన్నై,ఆగస్టు 19 :**ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

(మొదటి పేజీ తరువాయి)

మోడీ సర్కారు నిరోధించేచర్యలు చేపట్టలేదు. కాలం గిర్రున తిరిగి, నిజం నిలకడ మీద ప్రపంచానికి తెలిసి వస్తున్నది. అసలు కోవిడ్ వైరస్‌పై ప్రయోగాలు చేసింది అమెరికానే అనీ, ఆ దేశం దానికోసం నిధుల్ని కూడా సమకూర్చిందని ఆ ఆపరేషన్‌లో భాగస్వాములు అయిన మాజీ అధికారులు ఇప్పుడు స్పష్టంచేస్తున్నారు. దీనిపై అమెరికాలో నమోదైన కేసుల్లో ఇప్పటికే పలువురు అరెస్టు అయ్యారు. కరోనా పరిశోధనలకు అమెరికా నిధులు సమకూర్చిం దని ఆ దేశ మాజీ అధికారి అంగీకరించారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాన వైద్య సలహాదారు డాక్టర్ ఆంథోనీ ఫౌచీ వద్ద సలహాదారుగా పని చేసిన డేవిడ్ మోరెన్స్ ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించారు.కొవిడ్ వైరస్‌పై పరిశోధనలకు వెచ్చించిన నిధుల రికార్డులు, ఇతర పత్రాలను అధికారిక సిస్టమ్‌లో కాకుండా, చట్టాల నుంచి తప్పించుకోవడానికి వ్యక్తిగత ఇ-మెయిల్స్‌లో దాచినట్లు పేర్కొన్నారు. కొవిడ్ పరిశోధన గ్రాంట్లకు సంబంధించి ఏప్రిల్ 2020 నుంచి ఏజెన్సీకి అందిన ప్రజా రికార్డుల అభ్యర్థనలను అడ్డుకున్నట్లు డేవిడ్ మోరెన్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు ఆయనను విచారించగా.. తన తప్పును అంగీకరించారు. కోవిడ్ మహమ్మారి మొదలైన సమయంలో ఆంథోనీ ఫౌచీ 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అలర్జీ అండ్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్' (ఎన్ఐఏఐడీ) అధిపతిగా ఉండగా, తాను సహాయకుడిగా ఉన్నానని ఫెడరల్ కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా మోరెన్స్ పేర్కొన్నారు. వుహాన్ ల్యాబ్ నుంచి కొవిడ్-19 ఉద్భవించిందన్న ఆరోపణల నేపథ్యంలో.. గబ్బిలాల్లోని కరోనా వైరస్‌లపై చేస్తున్న పరిశోధన గ్రాంటును నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ రద్దు చేయాలని నిర్ణయించుకుంది.అయితే, ఆ గ్రాంటును పునరుద్ధరించడానికి ల్యాబ్ నుంచి కొవిడ్ లీక్ అయిందన్న విషయాన్ని తప్పుడు కథనంగా చూపేలా సాయం చేస్తానని మోరెన్స్ చైనాలోని యాజమాన్యానికి హామీ ఇచ్చారని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అందులో భాగంగానే కరోనా సహజసిద్ధంగా, జంతువుల నుంచే వ్యాప్తి చెందిందనే వాదనను బలంగా ప్రచారం చేయించారన్నారు. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు వారు ప్రభుత్వ ఇ-మెయిల్ ఖాతాకు బదులుగా మోరెన్స్ వ్యక్తిగత ఖాతాను ఉపయోగించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లు గుర్తించామన్నారు. దీంతో ఈ విషయంపై ఆంథోనీ ఫౌచీని కూడా విచారించే అవకాశం ఉంది. కరోనాపై ప్రమాదకర పరిశోధనల కోసం చైనాలోని వుహాన్ ప్రయోగశాలకు అమెరికా నుంచి నిధులు అందాయని, ఆ వైరస్ పుట్టుకపై వాస్తవాలను అగ్రరాజ్య ఉన్నతస్థాయి వ్యక్తులు తొక్కిపెట్టారని జూన్‌లో అమెరికా మాజీ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ వెల్లడించారు. ఈ మొత్తం కుట్ర వెనుక ఉన్న వ్యక్తి.. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు ప్రధాన వైద్య సలహాదారుగా పనిచేసిన ఆంథోనీ ఫౌచీ అని పేర్కొన్నారు. త్వరలో ఫౌచీని కూడా విచారించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ కేసు విచారణలో కోవిడ్ మూలాల రికార్డులు దాచేందుకు కుట్ర పన్నినట్టు డేవిడ్ మోరెన్స్ చెప్పడం వల్ల ఇప్పుడు అంతర్జాతీయస్థాయిలో దీనిపై చర్చకు ప్రాధాన్యత ఏర్పడింది. అమెరికా అసలు రంగు బయటపడుతున్నదని పలు దేశాల్లో ప్రజల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

# లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు.
అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

# ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

**అమరావతి,ఆగస్టు 19 :**

వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు సీఎం అభినందనలు తెలిపారు. మానవ అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

# సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డీసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

# ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

(మొదటి పేజీ తరువాయి)

16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.

క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

# ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

(మొదటి పేజీ తరువాయి)

లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయ పడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో గురువారం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# పార్టీ లైన్ దాటిన కొండా సుస్మిత

- **సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు**
- **సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ**



**హైదరాబాద్,ఆగస్టు 19 :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుమార్తె కొండా సుస్మిత వ్యవహారంపై తెలంగాణ పీసీసీ అగ్రహం వ్యక్తం చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని నిర్ణయించింది. మరోవైపు కొండ సుస్మితపై క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే సీరియస్ అయిన సంగతి తెలిసిందే. ఆమెపై కఠిన చర్యలకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని ఆ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పార్టీకి సంబంధించిన లక్ష్మణ రేఖను ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్న తర్వాత ఆమెపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంకో వైపు ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక అందజేయాలని ఇప్పటికే టీపీసీసీ చీఫ్‌ను ఆమె కోరిన విషయం విదితమే. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని వెల్లడించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలపై పార్టీ సీరియస్ అయింది.

# శ్రీశ్రీశ్రీ బసవేశ్వర ఆలయ భూమిలో అక్రమ తవ్వకాలు.

- త్రవ్వకాలను నిలిపివేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మార్వోకు ఫిర్యాదు.



కోటగిరి/ప్రజావాణి:–నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని కోటగిరి, రాంపూ ర్ గ్రామ శివారులను కలుపుకొని వెలిసిన శ్రీ బసవేశ్వర ఆలయ ప్రాంగణంలో కొంతమంది అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారని ఆలయ కమిటీ సభ్యులు వాపోయారు. ఈ విషయమై బుధవారం ఆలయ భూమిని కాపాడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ కోటగిరి మండల ఎమ్మార్వో గంగాధర్ కు ఆలయ కమిటీ సభ్యులు,కోటగిరి గ్రామస్తులు రాత పూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.గుడికి వెళ్లే ప్రధాన దారినే కొందరు తవ్వేస్తున్నారని. దీనివల్ల భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు.ఈ విషయమై అక్కడ ఉన్న గుత్తేదారుకు ప్రశ్నించగా మాకు సర్వేయర్ అక్కడి వరకు చూపించాడని సమాధానమిచ్చా రని.మీకు ఎవరు తవ్వమని చెప్పారని అడిగితే వారు సరైన సమాధానం ఇవ్వ లేదని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ బసవేశ్వర ఆలయం మండల ప్రజలకు ఎంతో పవిత్రమైనదని.వెంటనే ఎమ్మార్వో ఈ తవ్వకాలను అడ్డుకుని ఆలయ భూమిని రక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు కే.గణేష్,కే.పెద్ద సాయిలు,ఎన్.నర్సయ్య,బి.శివ రాజు, జే.పోశట్టి,జి. శ్రీనివాస్,కే. గంగారెడ్డి,ఎన్.పెద్ద సాయిలు, కే.పెద్ద గంగారం,బి.నారా యణ,జి.సాయికుమార్,సాయి బాబా, కూచి అరుణ్ కుమార్,కోటగిరి గ్రామస్తు లు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి





మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 19, ప్రజావాణి: మంథని మండలం సూర్యపల్లిలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏటీఎం ఏ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ద్వారా నూనె గింజల సాగు, ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ డి ఏ అంజనీ మిశ్రా, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏ డి ఏ అంజనీ మిశ్రా మాట్లాడుతూ కృత్రిమ ఎరువుల వినియోగాన్ని తగ్గించి, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య నూనె గింజల సాగు, కిచెన్ గార్డెన్ నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. కె వి కె శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు పప్పు దినుసుల సాగును ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు.

# చల్లా ధర్మారెడ్డి హౌస్ అరెస్ట్..

- రేవంత్ రెడ్డికి భయమెందుకు?
- చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..



ప్రజావాణి ఆగస్టు 19హనుమకొండ: నర్సంపేట బంద్ నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ప్రజల పక్షాన ప్రశ్నిస్తే నిర్బంధం.. ప్రభుత్వాన్ని నిలదీస్తే హౌస్ అరెస్ట్.. ఇదేనా కాంగ్రెస్ చెప్పుకునే ప్రజా పాలన? అని చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు .నర్సంపేట ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చి నిరసన వ్యక్తం చేస్తుంటే.. ఉద్యమానికి మద్దతు తెలిపే నాయకులను పోలీసులు అడ్డుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు."విగ్రహం తొలగిస్తే చరిత్ర చెరిగిపోదు.. నాయకుడిని నిర్బంధిస్తే ప్రజల గొంతు మూగబోదు" అని చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి విగ్రహాన్ని తొలగించడం ద్వారా ఆయనపై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చెరిపేయలేరని స్పష్టం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి జరిగిన అవమానంపై ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని అణచివేయడం ఎవరి తరం కాదన్నారు."నన్ను హౌస్ అరెస్ట్ చేయడం కాదు.. ప్రజాస్వామ్యాన్ని హౌస్ అరెస్ట్ చేయడమే. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు.. గొంతు నొక్కి ప్రజల ఆగ్రహాన్ని అణచలేరు" అని చల్లా ధర్మారెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తన తప్పును సరిదిద్దుకుని పెద్ది సుదర్శన్ రెడ్డి గారి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని, అక్రమ నిర్బంధాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# చౌటకూర్ మండలం శివంపేట్ లో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు





మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 19 (శివంపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు శివంపేట్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం కెమెరా సృష్టికర్త, ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షులుగా ఎం. రమేష్, ఉపాధ్యక్షులుగా పి. విట్టల్, జనరల్ సెక్రటరీగా అనిల్ కుమార్, క్యాషియర్‌గా నవీన్ గౌడ్, ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోడూరి రాములు,శ్రీను, ప్రభాకర్ గ్రామ మాజీ సర్పంచ్ తో పాటు గ్రామ పెద్దలు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కోటగిరిలో పాలిటెక్నిక్ విద్యార్థుల రాస్తారోకో

- రాష్ట్ర ప్రభుత్వం జీవో 97 రద్దు చేయాలని డిమాండ్.
- ఈ జీవో వల్ల లక్షలా ది పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ ప్రమాదం.
- పీడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు



కోటగిరి/ప్రజావాణి:–తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో 97 ద్వారా రాష్ట్రంలోని లక్షలాదిమంది పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పీడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు ఆరోపించారు. బుధవారం పిడిఎస్యు,డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కోటగిరి పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావంగా పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి వారు ర్యాలీగా వచ్చి మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పీడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, నిజామాబాద్ జిల్లా డిఎస్ఎఫ్ఐ అధ్యక్షులు జీవన్ రాథోడ్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం యాంగ్ ఇండియా ఇంటిగ్రె టెడ్ స్కిల్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ డిప్లమా విద్యా ర్థులను శక్తి పాలసీలో కలుపుతూ ఐటిఐతో సమానంగా ఉంచలని జీవో 97 ను ముందుకు తీసుకురావడం పాలిటె క్నిక్ విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ కోర్సును ప్రత్యేక కోర్సుగా చూడాలని.పాలిసెట్ ద్వారా 3 సంవత్సరాలు టెక్నికల్ కోర్సు చేసే విద్యార్థులను మిగతా కోర్సులతో సమానంగా చూడ కూడదని డిమాండ్ చేశారు.గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు లక్షలాదిగా నిరసనలు చేపడుతున్నారని తెలిపారు.విద్యార్థుల ఆవేదనకు అనుగు ణంగానే నేడు విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని అన్నారు.ఎస్బిటిఇటి ను బలోపేతం శక్తి పాలసీ ని వెనక్కి తీసుకోవాలని ఈ జీవో నెంబర్ 97 ను వెంటనే రద్దు చేయా లని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామనిఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, నిజామాబాద్ జిల్లా డిఎస్ఎఫ్ఐ అధ్యక్షులు జీవన్ రాథోడ్, నిజామాబాద్ జిల్లా పిడిఎస్యు నాయకులు సాయికుమార్, డిఎస్ఎఫ్ఐ నాయకులు జాదవ్ ప్రణయ్,సామాజిక సేవ కార్యకర్త తోట శ్రీకాంత్,బోధన్ డివిజన్ పిడిఎస్యు నాయకులు ఉదయ్, పాలిటెక్నిక్ విద్యార్థిని,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో యాదాద్రిలో గిరి ప్రదక్షిణ...

- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.
- హాజరైన యాదాద్రి ఆలయ ఈవో భవాని శంకర్.





ఆగస్టు 19 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానముగా విరాజిల్లుతున్న యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం రోజు ఆలయ అధికారుల ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ ఈవో భవాని శంకర్ ఆలేరు శాసన సభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి పాల్గొన్నారు. వేకువ జామున ఆలయ ముఖ మండపంలో అర్చకులు శతఘటాభిషేకాన్ని అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించి గిరి ప్రదక్షణకు విచ్చేసిన భక్తులకు యాదగిరిగుట్ట గిరి ప్రదక్షణ యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , ఈవో భవాని శంకర్ లతో కలిసి గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. స్వాతి జన్మ నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఈ గిరిప్రదక్షిణలో వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. గోవింద నామస్మరణలు , భక్తుల ఆధ్యాత్మిక సందడితో యాదగిరిగుట్ట పరిసరాలు మార్మోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్ర నలుమూలల నుండే కాక జిల్లా మండల పట్టణాల నుండి భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందుతూ గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.

# భువనగిరిలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు...

- ఘనంగా ఫోటోగ్రఫీ డే జెండా ఆవిష్కరణ.
- ఫోటోగ్రఫీ పితామహుడు డాగురేకు నివాళులర్పించిన జిల్లా మండల పట్టణ సభ్యులు.





ఆగస్టు 19 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ప్రపంచ ఫోటోగ్రఫీ 187వ డే నీ పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాటూరి నరసింహ అధ్యక్షతనలో బాబాసాహెబ్ అంబేద్కర్ , ఫోటోగ్రఫీ పితామహుడు డాగురేకి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఫోటో గ్రఫీ జెండాను ఎగురవేసిన అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తిని పించు కుంటూ ఫోటోగ్రఫీ డే శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కూడా ఆధునిక టెక్నాలజీ ఏఐని అందిపుచ్చుకొని ఫోటో గ్రఫీ రంగంలో మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి కోయా నర్సింగ్ రావు , కోశాధికారి నాగు నరేష్ , జిల్లా సభ్యులు కేస దశరథ , కుచ్చుల ఐలయ్య , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దిడ్డికాడి రాము , ఉపాధ్యక్షులు పాశం ప్రవీణ్ , అన్నగంటి రాజు , బొజ్జా మధు , మాజీ పట్టణ అధ్యక్షులు రావుల నాగరాజు , కొత్త నగేష్ సభ్యులు , అంజలి స్టూడియో జోగు సతీష్ , ధరం పాల్ , విక్రమ్ , రావుల శ్రీనివాస్ , మహేష్ , నరేష్ , వీరన్న , చిన్న రాజు , గణేష్ , మనోజ్ , బాలరాజు, సాయి , నరసింహ , వెంకట నరసింహ , అనిల్ , రవికృష్ణ , మంద ఉపేందర్ , బొబ్బిలి రాజు , బెలిదే రాజు , రవి , చినరాజు , శ్రీకాంత్ , మురళి , దేవా , మద్ది ప్రసాద్ , పెంట బాలరాజు ఉపేందర్, కటకం భాను , మండల , పట్టణ ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# కుషాయిగూడ, రాధికా ఎక్స్ రోడ్స్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించాలి

- ఉప్పల్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 19 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కుషాయిగూడ ఎక్స్ రోడ్స్, రాధికా ఎక్స్ రోడ్స్ వద్ద రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు రెండు ఫ్లైఓవర్లను నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవడం జరిగింది కుషాయిగూడ, రాధికా ఎక్స్ రోడ్స్ ప్రాంతాలు ఈసీఐఎల్, కీసర, నాగారం తదితర ప్రాంతాలకు ప్రధాన అనుసంధాన కేంద్రాలుగా ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, పెరుగుతున్న నివాస ప్రాంతాలు, భారీగా పెరిగిన వాహనాల రాకపోకల కారణంగా ఈ రెండు ప్రధాన కూడళ్ల వద్ద ప్రతిరోజూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా రద్దీ సమయా ల్లో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల సమయం, ఇంధనం వృథా కావడంతో పాటు వాయు, శబ్ద కాలుష్యం పెరుగుతోందని పేర్కొన్నారు అలాగే ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రమాదాల అవకాశాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు ఈ నేపథ్యంలో కుషాయిగూడ ఎక్స్ రోడ్స్ వద్ద ఒక ఫ్లైఓవర్, రాధికా ఎక్స్ రోడ్స్ వద్ద మరో ఫ్లైఓవర్ నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి, ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు, నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు ఈ రెండు ఫ్లైఓవర్లు నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సాఫీగా సాగడంతో పాటు ప్రమాదాలు తగ్గుతాయని, కీసర, నాగారం, కుషాయిగూడ, ఈసీఐఎల్ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల దీర్ఘకాలిక రవాణా సమస్యకు పరిష్కారం చూపే ఈ రెండు కీలక ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, త్వరితగతిన మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలి

- రైతులు చిరుధాన్యాలు, ఆరుతడి ప ంటల సాగుపై దృష్టి సారించాలి: సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



దేవరకొండ,గుడిపల్లి, ఆగస్టు 19, ప్రజావాణి:ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు చేపట్టాల్సిన పంటల సాగుపై గుడిపల్లి రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిపల్లి గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ముందుగానే ఎల్‌నినో ప్రభావంపై రైతులను అప్రమత్తం చేస్తోందనిప్రస్తుతం దాని ప్రభావం ఏ విధంగా ఉందో మనందరం చూస్తున్నామని అన్నారు. రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలపై ఆధారపడకుండా ఆరుతడి పంటలు, చిరుధాన్యాలతో పాటు పెసలు, కందులు, అలసంద వంటి పంటలను సాగు చేయాలని సూచించారు.ఆరుతడి పంటల సాగుతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులపై ఆర్థిక భారం పడకుండా ఉంటుందని, అప్పుల ఊబిలో చిక్కుకోకుండా రైతులు స్థిరమైన ఆదాయం పొందేందుకు అనుకూలమైన పంటలను ఎంచుకోవాలని సర్పంచ్ సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సూచిస్తున్న పంటలపై అవగాహన కల్పించేందుకే రైతు వేదికలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ రాజు, పీఏసీఎస్ సీఈఓ ప్రభాకర్, ఏఈఓ దుబేరతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ భారీ ర్యాలీ

**ప్రజావాణి ఆగస్టు 19 పరకాల, ఆగస్టు 19:** పరకాల పట్టణంలో పాలిటెక్నిక్ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సుమారు 250 మంది విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఇదే అంశంపై పరకాల పాలిటెక్నిక్ వద్ద ఎస్ఎఫ్ఐ నిరసన చేపట్టినట్లు స్థానిక వార్తా కథనాలు కూడా పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని, ఎస్‌బీటీఈటీ బోర్డును అభివృద్ధి చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో హాస్టళ్లు, ల్యాబ్‌లు, భవనాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని, అధ్యాపకులు, సిబ్బంది సర్వీస్ నిబంధనలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం



స్పందించకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్‌బీటీఈటీని స్వతంత్రంగా కొనసాగించాలని, డిప్లొమా విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలని పరకాలలో విద్యార్థులు డిమాండ్ చేసినట్లు ఇతర స్థానిక కథనాలు కూడా వెల్లడించాయి. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కోకిల సాయి తేజ, పట్టణ కార్యదర్శి ఎం.డి. అఫ్రోజ్, నాయకులు విక్కీ, ప్రశాంత్, రాహుల్, నాగరాజ్, అభినవ్, బన్నీతో పాటు






పలువురు పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికల్ గోసంగి సంఘ నాయకులకు ఘన సన్మానం



**రాయికల్, ఆగస్టు 19(ప్రజావాణి):** రాయికల్ పట్టణ గోసంగి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లె పురుషోత్తం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి, గోసంగి కుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కమిటీ నాయకులను జిల్లా గౌరవ అధ్యక్షులు నేరెళ్ల వినోద్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలమడుగు రమేష్, జిల్లా అధికార ప్రతినిధి మొలుగు వెంకటేష్‌లను రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘానికి నిస్వార్థంగా సేవ చేసి, సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని నూతన నాయకులకు సలహాలు,సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ గోసంగి కుల సంఘ యూత్ అధ్యక్షులు కలమడుగు స్వామి,కేతం గంగరాజం, రామచంద్రం, నేరెళ్ల విజయ్,కలమడుగు పెద్ద నర్సయ్య,మల్లేష్, సంపతి గంగాధర్, సోరపాక రాజేశం,సందెల గణేష్,రాకేష్,సంపతి మధుకుమార్, మోనుగురి నరేష్,కాదాసు అన్వేష్, కలమడుగు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ పారిశుద్ధ్య కార్మికులు నిరసన

**ప్రజావాణి ఆగస్టు 19** ఈరోజు కమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమంలో కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ గారు మాట్లాడుతూ



పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను వారి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు పారిశుద్ధ కార్మికులు నిర్వహిస్తున్న వృత్తి ఎంతో కష్టతరమైనదని ప్రతిరోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల ఆరోగ్యం గ్రామాల పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు వారు ఎంత కఠిన పరిస్థితుల్లో పని చేస్తున్నారో గుర్తించి వారిని న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ల్యాదెళ్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీలు ఎన్నిక

- **గోవిందు రవికుమార్ మాదిగ**
- **ఎమ్మార్పీఎస్ దామెర మండల కో ఇంచార్జి**

**దామెర, ఆగస్టు 19: ప్రజావాణి** మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీతో పాటు అనుబంధ సంఘాల నూతన గ్రామ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ దామెర మండల కో ఇన్‌చార్జి గోవిందు రవికుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సీనియర్ నాయకులు ఆకునూరి రాజ్‌కుమార్ మాదిగ, గ్రామ ఉపసర్పంచుల సంఘం నాయకులు సంఘాల శేఖర్ మాదిగ, సంఘాల భరత్ మాదిగ, ల్యాదెళ్ల రవి మాదిగ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గోవిందు రవికుమార్ మాదిగ మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ సాధించిందన్నారు. మాదిగలతో పాటు పేద, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి పలు సంక్షేమ పథకాలను సాధించిందని తెలిపారు.

మత దురహంకారం, కుల వివక్ష, సాంఘిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి



బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలన్నారు. అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి, పేదరిక నిర్మూలన కోసం ఉద్యమించాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల కమిటీలు రద్దయిన నేపథ్యంలో గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూతన విద్యార్థులు, యువతను ఉద్యమంలోకి తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో సంస్థలను బలోపేతం చేయాలని కోరారు. మహనీయుల ఆశయాల సాధన, పీడిత వర్గాల విముక్తి కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచించిన ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి సంస్థాగతంగా బలపడుతూ రాజ్యాధికారం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ల్యాదెళ్ల గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ**

అధ్యక్షుడిగా చింతం ప్రభాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ల్యాదెళ్ల ఎల్. రవి మాదిగ, ఉపాధ్యక్షుడిగా బాబు మాదిగ, కోశాధికారిగా సంఘాల నాగరాజ్ మాదిగ ఎన్నికయ్యారు.

**ల్యాదెళ్ల గ్రామ ఎంఎస్పీ నూతన కమిటీ**

అధ్యక్షుడిగా ముత్యం సురేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా హనుమకొండ దయాకర్ మాదిగ, కోశాధికారిగా సంఘాల మల్లయ్య మాదిగ ఎన్నికయ్యారు.

పాల్గొన్న నాయకులు

చింతం చీరాల మాదిగ, చింతం కుమార్ మాదిగ, తాళ్ల చిన్ని మాదిగ, ఆకునూరి రాజ్‌కుమార్ మాదిగ, సంఘాల చింటూ మాదిగ, ల్యాదెళ్ల సురేష్ మాదిగ, చింతం రఘు మాదిగ, సంఘాల కుమారస్వామి మాదిగ, సంఘాల భరత్ మాదిగ, ఆకునూరి కుమార్‌స్వామి బాబు మాదిగ, సంఘాల శ్రీనివాస్ మాదిగ, సంఘాల రాజు మాదిగ, సంఘాల శేఖర్ మాదిగ, ఆకునూరి శరత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

-- గోవిందు రవికుమార్ మాదిగ,
ఎమ్మార్పీఎస్ దామెర మండల కో ఇన్‌చార్జి

# 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు జోగిపేట లో ఘనంగా



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 19 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రజావాణి** 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అందోల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదట కెమెరా సృష్టికర్త లూయిస్ డ్యాగ్యురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జెండాను ఆవిష్కరించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ శంకర్‌కు ఆర్థిక సహాయం ఫోటోగ్రాఫర్ల కుటుంబ సభ్యుల్లో ఒకరిగా భావించే సీనియర్ ఫోటోగ్రాఫర్ శంకర్ ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న సంఘ సభ్యులు తమ వంతు సహాయం అందించారు. అనంతరం శంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. జై ఫోటోగ్రఫీ నినాదాలతో బైక్ ర్యాలీ అనంతరం ఫోటోగ్రాఫర్ మిత్రులు బైక్‌లపై "జై ఫోటోగ్రఫీ" నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జ్యోతి ఫోటో స్టూడియో నుంచి ప్రారంభమై బసవేశ్వర చౌక్, మధ్యరంగం మీదుగా అంబేద్కర్ స్టాచ్యూ వద్దకు చేరుకుంది. అక్కడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పోలీస్, రెవెన్యూ అధికారులకు సన్మానం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జోగిపేట సబ్ ఇన్‌స్పెక్టర్ గిరి శ్రీకాంత్ను కలిసి శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మార్వో సాగర్ మధుకర్ రెడ్డిని సన్మానించి ఫోటోగ్రాఫర్లకు సంబంధించిన సంఘ స్థలం విషయంపై చర్చించారు. స్టూడియో లైసెన్సుల సమస్య పరిష్కారానికి హామీ అందోల్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ను కలిసి సన్మానించి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోటో స్టూడియోల లైసెన్స్ రెన్యువల్, లైసెన్స్ లేని స్టూడియోలకు లైసెన్సులు ఇప్పించే అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వైస్ చైర్మన్ వెంటనే స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి లైసెన్స్ ఉన్నవారి రెన్యువల్‌తో పాటు లైసెన్స్ లేని వారికి లైసెన్సులు ఇప్పించే సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ కృష్ణ, నర్సింలు, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాఘవేందర్, ఎజాజ్ ఉద్దీన్, జనరల్ సెక్రటరీ సంతోష్, ట్రెజరర్ శ్రీకాంత్, సలహాదారులు కాశీనాథ్, సంగమేశ్వర్, మోషే, రజాక్ తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# బాలికల విద్య, రక్షణపై అవగాహన కార్యక్రమం

- **అందోల్, వట్ప ల్లి కస్తూరిబా బాలికల పాఠశాలల్లో "బేటీ బచావో--బేటీ పడావో" కార్యక్రమం**

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 19 (వట్పల్లి) ప్రతినిధి** వట్పల్లి కస్తూరిబా బాలికల స్కూల్ అండ్ కాలేజీలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న బాలికలకు "బేటీ బచావో--బేటీ పడావో" (బాలికలను రక్షిద్దాం.. బాలికలను చదివిద్దాం) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పల్లవి సభాధ్యక్షత వహించగా, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అందోల్--జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), మున్సిపల్ కమిషనర్ తిరుపతి, అందోల్ తహసీల్దార్ మధుకర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ దుర్గయ్య, సీడీపీఓ మధులిక, స్థానిక ఎంఈఓ బండి కృష్ణ పాల్గొన్నారు. అలాగే మాజీ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, సైలాన్ బాబా, వట్పల్లి కస్తూర్బా ప్రిన్సిపల్ సుకన్యతో పాటు ఉపాధ్యాయులు, కస్తూర్బా పాఠశాల



సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలకు విద్య ప్రాధాన్యత, బాలికల రక్షణ, మహిళా సాధికారత, బాల్య వివాహాల నివారణ, బాలికలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు చదువులో ముందుండి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రతి బాలికకు విద్యా హక్కుతో పాటు భద్రత కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు సూచించారు.





# అక్రమ కేసులకు భయపడం.. మేనిఫెస్టో హామీల అమలు వరకు పోరాడతాం: మహేష్

- **చిలుకూరు పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని డిమాండ్**
- **మండల పార్టీ ప్రధాన అజెండా పోలీస్ స్టేషన్ నిర్మాణం**

**చిలుకూరు ఆగస్టు19 (ప్రజావాణి):** 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పారెళ్లి మహేష్ అన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని స్పష్టం చేశారు. ఇటీవల పాత రేషన్ కార్డులను స్మార్ట్ రేషన్ కార్డులుగా మార్చడం మాత్రమే కాకుండా, కొత్తగా కుటుంబ యూనిట్లను పెంచాలని మహేష్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో వివాహం జరిగిన తర్వాత కొత్త కుటుంబాన్ని ప్రత్యేక యూనిట్‌గా గుర్తించి రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్నది కేవలం కాగితం ముక్క మాత్రమేనని, బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వం ఇచ్చేది ప్రతి కుటుంబానికి ఐదు కిలోల సన్నబియ్యం అని మీ ప్రభుత్వం కొత్త యూనిట్లకు కాగితం ముక్క ఇస్తే అందించేందుకు సిద్ధంగా ఉందని వాట్సాప్ గ్రూపులో చేసిన వ్యాఖ్యలకు ఆచార్యుల గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రశ్నించినం దుకు కేసులు



నమోదు చేశారని ఆయన పేర్కొన్నారు. అలాంటి కేసులకు భయపడబోమని, ప్రజా సమస్యలపై రాజ్యాంగబద్ధంగా పోరాడుతామని తెలిపారు. ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన చివరి హామీని కూడా అమలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని మహేష్ అన్నారు. దేశ ప్రధానమంత్రి దేశ రక్షణ, దేశ సంక్షేమం కోసం చేస్తున్న కృషే తమకు బలం, ఆయుధమని పేర్కొన్నారు. మండలంలోని బీజేపీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. అదేవిధంగా, సుమారు కొంతకాలంగా అసంపూర్తిగా ఉన్న చిలుకూరు మండల పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల బీజేపీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైసంపల్లిలో మహిళా భవనానికి భూమి పూజ

:

**ప్రజావాణి, నంగునూరు, ఆగస్టు 19:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామ మహిళల సంక్షేమం, అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు సహకారంతో ఈ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మహిళలకు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మహిళా భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, వీవో లీడర్లు, పీఆర్ ఏఈ, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మహిళా భవనం నిర్మాణం పూర్తయితే గ్రామంలోని మహిళలకు అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుతుందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.



# రామంతాపూర్ డివిజన్ సమస్య లపై జోనల్ కమిషనర్ రాధికా గుప్తా కి

● ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి విజ్ఞప్తి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 19 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రామంతాపూర్ డివిజన్ సమస్యపై జోనల్ కమీషనర్ రాధికా గుప్తా తో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి శారదానగర్ గల్లీ లో కొత్తగా బీటీ రోడ్ వేసి దాదాపుగా 6నెలలు అవుతుంది ,రోడ్డు మధ్యలో మ్యాన్ హోల్స్ ,రోడ్డు కి సమానముగా లేకపోవటం వలన గుంతలుగా ఏర్పడి చాల ప్రమాదాలు జరిగాయి ,వాహనదారులు ఇబ్బందికి గురిఅవుతున్నారు అని , ఈ సమస్యపై జోనల్ కమీషనర్ రాధికా గుప్తా దృష్టికి ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి బుధవారం నాడు వారి దృష్టికి తీసుకెళ్లారు జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించి ,సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారుఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు పాల్గొన్నారు

# జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ సేవలు




**జైపూర్,ఆగస్టు,ప్రజావాణి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు శివప్రసాద్ తెలిపారు. ఆధార్ కార్డులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ నమోదు, సవరణలు ఇతర సేవల కోసం అవసరం ఉన్నవారు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తమను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేవలం రెండు రోజులు మాత్రమే ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రెండు రోజుల అనంతరం జైపూర్ లోని కోటపల్లి కస్తూరిబా పాఠశాలలో ఈ ఆధార్ కేంద్రాన్ని యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# మండలాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

● జైపూర్ మండల స్థాయి సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారి ఆర్డీవో శ్రీనివాసరావు

● ముదిగుంట సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి సన్మానం





**జైపూర్, ఆగస్టు 19, ప్రజావాణి:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మండలంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ సక్రమంగా అందేలా చూస్తూ, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని జైపూర్ మండల ప్రత్యేక అధికారి, మంచిర్యాల ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఆర్డీవో శ్రీనివాసరావు నేతృత్వంలో ఎంపీడీవో శ్రీపతి బాపురావు, తహసీల్దార్ వనజారెడ్డితో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాలు వంటి కీలక రంగాలపై లోతుగా చర్చించారు. శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలను సమర్పించగా, రైతులకు సబ్సిడీల పంపిణీ, పంటల సాగు, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, గ్రామీణ ఆరోగ్య సేవలు, లబ్ధిదారుల వివరాలపై ఆర్డీవో పారదర్శకంగా సమీక్ష జరిపారు. అనంతరం వివిధ గ్రామాల సర్పంచ్‌లు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ముదిగుంట గ్రామ సర్పంచ్ ఆకుల రవికుమార్, పంచాయతీ కార్యదర్శి సురేష్‌లను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ జి.భాగ్యలక్ష్మి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ నీటి విడుదలపై ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి



**గరిడేపల్లి ఆగస్టు 19(ప్రజావాణి)** గరిడేపల్లి మండల M.R.O గారికి వినతి పత్రం అందిస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు వర్షా బావ పరిస్థితులలో సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ప్రభుత్వం స్పందించక పోవటం సరికాదు. నాగార్జునసాగర్ లో 160 T.M.C ల నీరు ఉన్నప్పటికీ సాగర్ ఎడమ కాలువకు 70 శాతం వరి నాట్లు చెరువుల కింద బావుల కింద , బోర్ల కింద, నాట్లు పూర్తి చేసి ఉన్నారు. కానీ నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద 70% నాట్లు వేసి ఉన్న రైతులను 30T ,M,C ల నీరు నీ సెప్టెంబర్ అక్టోబర్ నవంబర్ నెలలో విడతలవారీగా ప్రతినెల 10 T ,M,C నీరు ఇచ్చి ఇప్పుడు నాట్లు పూర్తి చేసుకున్న రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదుకోవాలని స్థానిక గరిడేపల్లి మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం అందించడం జరిగినది . కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటిని విడుదల చేయాలి చెయ్యని పక్షంలో పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ మరియు రైతుల తోటి రాస్తా రోకులు ధర్నాలు ఉధృతం చేసి ప్రభుత్వాన్ని అసెంబ్లీ ముట్టడి చేయడం జరుగుతది అని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల బిక్షమయ్య గౌడ్ సీనియర్ నాయకులు రామినేని బిక్షమయ్య గారు , పోలిశెట్టి అంజయ్య గారు, జిల్లా నాయకులు చిత్తలూరు సోమయ్య, జనిగల శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, మండల నాయకులు రావుల ఆంజనేయులు తదితరుల పాల్గొన్నారు

# చిల్డ్రన్ మాంటీ సోరి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

● ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్....





**ప్రజావాణి ఆగస్టు 19హనుమకొండ:** రాంనగర్‌లోని చిల్డ్రన్ మాంటీ సోరి స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ, మొత్తం ఫీజును ఒకేసారి చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నదని ఆరోపిస్తూ ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంద నరేష్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు. పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు, ఒకేసారి మొత్తం ఫీజు చెల్లించాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేయడం వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.

ఫీజుల విషయంలో పాఠశాల యాజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఒత్తిడి చేయకూడదని డిమాండ్ చేశారు. పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులు, ఇతర ఛార్జీలపై విద్యాశాఖ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

అర్హతలు, నిబంధనలు పాటించకుండా విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు విచారణలో తేలితే సంబంధిత పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని మంద నరేష్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు.

**ఆందోళనను అడ్డుకున్న పోలీసులు**

పాఠశాల ఎదుట తల్లిదండ్రులతో కలిసి ఏబీఎస్ఎఫ్ నాయకులు ఆందోళన చేపట్టడంతో పోలీసులు అక్కడికి చేరుకుని నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు పాఠశాల పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏబీఎస్ఎఫ్ నాయకులు స్పష్టం చేశారు.

పాఠశాల ఫీజులపై వచ్చిన ఆరోపణలను అధికారులు వెంటనే పరిశీలించి, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు కోరారు. విద్యార్థులపై లేదా వారి తల్లిదండ్రులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యా సంస్థలు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా అవసరమైతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని మంద నరేష్ హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

# ఎల్-నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 19:** ప్రస్తుత వాతావరణ మార్పులు, ఎల్-నినో పరిస్థితుల ప్రభావంతో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనూ, వేసవి కాలంలోనూ నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో నంగునూర్ మండల రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. ఆగస్టు 20న ఉదయం 10 గంటలకు నర్మెట రైతు వేదికలో ఈ అవగాహన సదస్సు జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి శివరంజని తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, ఉపాధి హామీ శాఖల అధికారులు సదస్సులో పాల్గొని రైతులకు అవసరమైన సూచనలు అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయనున్నారు. వరి సాగుకు అధిక మొత్తంలో నీరు అవసరమయ్యే పరిస్థితుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించనున్నారు. ఆయిల్‌పామ్, కందులు, మినుములు, సజ్జ, రాగి, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగతో పాటు కూరగాయల సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ప్రతి పొలంలో ఫామ్ పాండ్లు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని అధికారులు సూచించనున్నారు. భూగర్భ జలాల పరిరక్షణ, నీటి పొదుపు, పంటల సాగులో సమర్థవంతమైన నీటి యాజమాన్య పద్ధతులపై కూడా చర్చించనున్నారు. ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో పరిస్థితులకు అనుగుణంగా 3 నుంచి 9 ఎకరాల వరకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. తద్వారా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసి రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలను వివరించనున్నారు. “తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేద్దాం -- అధిక ఆదాయాన్ని పొందుదాం” అనే నినాదాలతో రైతులను చైతన్యపరచనున్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, రైతు సోదరులు, సోదరీమణులు సదస్సుకు తప్పక హాజరై వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, నీటి సంరక్షణపై అవగాహన పొందాలని మండల ప్రత్యేక అధికారి కోరారు. “నీటి వినియోగాన్ని తగ్గిద్దాం... వరి సాగును పరిమితం చేద్దాం... ఆరుతడి పంటలను ప్రోత్సహిద్దాం!” అనే సందేశంతో రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించనున్నారు.

# ఉప్పల్ భగాయత్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది

● ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి వ ంందుముల పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 19 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రూ.3.50 కోట్లతో మల్టీ స్పోర్ట్స్ అరేనా ఏర్పాటు త్వరలోనే రూ.35 కోట్లతో ఫుట్ పాత్ ల నిర్మాణంఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ భగాయత్ లో సమగ్ర అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి ప్రత్యేక ఫోకస్ పెట్టి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తున్నారని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో భగాయత్ కు కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తూ అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు.ఉప్పల్ భగాయత్ లో నిర్మాణం చేస్తున్న మల్టీ స్పోర్ట్స్ అరేనా ను బుధవారం పరమేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు, హెచ్ ఎం డీ ఏ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.సకల సౌకర్యాలతో క్రీడా ప్రాంగణం మల్టీ స్పోర్ట్స్ అరేనాలో బేబీ పూల్, స్విమ్మింగ్ పూల్, ట్రిపుల్ జంప్, ఎయిర్ రైఫిల్ ఎయిర్ పిస్టల్ సౌకర్యాలతో నిర్మాణం చేరనున్నట్లుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు బహుళ క్రీడా సముదాయం మల్టీ స్పోర్ట్స్ అరేనా నిర్మాణంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు రానుందన్నారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లుగా తెలిపారు.నిధులు తెచ్చే బాధ్యత నాది పరమేశ్వర్ రెడ్డి భగాయత్ లో ఇప్పటికే రూ.వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.త్వరలోనే రూ.35 కోట్లతో భగాయత్ లో ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టనున్నట్టుగా చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు తుది దశలో ఉన్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో . వక్కంటి శ్రీనివాస్ రావు ప్రెసిడెంట్ ,బిజ్జుల రవీందర్ రెడ్డి,వంశీచంద్ర రెడ్డి,ఈగ సంతోష్,పూజల ప్రభాకర్, విశ్వనాథ్,శివ ప్రసాద్ రావు ,సూర్యగోపాల్ చారి,తుమల దేవి రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,రఫీక్,సల్లా ప్రభాకర్ రెడ్డి,సుంకు శేకర్ రెడ్డి,మంద మురలీకృష్ణ రెడ్డి,మూర్తి,మనోహర్ రెడ్డి.మహేష్, మురళి,రాఘవేంద్ర రెడ్డి,మల్లికార్జున్ ,సందీప్,యాదవల్లి రాజు విప్లవ్ రెడ్డి,కిషన్ ముత్యంగారి రవి,శ్రీధర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, బంగ్లశ్రీనివాస్‌రెడ్డి,శ్రీహరి,సంగమేశ్వర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల స్థూపం నిర్మాణానికి శంకు స్థాపన...

● అమరవీరుల త్యాగాలను భావి తరాలకు చాటేలా స్థూపం నిర్మాణం.

● ప్రభుత్వ విప్ ఆలేరు శాస నసభ్యులు బీర్ల అయిలయ్య.



**ఆగస్టు 19 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమర వీరుల త్యాగాలను చిరస్మరణీయంగా నిలిపేలా తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బుధవారం రోజు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో యువకులు , విద్యార్థులు , ఉద్యమకారులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని , వారి త్యాగాల ఫలితం గానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరచిపోకుండా , వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఆలేరు పట్టణం లోని అండర్‌పాస్ చౌరస్తాకు “తెలంగాణ అమరవీరుల చౌరస్తా”గా నామకరణం చేయ నున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ ప్రాంతం లో నిర్మించనున్న అమర వీరుల స్థూపం ఆలేరు పట్టణానికి ప్రత్యేక గుర్తింపుగా నిలవడంతో పాటు , తెలంగాణ ఉద్యమ చరిత్రకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అమరవీరుల స్థూపం నిర్మాణానికి అవసరమైన కట్టడ నిర్మాణ పనులను బీర్ల ఫౌండేషన్ నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. స్థూపం నిర్మాణాన్ని నాణ్యతతో , ఆకర్ష ణీయంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని చెప్పారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాల కు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. వారి కుటుంబాల సంక్షేమం , సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ , వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని , తెలంగాణ ప్రజల సంక్షేమం , అభి వృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు , అమరవీరుల కుటుంబ సభ్యులు , అధికారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్తు పై దృష్టి సారించుకుందాం..

- త్రాగునీటిపై ప్రత్యామ్నాయం పై అన్వేషించండి
- ఆరుతడి పం టలు వేసేలా రైతులను ప్రోత్సహించండి
- ఇనుగుర్తి మండల సమీక్షలో ఎమ్మెల్యే మురళి నాయక్





**ప్రజావాణి,ఇనుగుర్తి:** గ్రామపంచాయతీ స్ట్రీట్ లైట్స్ తో పాటు రక్షిత మంచినీటి బావులు,బోర్లకు సోలార్ విద్యుత్తు వాడేందుకు దృష్టి సారించుకుందామని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ సూచనప్రాయంగా తెలిపారు.మండల కేంద్రం ఇనుగుర్తి రైతు వేదికలో సర్పంచులు అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రస్తుతం ఎల్ నినో కొనసాగుతోందని రెండు నెలలు అనంతరం సూపర్ ఎల్నినో వచ్చే ప్రమాదం ఉన్నందున త్రాగునీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే కోరారు. కోమటిపల్లి సర్పంచ్ మద్దెల బిక్షపతి,చీన్య తండా హరి చందు, ఇనుగుర్తి తమ్మడపల్లి కుమార్, తారా సింగ్ తండా బద్రు నాయక్, పాత తండా నరేష్,లక్ష్మీపురం కళావతి శ్రీనివాసరెడ్డి, చిన్ననాగారం సుజాత యాకయ్య, లాలు తండా లక్ష్మీ వెంకన్న,మీట్యా చిన్ని వెంకన్న గ్రామాలలో పాతబావులను పునరుద్ధరించాలని, కొత్తగా కొన్నిచోట్ల బావులు బోర్లు వేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సరైన ప్రణాళికల ను తయారుచేసి ప్రతిపాదనలు పంపించండి ఎమ్మెల్యే తెలిపారు.చిన్ననాగారం సర్పంచి చెడపాక సుజాత యాకయ్య గ్రామంలోని రక్షిత మంచినీటిబా వులకు సోలార్ విద్యుత్ మోటార్లను మంజూరు చేయాలని విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు కష్టమవుతోంది అన్నారు. గ్రామంలో పైప్ లైన్ జీర్ణావస్థకు చేరుకుందని పైప్ లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి సోలార్ విద్యుత్ కోసం సర్పంచి సుజాత మంచి ప్రతిపాదన తీసుకువచ్చారని గ్రామాలలో సోలార్ తో మోటార్లు, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు చెల్లించకుండా ఆదా అవుతుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామంలో గ్రామం మొత్తం సోలార్ విద్యుత్ వాడుతున్నారని గుర్తు చేశారు. దీంతో సర్పంచ్ లందరూ ఏకీభవించారు. ఇందిరమ్మ ఇండ్లపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గుడిసెల్లో ఉన్న కుటుంబాలకు కేటాయించనున్నట్లు తెలిపారు. విద్యుత్ఏ ఈ పనితీరుపై సర్పంచులు అసహనం వ్యక్తం చేయడం, గతంలో నిర్వహించిన సమావేశాలకు గైర్హాజరు కావడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేస్తూ సస్పెండ్ చేయాలని స్పెషల్ ఆఫీసర్ మల్లేశ్వరిని ఆదేశించారు.

**ఆరుతడి పంటలను వేసేలా ప్రోత్సహించండి..**

గ్రామాల్లో రైతులు ఆరుతడి పంటలు వేసేలా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సర్పంచులకు సూచించారు. గతంలో కరోనా మూలంగా తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని, ఇప్పుడు ఎల్ నినో తో వర్షాలు లేకుండా తీవ్ర కష్టాలు ఎదురయ్యే పరిస్థితి పొంచి ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని నీటి సంబంధిత వరి తదితర పంటలు కాకుండా బ్రతకడం కోసం ఆరుతడి పంటలను సాగు చేసే విధంగా గ్రామస్తులకు వివరించాలని కోరారు. ఎస్సారెస్పీ కాలువల పూడికతీత, ట్రీ కటింగ్స్ కోసం నియోజకవర్గానికి రెండు కోట్లు మంజూరు చేయించాలని సర్పంచులు కాలువల వద్ద పనులు చేయించుకోవాలని సూచించారు. సర్పంచులను అధికారులు గౌరవించి స్పందించి వెంటనే పనులు చేయాలన్నారు.

కార్యక్రమంలో స్థానిక సర్పంచి తమ్మడపల్లి కుమార్,స్పెషలాఫీసర్ మల్లేశ్వరి,తహసిల్దార్ సుంకర శ్రీనివాసులు, ఎంపీడీవో పార్థసారథి, ఎం ఏ ఓ షేక్ యాస్మిన్ వివిధ గ్రామాల సర్పంచులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై ని కలిసిన మెడికల్ అసోసియేషన్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ కు బదిలీపై నూతనంగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పి.నరేష్ ను మండల మెడికల్ అసోసియేషన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరవహిత మండలంగా రూపుదిద్దుకోవడానికి తమ వంతు సహకారం పోలీస్ శాఖకు నిరంతరం అందిస్తామని మెడికల్ అసోసియేషన్ తెలిపింది. కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు వేములపల్లి రాములు,ప్రధాన కార్యదర్శి మునిగంటి రమేష్,కోశాధికారి యాకాంబ్రం, వనం సంపత్ చెడుపాక రఘు, బూర రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆస్పత్రుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఎముకల వైద్య సేవలు

- డాక్టర్ సుశీల్ రావు సంకినేని, ఎంఎస్ ఎ(ఆర్థోపెడిక్స్) ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో బుధవారం ఆర్మూర్ అపర్ణ ఆసుపత్రిలో వైద్య సేవలు
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత సంప్రదింపులు
- రోబోటిక్ కీళ్ల మార్పిడి, ఆర్థోస్కోపీపై ప్రత్యేక వైద్య సలహాలు-







**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 19(మన సమగ్ర ప్రజావాణి):** సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలో ప్రత్యేక ఎముకల వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య సంప్రదింపులు నిర్వహించనున్నారు. ప్రతి నెల మూడో బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆర్మూర్‌లోని అపర్ణ ఆసుపత్రిలో ఈ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యశోద ఆసుపత్రులకు చెందిన ప్రముఖ ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ సుశీల్ రావు సంకినేని, ఎంఎస్ (ఆర్థోపెడిక్స్) -- ఎయిమ్స్, ఢిల్లీ, ఈ ప్రత్యేక వైద్య సంప్రదింపుల్లో సేవలు అందించనున్నారు. భుజం శస్త్రచికిత్స (ఫ్రాన్స్), కీళ్ల లోపలి భాగాల శస్త్రచికిత్స, మృదులాస్థి శస్త్రచికిత్స (ఇటలీ), తుంటి, మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స (ఆస్ట్రేలియా), తుంటి కీళ్ల లోపలి భాగాల శస్త్రచికిత్స (ఫ్రాన్స్) తదితర విభాగాల్లో ఆయన ప్రత్యేక శిక్షణ పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో రోబోటిక్ విధానంలో కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, భుజం మరియు మోకాలి మార్పిడి, మోకాళ్లకు చిన్న రంధ్రం ద్వారా చేసే శస్త్రచికిత్సలు, మోకాళ్ల స్నాయు గాయాలు, భుజం కీలు స్థానభ్రంశం, కండరాలు చిరిగిన సమస్యలు, మృదులాస్థి సంబంధిత సమస్యలు, వెన్నెముక సమస్యలు తదితర ఎముకలు, కీళ్లకు సంబంధించిన సమస్యలకు వైద్య సలహాలు అందించనున్నారు. ఎముకలు, కీళ్ల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ ప్రత్యేక వైద్య సంప్రదింపులను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. అపాయింట్‌మెంట్ కోసం: 852 090 8991, 915 402 9776 నంబర్లను సంప్రదించవచ్చు.

# వికలాంగుల యాక్ట్ కమిషనర్‌గా వికలాంగుడినే నియమించాలి

- లేదంటే మంత్రి ఇంటి ముట్టడి, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం: గిద్దె రాజేష్



**చిలుకూరు ఆగస్టు19 (ప్రజావాణి):** రాష్ట్ర వికలాంగుల యాక్ట్ కమిషనర్‌గా వికలాంగుడినే నియమించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నివాసాన్ని ముట్టడించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ హెచ్చరించారు.బుధవారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ ముఖ్య నాయకుల సమావేశానికి గిద్దె రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.వికలాంగుల సమస్యలను ప్రత్యక్షంగా అనుభవించిన వారికే వాటిపై పూర్తి అవగాహన ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో వికలాంగుల హక్కుల చట్టం--2016 సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్ర వికలాంగుల యాక్ట్ కమిషనర్‌గా వికలాంగుడినే నియమించాలని డిమాండ్ చేశారు. సకలాంగుడిని నియమిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కు పెంచాలని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలోని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. అలాగే వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నివాసంతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్‌ను ముట్టడిస్తామని గిద్దె రాజేష్ హెచ్చరించారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మున్నా మధు యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ విద్యావిధానంపై అధ్యయనానికి తెలంగాణ ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ ఎంపిక





**కోదాడ ఆగస్టు, 19/ ప్రజావాణి** తెలంగాణ విద్యావ్యవస్థలో సరికొత్త మార్పులు, గుణాత్మక వికాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జపాన్ దేశ విద్యావిధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడి ఉత్తమ బోధనా పద్ధతులను అధ్యయనం చేయడం కోసం తెలంగాణకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ ఎంపికయ్యారు. ఈ విదేశీ పర్యటన (ఎక్స్‌పోజర్ విజిట్) నిమిత్తం ఆయనకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధరబాబు ప్రశంసాపత్రాన్ని అందజేసి, పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.రాజశేఖర్ సెప్టెంబర్ 5 నుండి 12వ తేదీ వరకు జపాన్ దేశంలో పర్యటించనున్నారు. 'అక్షర ప్రయాణం..సరిహద్దులు దాటి' అనే నినాదంతో సాగే ఈ పర్యటనలో భాగంగా జపాన్ పాఠశాలల్లో అమలవుతున్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ విద్యా నైపుణ్యాలను ఆయన నిశితంగా పరిశీలించనున్నారు.ముఖ్యంగా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సృజనాత్మకత, స్వతంత్రంగా ఆలోచించే శక్తిని మరియు సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించేందుకు జపాన్ అనుసరిస్తున్న వినూత్న విద్యా విధానాలను ఆయన అధ్యయనం చేస్తారు.అక్కడ పరిశీలించిన ఉత్తమ పద్ధతులను, సాంకేతిక నైపుణ్యాలను మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడం ద్వారా ప్రభుత్వ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన బోధన అందించడమే ఈ పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశం. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచే విద్యా ప్రణాళికల రూపకల్పనకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడనుంది. అంతర్జాతీయ స్థాయి అధ్యయనానికి ఎంపికైన చారుగుండ్ల రాజశేఖర్ గారిని విజయీభవ ట్రస్ట్, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్, అవొపా (AVOPA) ప్రతినిధులతో పాటు ఆర్యవైశ్య సంఘాల పెద్దలు మరియు తోటి ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. తెలంగాణ విద్యా ప్రగతికి ఈ పర్యటన ఒక మైలురాయిగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్రికెట్ క్రీడాకారులకు బ్యాట్లు అందజేత



**ప్రజావాణి, నంగునూరు, ఆగస్టు 19:** మాటకు కట్టుబడి గట్లమల్యాల గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్ గ్రామ క్రీడాకారులను ప్రోత్సహించారు. ఇటీవల కొండంరాజపల్లిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన గట్లమల్యాల క్రికెట్ క్రీడాకారులకు సర్పంచ్ నరేశ్ క్రికెట్ బ్యాట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇంగే నరేశ్ మాట్లాడుతూ.. గ్రామ యువకులు క్రీడల్లో రాణిస్తూ టోర్నమెంట్‌లో విజయం సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణమన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అందించిన ప్రోత్సాహానికి క్రికెట్ క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గట్లమల్యాల క్రికెట్ టీమ్ కెప్టెన్ చింటూ గౌడ్ ఆధ్వర్యంలో టీమ్ సభ్యులంతా సర్పంచ్ ఇంగే నరేశ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ సర్పంచ్ అందించిన సహకారం పట్ల గ్రామస్థులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# సిపీఎస్ రద్దు చేయాలి

- టీఎస్ సీపీఎస్ ఈయూ
- 'ఛలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ



**జైపూర్, ఆగస్టు 19,ప్రజావాణి:** గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల యూనియన్ (టీఎస్ సీపీఎస్ ఈయూ) జిల్లా అధ్యక్షుడు ఆళ్ల రాజేందర్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఛలో హైదరాబాద్' గోడపత్రిక (పోస్టర్)ను ఆయన గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఉద్యోగులకు వృద్ధాప్యంలో సామాజిక భద్రత లభిస్తుందన్నారు. సీపీఎస్ రద్దుతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఇతర పెండింగ్ డిమాండ్లన్నింటినీ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. సీపీఎస్ రద్దును కోరుతూ ఆగస్టు 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జైపూర్ మండల విద్యాధికారి బి.శ్రీనివాస్, జైపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనుల ఆత్మనిర్భరతే ధ్యేయంగా ప్రతి చేతికీ ఉపాధి అందిస్తూ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నం - ఎమ్మెల్యే జారే





**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్, ఆగష్టు 19:** అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామం నందు చెస్ట్ ఎన్జీఓ మరియు నాబార్డ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రైబ్స్ ప్రాజెక్ట్ గిరిజన కుటుంబాలకు జీవనోపాధి సహాయం మరియు పత్రాల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని స్థిరమైన జీవనోపాధి మెరుగైన రేపటి కోసం రూపొందించిన వివిధ రకాల యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 301 గిరిజన ప్రత్యక్ష లబ్ధిదారుల కుటుంబాలకు ఆత్మనిర్భరత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు.గిరిజనుల అభివృద్ధే ధ్యేయంగా మేకల పెంపకం, పాడి యూనిట్లు, కుట్టు మిషన్లు, కిరాణా ఒ పాన్ షాపులు, కౌజు పిట్టల పెంపకం, విస్తరాకులు/పత్రాల తయారీ, తేనెటీగల పెంపకం మరియు వెదురు వస్తువుల తయారీ వంటి విభిన్న జీవనోపాధి మార్గాలను అందించడం అభినందనీయమన్నారు.ఏ ఒక్క గిరిజన కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఉపాధికి దూరం కాకూడదన్నదే తమ ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ ఉపాధి యూనిట్లు గిరిజనుల రోజువారీ ఆర్థిక జీవితాన్ని మెరుగుపరిచి, వారు సమాజంలో సొంత కాళ్ళపై నిలబడి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు,భవిష్యత్ తరాల సమగ్ర వికాసానికి, గిరిజనాభివృద్ధికి మేలు చేకూర్చే ఇలాంటి మరిన్ని వినూత్న సామాజిక మరియు ఆర్థిక సహాయ కార్యక్రమాలను నియోజకవర్గంలో నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెస్ట్ ఎన్,జీ,ఓ ప్రతినిధులు, నాబార్డ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గిరిజన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడు సన్నరకాల వరి పండించిన రైతులకే రూ.500 బోనస్



**మెడ్చల్, ఆగస్టు 19(ప్రజావాణి):-** ప్రభుత్వం సూచించిన ఏడు సన్నరకాల వరి పంటలను పండించిన రైతులకు మాత్రమే క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ వర్తిస్తుందని మెడ్చల్ మండల వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం గుర్తించిన సన్నరకాల్లో బిపిటి-5204, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎమ్ -1638,కేఎన్ఎమ్- 7715, ఆర్ఎన్ఆర్- 15048, డబ్ల్యూజిల్ ఎల్-44 రకాలు ఉన్నాయని పేర్కొన్నారు.విత్తన డీలర్లు, షాపుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన అదే డీలర్ షాపులో తప్పనిసరిగా ఆన్‌లైన్ నమోదు చేయించుకోవాలని సూచించారు. సీడ్ ప్లాంట్లు, యూనివర్సిటీలు, వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు సంబంధిత జెరాక్స్ పత్రాలను సమర్పించాలని తెలిపారు.అదేవిధంగా సొంత విత్తనాలను వినియోగించుకుంటున్న రైతులు స్వయంగా దరఖాస్తు ఫారాన్ని నింపి తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి కు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం అందించే రూ.500 బోనస్ పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మాధవ రెడ్డి స్పష్టం చేశారు.

# కమిషనర్ సార్ గుంతల రోడ్డులో ప్రయాణం ఎలా?

- ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో భారీ గుంతలతో వాహనదారుల అవస్థలు



**మేడ్చల్ ఆగస్టు 19(ప్రజావాణి):-** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారి నుంచి డబిల్‌పూర్ కమాన్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా వర్షం కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తుండటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది.ఈ రహదారిపై ద్విచక్ర వాహనాలు, లారీలు, పలు సీడ్ కంపెనీల బస్సులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. భారీ వాహనాల రాకపోకలతో రహదారిపై ఉన్న గుంతలు మరింత పెద్దవిగా మారుతున్నాయి. గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోతుండటంతో పాటు వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.ప్రధాన రహదారిపై ఇలాంటి పరిస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే మున్సిపల్ అధికారులు స్పందించి గుంతలను పూడ్చి రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.కమిషనర్ సార్.. ఇకనైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి వాహనదారుల కష్టాలు తీర్చాలని వారు కోరుతున్నారు.

# యువత సమాజ మార్పుకు కృషి చేయాలి:

- దాసరి ఉష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 19** స్వేరోస్ జ్ఞాన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపు చలో గంగాధర బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ తమ భవిష్యత్తును తమ చేతుల్లోకి తీసుకుని, చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుంటూ సమాజ మార్పులో భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహ వేదిక వద్ద ఈ నెల 30న నిర్వహించనున్న హలో స్వేరో--చలో గంగాధర జ్ఞాన సమ్మేళనం వాల్ పోస్టర్‌ను దాసరి ఉష పలువురు స్వేరోస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాన్ని సరైన మార్గంలో నడిపించడంలో యువత పాత్ర అత్యంత కీలకమన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే మూడు అంశాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మూడు రంగాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు.ఈ నెల 30న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల కేంద్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో జ్ఞాన సమ్మేళనం, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు.బహిరంగ సభకు విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దాసరి ఉష విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు స్వేరోస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్లోళ్ల మాణిక్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 19 (డాకూర్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** మాజీ లోకసభ సభ్యులు స్వర్గీయ పట్లోళ్ల మాణిక్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా డాకూర్ గ్రామంలోని మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీ జైపాల్ రెడ్డి నివాసంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హాజరై పట్లోళ్ల మాణిక్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పి. నారాయణ ముదిరాజ్, అర్జునయ్య, మాజీ ఏ ఎం సి చైర్మన్ డి.బి. నాగభూషణం, సర్పంచ్ వసంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎ. శంకరయ్య, లింగా గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు, కౌన్సిలర్లు పట్లూరి శివశేఖర్, నాగరత్నం గౌడ్, చాపల వెంకటేశం, సార్ శ్రీధర్, మాచర్ల విజయ్ కుమార్, బిర్ల శంకర్, ఉస నాగరాజు, ఖాజా పాషా, రఫిక్, ఇమ్రాన్ ఖాన్, మొగులయ్య, పరిపూర్ణం, లింగం, ప్రశాంత్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై స్వర్గీయ పట్లోళ్ల మాణిక్ రెడ్డి గారికి ఘన నివాళులు అర్పించారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- కోటపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో శంకుస్థాపనలు
- కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్' ప్రారంభం



**చెన్నూరు, ఆగస్టు 19,ప్రజావాణి :** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అదనపు గదుల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని కోటపల్లిలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో రూ.50 లక్షల సింగరేణి సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. గతంలో ఈ పాఠశాల దుస్థితిని చూసి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కు రూ.15 లక్షలు, వసతుల కల్పనకు మరో రూ.80 లక్షల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పట్టించుకోని పనులను ఇప్పుడు తమ ప్రభుత్వం చేపడుతోందన్నారు. పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని, రానున్న రోజుల్లో 100 శాతం సాధించాలని ఆకాంక్షించారు. సోమనపల్లిలో రూ.250 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. చెన్నూరులో సెప్టెంబర్ 4న 100 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తామని, ఇప్పటికే 23 మంది వైద్యులు వచ్చారని, అందుబాటులోకి తెచ్చిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ హక్కుల కోసం చదువుకుంటూనే ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాఠశాలల అభివృద్ధికి మంత్రి వివేక్ కృషి చేస్తున్నారని కొనియాడారు.



కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్ ప్రారంభం

చెన్నూరు పట్టణంలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్ని (ఫ్రీ కోచింగ్ సెంటర్) మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణలతో కలిసి ప్రారంభించారు. ఉద్యోగ సాధనే లక్ష్యంగా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చెన్నూరు నియోజకవర్గం నుంచే అత్యధిక ఉద్యోగాలు సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి పాఠశాలల వద్ద ప్రమాద ఘంటికలు..!

- స్కూల్ జోన్ హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి
- జీబ్రా క్రాసింగ్, రోడ్ మార్కింగ్స్‌తో పాటు ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి
- కేంద్రీయ విద్యాలయం, కే జీబీవీ వద్ద విద్యార్థుల భద్రతపై ఆందోళన





**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 19** తంగళ్లపల్లి సమీపంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, కేజీబీవీ పాఠశాలల వద్ద రహదారి భద్రత ప్రశ్నార్థకంగా మారింది. సిరిసిల్ల--సిద్దిపేట ప్రధాన రహదారిపై ఒకే ప్రాంతంలో రెండు విద్యాసంస్థలు ఉండటంతో పాఠశాల వేళల్లో విద్యార్థుల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయి. రహదారి దాటే సమయంలో చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలల సమీపంలో సరైన స్థాయిలో 'స్కూల్ జోన్' హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక సంకేతాలు లేకపోవడంతో వాహనదారులు వేగంగా ప్రయాణిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం పాఠశాల వేళల్లో ఈ మార్గంలో సుమారు 3 ఆర్టీసీ బస్సులు, 20 వరకు ఆటోలు, దాదాపు 100 ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు లేకపోవడంతో విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం నెలకొంది.

**భద్రతా చర్యలు చేపట్టాలి**

పాఠశాలల ఇరువైపులా స్పష్టంగా కనిపించేలా 'స్కూల్ జోన్' హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులు రహదారిని సురక్షితంగా దాటేందుకు జీబ్రా క్రాసింగ్, రోడ్ మార్కింగ్స్ ఏర్పాటు చేయాలని, పాఠశాల ప్రారంభం, ముగింపు సమయాల్లో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రమాదం జరిగాకే స్పందిస్తారా?**

ఏదైనా ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతపై వరుస సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన చర్యలు కనిపించడం లేదని వారు విమర్శిస్తున్నారు.

విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే పాఠశాలల వద్ద రహదారి భద్రతా చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గురువుకు ఘన వీడ్కోలు శిష్యుల ఆత్మీయ సత్కారం

**మేడ్చల్ ఆగస్టు 19(పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తివిద్య ఉపాధ్యాయుడిగా ఎన్నో సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేసిన శ్రీ రామ్మోహన్ సార్ పదవీవిరమణ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది. విద్యార్థులకు పాఠాలు చెప్పిన గురువు పదవీ విరమణ చేస్తుండటంతో పూర్వ విద్యార్థులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

**గురువు సేవలకు గుర్తుగా సన్మానం**

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రామ్మోహన్ సార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాభినందనలు తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, రామ్మోహన్ సార్ తన వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసి విద్యార్థుల అభిమానాన్ని సంపాదించుకున్నారని పలువురు పేర్కొన్నారు.

**రాజకీయాలకు అతీతంగా శిష్యుల కలయిక**



ఈ కార్యక్రమంలో ఎల్లంపేటకు చెందిన గౌరారం జగన్ గౌడ్ (మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు), మేడ్చల్ మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అక్రమ్ పాషా, దబిల్‌పూర్‌కు చెందిన క్రిస్టోఫర్, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ స్వామి యాదవ్, సంతోష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే నాటి ప్రధానోపాధ్యాయుడు నరసింహయ్య గారి కుమారుడు, రామ్మోహన్ సార్‌కు తోటి విద్యార్థి అయిన సింహ కిషోర్ పటేల్ పాల్గొని గురువును సత్కరించారు. వివిధ రాజకీయ, సామాజిక నేపథ్యాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి తమ గురువు పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**గురువు--శిష్య బంధానికి ప్రతీక**

పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజానికి, విద్యార్థులకు అందించిన సేవలకు ఇది ఒక గుర్తింపు అని పలువురు అన్నారు. రామ్మోహన్ సార్ బోధించిన విద్య, అందించిన మార్గదర్శకత్వం తమ జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

పదవీ విరమణ అనంతరం రామ్మోహన్ సార్ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. గురువుకు శిష్యులు ఇచ్చిన ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం గురువు--శిష్య బంధానికి నిదర్శనంగా నిలిచింది.

# కళాశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రతిరోజు మెనూ సక్రమంగా అమలు చేయాలి.
- వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి, వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలి.
- భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల శ్రేష్ఠ





**దుమ్ముగూడెం/మన ప్రజావాణి (19 ఆగస్ట్ 26):** అధ్యాపకులు సమయపాలన పాటించి, స్థానికంగా ఉండి విద్యార్థినిలకు చక్కటి విద్యాబోధనతో పాటు, మెనూ ప్రకారం సమయానుకూలంగా ఆహారము వేడిగా ఉన్నప్పుడే అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ఠ సంబంధిత ప్రిన్సిపాల్ కు సూచించారు. బుధవారం రోజు దుమ్ముగూడెం మండలంలోని మహాత్మా జ్యోతి బాపూలే బీసీ సంక్షేమ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, కళాశాల తరగతి గదులు, డార్మెటరీ రూమ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలు, టాయిలెట్ రూమ్స్, వంటశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాసేపు లెక్చరర్ పాత్ర పోషించి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను విద్యార్థినిలచేత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చి చదువుకుంటున్నందున విద్యార్థినిలు చదువు పైనే దృష్టి సారించాలని, సెల్ ఫోన్లలో చాటింగ్ చేయడం మెసేజ్లు పంపడం వంటి అలవాట్లు చేసుకోవద్దని, మీ తల్లిదండ్రులు మీ మీద నమ్మకముతో హాస్టల్లో చేర్పించి బాగా చదివి ప్రయోజకులు అవుతారని అనుకుంటూ ఉంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి అత్యుత్తమ మార్కులతో పాసై మీ తల్లిదండ్రులకు, మీ గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఆడపిల్లల కళాశాల ఉన్నందున బయట వారు ఎవరు లోపలికి రాకుండా వాచ్మెన్ 24 గంటలు కాపలా ఉండేలా సంబంధిత వార్డెన్ ప్రిన్సిపాల్ చూసుకోవాలని, విద్యార్థినిలు ఎవరు కళాశాల విడిచిపెట్టి బయటకు వెళ్లకూడదని, తీరిక దొరికినప్పుడల్లా చదువుపైనే దృష్టి పెట్టాలని అన్నారు. కళాశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా పాటించాలని, వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు తాజా కూరగాయలతోటే వంట చేసి వేడిగా ఉన్నప్పుడే సమయానుకూలంగా విద్యార్థినిలకు ఆహారం వడ్డించాలని అన్నారు. పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం పిచ్చి మొక్కలు సైడ్ కాలువలలో పూడికలు తీయించి వర్షపు నీరు బయటకు వెళ్ళిపోయేలా చూడాలని, నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి విద్యార్థినిలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే ఏఎన్ఎం 24 గంటలు పిల్లలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వర్షాకాలంలో విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని, విద్యార్థినీలు ఎవరు రాత్రిపూట బయటికి రాకూడదని అన్నారు.



కళాశాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని ప్రిన్సిపాల్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో కళాశాల ప్రాంగణంలో ఉన్న బోరును మరమ్మతు చేసి మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్, అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# చేపల చెరువుల్లో అవినీతి తిమింగలాలు...?

- రాష్ట్రస్థాయి ఆదేశాలు పాటించరు...?
- నిధులు దుర్వినియోగం అయిన చర్యలు శూన్యం
- నిబంధ నల మేరకు వ్యవహరిస్తాం
- పందిళ్ళపల్లి మాజీ అధ్యక్షుడు పై పోలీసులకు సిఫారసు చేశాం
- మరో దరఖాస్తు అందించండి తప్పకుండా చర్యలు తీసుకుందాం
- మత్స్యశాఖ జిల్లా అధికారి మల్లేశం వివరణ





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ సభ్యత్వాల నమోదు కోసం కొందరు సంఘం సభ్యుల నుండి సుమారు 6000 8000 10,000 చొప్పున మాజీ అధ్యక్షుడు వసూలు చేసినట్లు గత రెండు సంవత్సరాల క్రితం పందిళ్ళపల్లి మత్స్యకారులు జిల్లా రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు అందించారు. ఆ మేరకు స్పందించిన మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ ఆదేశాల మేరకు నాటి మత్స్య శాఖ సహాయ సంచాలకులు శివప్రసాద్ క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిధుల దుర్వినియోగానికి సంఘం బైలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేల్చి సమగ్ర నివేదికను అనేక పరిణామాల అనంతరం రాష్ట్రస్థాయి అధికారులకు అందించడంతో రికవరీ కి ఆదేశిస్తూ సంఘం అధ్యక్షుడిని తొలగించాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సంఘం అధ్యక్షుడిని తొలగించిన జిల్లా మత్స్యశాఖ అధికారులు అనంతరం నిధుల దుర్వినియోగం వ్యవహారం పెద్దగా పట్టించుకోకపోవడంతో నేటికీ రికవరీ అంశం పరిష్కారం కాకపోవడంతో సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాలక వర్గం సభ్యులు ఆవేదన అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన మూడు నెలల కాలంలో నాటి మత్స్యశాఖ సహాయకుల సమక్షంలో రెండు సమావేశాలు నిర్వహించి మాజీ అధ్యక్షుడు సభ్యత్వం తొలగించడంతోపాటు రికవరీ వసూలు చేయాలని కాంట్రాక్టర్ వ్యవస్థ లేకుండా చేప పిల్లలు ఈ ఏడాది చెరువు మరియు కుంటలలో వదులుకొని జీవనోపాధి పొందాలని నిర్ణయించి తీర్మానం చేశారు ఆ మేరకు నేటికీ మూడు తీర్మానాలు అందించి నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా గత రెండు నెలల క్రితం విధుల్లో చేరిన ప్రస్తుత మత్స్య శాఖ సహాయ సంచాలకులు మల్లేశం కు సైతం సంఘం అధ్యక్షులు కార్యదర్శి ఓ తీర్మానాన్ని అందించి మాజీ అధ్యక్షుడు కు మూడు నోటీసులు అందించిన విషయంపై చర్చించారు. అనంతరం ఈనెల 14వ తేదీన సంఘం అధ్యక్షుడికి మత్స్య శాఖ సహాయ సంచాలకులు లేఖను పంపించి మాజీ అధ్యక్షుడు రికవరీ పై స్థానిక చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచిస్తూ లేఖను పంపించారు. కాగా రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు విచారణ చేసిన నాటి ఏడి నివేదికతో రాష్ట్రస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలు నేటికీ అమలు కాకపోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై మన ప్రజావాణి దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ వీరభద్రం ప్రస్తుత ఏడి మల్లేశంను వివరణ కోరగా నిబంధనల మేరకు వ్యవహరిస్తామని కొంతమంది దగ్గర డబ్బులు వసూలు చేసిన వ్యవహారంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించినట్లు ప్రభుత్వ నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని మరో దరఖాస్తు సంఘం నుండి అందించాలని సూచించారు. కాగా ఈ నెల 26తో పాలకవర్గం గడువు తీరుతుందని తెలిసింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మత్స్య శాఖ సహాయ సంచాలకులు స్పందించి నివేదిక ఆధారంగా అందిన తీర్మానాలు మేరకు మత్స్యకారులకు న్యాయం చేయాలని పలువురు మత్స్యకారులు కోరుతున్నారు.

# గుంతలకు మరమ్మతులు.. శాశ్వత పరిష్కారం ఎప్పుడో?

- మేడ్చల్ పూడూర్--కిష్టాపూర్ 297, 298 డివిజన్లలో రోడ్డు పనులు ప్రారంభం
- తాత్కాలిక మర మ్మతులతో ప్రజలకు ఉపశమనం.. పూర్తిస్థాయి అభివృద్ధిపై ఆసక్తి





**మేడ్చల్ ఆగస్టు 19 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పూడూర్--కిష్టాపూర్ 297, 298 డివిజన్ల పరిధిలో రోడ్లపై ఏర్పడిన గుంతలకు మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేపట్టడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలాకాలంగా గుంతలతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు ఈ పనులతో కొంత ఉపశమనం లభించనుంది.అయితే గుంతలను పూడ్చడం మాత్రమే కాకుండా రోడ్లకు పూర్తిస్థాయిలో శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాలు పడినప్పుడు గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు.

చిన్న సమస్యకే ఇన్ని రోజులు.. మరి మిగతా సమస్యల సంగతేంటి?

ఒక చిన్న రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు కూడా ఇన్ని రోజులు పట్టిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డివిజన్లలో ఇంకా అనేక రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. ఒక్కో సమస్యకు తాత్కాలిక పరిష్కారం కాకుండా సమగ్ర ప్రణాళికతో శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. ప్రస్తుతం ప్రారంభమైన రోడ్డు మరమ్మతులు ఎంతవరకు నాణ్యంగా జరుగుతాయి? మిగిలిన సమస్యలకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుంది? అనే విషయాలపై స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ప్రజల ఎదురుచూపు

పూడూర్--కిష్టాపూర్ డివిజన్లలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేసి, పెండింగ్లో ఉన్న సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. గుంతల మరమ్మతులతో మొదలైన పనులు డివిజన్ల సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తాయా? లేక తాత్కాలిక మరమ్మతులతోనే సరిపెడతారా? అన్నది వేచి చూడాల్సిందే.

# మాయొరా కార్మికుల ఆందోళనకు సీఐటీయూ మద్దతు

- 18 నెలలుగా అగ్రిమెంట్పై కాలయాపన సరికాదు
- కార్మికులతో వెంటనే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ నాయకులు లింగస్వామి, నరేష్





**మేడ్చల్ ఆగస్టు 19 (ప్రజావాణి):-** గుండ్లపోచంపల్లి రెవెన్యూ పరిధిలోని మాయొరా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా కంపెనీ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. కార్మికుల ఆందోళనపై కంపెనీ యాజమాన్యం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సీఐటీయూ నాయకులు లింగస్వామి, నరేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయొరా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు అగ్రిమెంట్ చేయకుండా యాజమాన్యం 18 నెలలుగా కాలయాపన చేయడం అన్యాయమని అన్నారు. వెంటనే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా వేతన ఒప్పందం

ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, ఆ ప్రభావం కార్మిక కుటుంబాలపై తీవ్రంగా పడుతోందని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు ప్రయోజనం చేకూరే విధంగా అగ్రిమెంట్ రూపొందించాలని డిమాండ్ చేశారు.

అగ్రిమెంట్లో కేవలం వేతనాల అంశమే కాకుండా కార్మికుల కుటుంబ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని వారి ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని కంపెనీ యాజమాన్యాన్ని కోరారు.

కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

మాయొరా కంపెనీ కార్మికులు చేస్తున్న ధర్నాకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని లింగస్వామి, నరేష్ తెలిపారు. భవిష్యత్తులో కార్మికులకు ఎలాంటి అవసరం వచ్చినా సీఐటీయూ అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు.

"ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే నినాదంతో సీఐటీయూ పనిచేస్తోందని, ఎక్కడ కార్మికులకు అన్యాయం జరిగినా వారి తరఫున నిలబడి పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.కార్మికుల సమస్యలను మరింత జాప్యం చేయకుండా యాజమాన్యం వెంటనే స్పందించి చర్చలు జరిపి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# లగ్డారం రైతుల భూములకు రక్షణ కల్పించాలి: మాణిక్ యాదవ్

- రెండో రోజు కొనసాగిన హైకోర్టు విచారణ.. రేపటికి వాయిదా





**పటాన్చెరు,ఆగస్టు19 (ప్రజావాణి):** లగ్డారం రైతుల భూములు, పంటల సమస్యపై హైకోర్టులో వరుసగా రెండో రోజు కూడా సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. రైతుల తరఫున హైకోర్టు అడ్వకేట్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ వాదనలు వినిపిస్తూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులు లగ్డారం ప్రాంతానికి వచ్చి రైతుల పంటలను నాశనం చేసిన ఘటనను కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల భూములు, పంటలకు చట్టపరమైన రక్షణ కల్పించాలని కోర్టును కోరారు.రెండో రోజు విచారణలో ఇరుపక్షాల వాదనలు సుదీర్ఘంగా కొనసాగాయి. తదుపరి విచారణను గౌరవ హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.ఈ సందర్భంగా అడ్వకేట్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులకు న్యాయం జరిగే వరకు, వారి భూముల హక్కుల పరిరక్షణ కోసం చట్టపరంగా చివరి వరకు పోరాడుతానని స్పష్టం చేశారు. రైతుల హక్కులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.

## హనుమకొండలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మహాధర్నకు విజయవంతం చేయాలి

- హనుమకొండ సిపిఎం సౌత్ మండల కమిటీ కార్యదర్శి బిమంద సంపత్ డిమాండ్



**ప్రజావాణి ఆగస్టు 19** హనుమకొండ, ఆగస్టు 19: , రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే భర్తీ చేయాలని సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్తో ఆగస్టు 20న హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ మహాధర్నాకు జిల్లాలోని యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను బుధవారం రాంనగర్లోని సుందరయ్య భవన్లో ఉన్న సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశం భారత్ అని, దేశాభివృద్ధిలో యువత సామర్థ్యాన్ని వినియోగించుకోవాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు కావస్తున్నా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయని, నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత ఆకాంక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం కాకుండా ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి తక్షణమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు పొట్లపల్లి రాజు, తుపాకుల సుధాకర్, రేణిగుంట్ల చందర్, దేవరాజుల సంపత్, ఎండీ రజియా, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చిలుక జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది నిరంజన్ రెడ్డికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ...!



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఇటీవల అస్వస్థతకు గురైన ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం బుర్హాన్ పురంలోని నిరంజన్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొర్లగూడెం పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, వైరా అయ్యప్ప దేవస్థానం చైర్మన్ వెంకటకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మూడు వెంకన్న, రాజ్య తండా సర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పుట్టినరోజు వేడుక







**భద్రాచలం/మన ప్రజావాణి (19 ఆగస్టు 26):** దేశవ్యాప్తంగా గిరిజన సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసినందుకు గాను, నీతి అయోగ్ ద్వారా దేశంలోనే భద్రాచలం ఐటీడీఏను ఉత్తమ ఐటీడీఏగా జాతీయ పురస్కారాన్ని అందుకున్న మహోన్నత వ్యక్తి, కోయ భాషకు ప్రాధాన్యత కల్పిస్తూ, వారి జీవన విధానానికి, ఆచారాలకు, కట్టుబాట్లకు, గిరిజన సంక్షేమం కోసం పాటుపడుతున్న గిరిజన బాంధవుడు, గిరిజన మహిళలకు ఆర్థిక చేకూర్పు కోసం భద్రగిరి మార్ట్ రూపకల్పన చేసి వారి జీవనోపాధికి చేయూత అందించిన మహనీయుడు, గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ట్రైబల్ మ్యూజియము నెలకొల్పే తెలంగాణ సీఎం చేతులు మీదుగా బెస్ట్ అవార్డు అందుకున్న ఆదివాసి గిరిజనుల స్ఫూర్తి ప్రదాత, అలాగే కోయ ఇలవేల్పుల పుస్తకాన్ని రూపొందించి, ఆదివాసి గిరిజనుల చేత ఆదివాసి వికాసరత్న బిరుదు అందుకున్న స్ఫూర్తి ప్రదాత, గిరిజన సంక్షేమానికి విశేషంగా కృషిచేసిన ఆదివాసి సంక్షేమ వికాస రథసారథి భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పుట్టినరోజు వేడుకలను ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది ఘనంగానిర్వహించారు. బుధవారం రోజు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ 33వ జన్మదినం సందర్భంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఆయన పుట్టినరోజు జ్యోతి వెలిగించి కేక్ కట్ చేశారు. గిరిజన సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి యూనిట్ అధికారులు ప్రశంసించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది ఆయనకు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్డిసి ఆనంద్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏడిఎంహెచ్వో సైదులు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, హెచ్ఎన్ టిసి ఉదయ్ కుమార్, ఏఏఓ సంతోష్, ఏటీడీవో రాధమ్మ, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద గిరిజన విద్యార్థులకు నదీమ్ చేయూత..

- 20 మంది విద్యార్థులకు పాఠశాల బ్యాగుల పంపిణీ



**బూర్గంపాడు/మన ప్రజావాణి (19 ఆగస్టు 26):** బూర్గంపాడు మండలంలోని బత్తుల నగర్ మండల పరిషత్ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు దాత నదీమ్ గారి ఆర్థిక సహకారంతో పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. రూప్లా నాయక్ అధ్యక్షతన టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 20 మంది విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి అండగా నిలిచిన దాత నదీమ్ కు ఈ సందర్భంగా నిర్వాహకులు అభినందించారు. నిరుపేద, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూప్లా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నపాటి సహాయం కూడా వారి చదువులో ఎంతో ఉపయోగపడుతుందని, పేద విద్యార్థుల విద్యకు చేయూత అందించేందుకు టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అర్హులైన ఫోటో గ్రాఫర్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సదుపాయం కల్పించాలి
- ఘనంగా ప్రపంచ ఫో టోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 19(ప్రజా వాణి )** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గార్ల మండల కేంద్రంలో బుధవారం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ కోశాధికారి రావూరి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మాండే డాగురేను స్మరించుకున్నారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు బల్లెం దుర్గాప్రసాద్ ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక చిత్రం కోట్ల మాటలు మాట్లాడుతోంది,ఒక చిత్రం వేల ప్రశ్నలు సంధిస్తుందని, ఒక చిత్రం లక్షల సమాధానాలకు సమాధానమని కొనియాడారు. సమాజంలోని వాస్తవ పరిస్థితులను తమ కెమెరా కళ్ళతో



ప్రపంచానికి పరిచయం చేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ఫోటోగ్రాఫర్ల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, కాలాన్ని, చరిత్రను, జ్ఞాపకాలను కళ్లముందు నిలిపే అద్భుతమైన కళ అని అన్నారు. ఒక ఫోటోలో ఒక సంఘటన, ఒక వ్యక్తి భావోద్వేగం, ఒక కాలపు చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉంటుందని పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లు సమాజంలో జరుగుతున్న ప్రతి ముఖ్యమైన ఘటనను తమ కెమెరాలో బంధించి భవిష్యత్ తరాలకు అందిస్తున్నారని, అందుకే ఫోటోగ్రఫీకి సమాజంలో ప్రత్యేకమైన స్థానం ఉందని తెలిపారు. ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజలకు, సమాజానికి అవసరమైన సమాచారాన్ని అందించడంలో ఫోటోగ్రాఫర్లు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు మండల కోశాధికారి రావూరి ప్రశాంత్ మాట్లాడుతూ,ఒక మంచి ఫోటోకు మాటలకంటే ఎక్కువ శక్తి ఉంటుందని అన్నారు. చరిత్రను రాసే కలం ఎంత గొప్పదో, చరిత్రను కళ్లకు కట్టే కెమెరా కూడా అంతే గొప్పదని పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లు తమ వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సమాజానికి సేవ చేసే బాధ్యతగా భావించాలని అన్నారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించేందుకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర ఫోటోగ్రాఫర్లను మండల కమిటీ స్మరించుకుని ఘనంగా నివాళులర్పించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బల్లెం దుర్గాప్రసాద్, కార్యదర్శి శ్రీరామ్, కోశాధికారి రావూరి ప్రశాంత్, జిల్లా నాయకులు బల్లెం కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు డి. మహేష్, జంజీరాల్ల భాస్కర్, అనుగోజు నాగబాబు, ఏజస్, వీరు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి హీరో నాగచైతన్య.



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఆగస్టు 19** :నాగచైతన్యను చూసేందుకు తరలివచ్చిన అభిమానులు. ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగచైతన్య బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వ్యక్తిగత పని నిమిత్తం రావడంతో పట్టణంలో కొద్దిసేపు సందడి వాతావరణం నెలకొంది నాగచైతన్య తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. తమ అభిమాన హీరోను చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపడంతో కార్యాలయ పరిసరాల్లో కొద్దిసేపు సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ నాగచైతన్యకు అవసరమైన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం ఆయన ను వికారాబాద్ తాసిల్దార్ లక్ష్మీనారాయణ కారు వద్దకు వెళ్లి దగ్గరుండి సాగనంపారు.

# ప్రజలు రిజిస్ట్రేషన్ కంటే ముందుగా 22 A కింద క్లియరెన్స్ ఉండే విదంగా చూసుకోవాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 19 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రజలు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్‌కు వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్‌డేట్ చేసిన లిస్ట్ ప్రకారం 22ఊ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్ చేసి ట్రాన్సాక్షన్లు సులభంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్, తహాసీల్దార్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. బుధవారం నాడు మేడ్చల్ మండలంలోని సబ్ రిజిస్ట్రార్, తహాసీల్దార్ కార్యాలయాలలో 22ఊ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్‌డేట్ చేసిన లిస్ట్ ప్రకారం సేవలు అందిస్తూ, ప్రజలు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్‌కు వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాన్సాక్షన్లు సులభంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకునే నాటికి 22ఎ లో వారికి క్లియరెన్స్ ఉండేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మేడ్చల్, దుండిగల్ తహాసీల్దార్ల వద్ద ఉన్న 22ఎ జాబితాలో ఉన్న ప్రతి దరఖాస్తును సర్వే నంబరుతో పాటు రిజిస్టరేషన్ కార్యాలయం వారి వద్ద ఉన్న జాబితాతో సరి చూసి కలెక్టర్ పరిశీలించారు. 22ఊ నిషేధిత భూముల జాబితాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కలెక్టర్ స్పష్టమైన సూచనలు ఇచ్చారు. లింక్ డాక్యుమెంట్స్ తో వెరిఫికేషన్ చేసుకొని యూ ఎల్ సి కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే జాబితా నుండి క్లియరెన్స్ చేయాలని కలెక్టర్ సూచించారు. యు ఎల్ సి లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన తొలగించేలా ఆదేశాలు జారీ చేయడం అయినదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సెక్షన్ 22ఊ నిషేధిత భూములు సంబంధించి ఉన్న సమస్యలపై వివరంగా సమీక్షించారు. స్లాట్ బుక్ అయిన తర్వాత పెండింగ్‌లో ఉన్న డాక్యుమెంట్లను త్వరగా క్లియర్ చేసేలా సబ్-రిజిస్ట్రార్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రిజిస్ట్రారర్ ఆశోక్, మేడ్చల్ తహాసీల్దారు భూపాల్, దుండిగల్ తహాసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, రిజిస్ట్రేషన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ముందుండాలి

- రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలి

**మేడ్చల్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి రాఘవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు రాజకీయ వర్గాలు, అభిమానులు, అనుచరుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ నాయకులు రాఘవేందర్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. రాఘవేందర్ గౌడ్ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. మేడ్చల్ ప్రాంత ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా కార్మికులు, ఆటో డ్రైవర్లు, పేద, మధ్యతరగతి ప్రజల



సమస్యలపై మరింతగా దృష్టి సారించాలని కోరారు.

వచ్చే ఎన్నికల్లో కార్పొరేటర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించాలి

రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి రాఘవేందర్ గౌడ్ కార్పొరేటర్‌గా పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆటో యూనియన్ నాయకులు ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని చూరగొని మేడ్చల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాఘవేందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టి రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ 297 అధ్యక్షుడు ఎర్ర విజయరావు, వెంకటేష్ ముదిరాజ్, కలీల్ బాబు, కుమార్, రమేష్, సుధాకర్, సత్యనారాయణ, సురేష్ ముదిరాజ్, గణేష్, దుర్గపతి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమంలో చేపూరి రంగన్న పాత్ర మరువలేనిది

- గౌని ఐలయ్య,మోకాళ్ళ మురళీకృష్ణ

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 19(ప్రజా వాణి )** పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతంలో జరిగిన మహత్తర విప్లవోద్యమంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని, అందులో భాగమైన బయ్యారం విప్లవోద్యమంలో చేపూరి రంగన్న నిర్వహించిన పాత్ర విస్మరించలేనిదని సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,బయ్యారం మండల కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణలు పేర్కొన్నారు. సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ సీనియర్ నాయకులు చేపూరి రంగన్న 5వ వర్ధంతి సందర్భంగా బుధవారం బయ్యారం,కారుకొండలలో ఆయన సంస్మరణ సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఐలయ్య, మురళీకృష్ణలు ప్రసంగిస్తూ,ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి గిరిజనుల కూలి రేట్ల పెరుగుదల కోసం, వారి జీవనాధారమైన పోడు భూముల సాధన కోసం రంగన్న విశేషమైన కృషి చేశాడని, పేద ప్రజల పక్షాన నిలబడినందుకే ప్రజావ్యతిరేకులు ఆయన ఇంటిని



దగ్ధం చేయడం, వ్యవసాయాన్ని బందు పెట్టడం లాంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు. పోలీసు నిర్బంధం అనుభవించి జైలు జీవితం గడిపినప్పటికీ ఏనాడు ప్రజలను, విప్లవోద్యమాన్ని రంగన్న వదిలిపెట్టలేదని, తుది శ్వాస దాకా విప్లవోద్యమంలో కొనసాగాడని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని వారు అన్నారు. అనేక ఆటుపోట్ల నడుమ ప్రజలకు అండగా నిలబడి మూడుసార్లు ఉమ్మడి కంబాలపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నికై ఆదర్శవంతమైన ప్రజా ప్రతినిధిగా



నిలిచాడని వారు కొనియాడారు. దోపిడీ అణిచివేత స్వార్థం అవినీతి తీవ్రతరమై ప్రజలను పీడిస్తున్న నేటి సామాజిక పరిస్థితుల్లో యువతరం చేపూరి రంగన్న ఆశయాలను పట్టుదలను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, ఏపూరి వీరభద్రం, బీరెడ్డి సంగయ్య, యాకూబ్ పాషా, వీరబోయిన ఐలయ్య,మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ నరసింహ, సజ్జ జలంధర్,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ హాస్టల్ బాలురకు బ్లాంకెట్ల పంపిణీ





**చిన్నశంకరంపేట్, ఆగస్టు19, మన ప్రజావాణి** :ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌లో చదువుతున్న బాలుర సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం చిన్న శంకరంపేట్‌లో నిర్వహించారు. హాస్టల్ బాలురకు బ్లాంకెట్లు అవసరమని ఎంపీడీఓ గారు సానీక్ష ఫౌండేషన్ దృష్టికి తీసుకురావడంతో, ఫౌండేషన్ స్పందించి కార్యక్రమాన్ని సమన్వయం చేసింది. విద్యార్థుల అవసరాన్ని గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన అహిల్య ఉమెన్ ఫౌండేషన్ బ్లాంకెట్లను దాతృత్వంగా అందించింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ దామోదర్ మరియు శంకరంపేట్ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బాలుర అవసరాన్ని గుర్తించి సానీక్ష ఫౌండేషన్ స్పందించి బ్లాంకెట్లు అందించడం అభినందనీయమని అన్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ బ్లాంకెట్ల పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మరియు పంచాయతీ పాలకవర్గ సభ్యులు,ఎంపీడీఓ, ఎంఆర్ఓ, ఎంఈఓ, ఎస్ఐ, అహిల్య ఉమెన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. పూనమ్ నోముల్వార్, సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. డి. శివ తదితరులు పాల్గొన్నారు. బాలుర అవసరాన్ని గుర్తించి బ్లాంకెట్లను అందించిన అహిల్య ఉమెన్ ఫౌండేషన్, హైదరాబాద్కు సానీక్ష ఫౌండేషన్ ప్రతినిధులు ఒ ఎంపీడీఓ, మరియు గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం...

- భువనగిరి శాసన సభ్యులం కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఫైర్.

**ఆగస్టు 19 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలకు దిగు తున్నారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గతంలో అధికారం అనుభవించిన నాయకులు ప్రజల సమస్యలు పట్టించు కోకుండా ఇప్పుడు ఎన్నికలు సమీపించగానే సోషల్ మీడియా వేదికగా రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కళ్లుండి కూడా అభివృద్ధి కనిపించకపోవడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ అంధత్వానికి నిదర్శనం అన్నారు. భువనగిరి నియోజకవర్గం లో దాదాపు రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రోడ్లు , తాగునీరు , సాగునీరు , కాల్వలు , బ్రిడ్జిలు ఇలా ప్రతి రంగంలో పనులు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని , ముఖ్య మంత్రి పాదయాత్ర సందర్భంగా మూసీపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. దుబాయ్‌లో కూర్చొని సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం పై విమర్శలు చేయడం కాదు..మీకు నియోజకవర్గానికి వచ్చి ప్రజల మధ్య నిలబడి మాట్లాడే ధైర్యం ఉందా..? అని బీఆర్ఎస్ నాయకు లపై ఎమ్మెల్యే ప్రశ్నల బాణాలను సంధించారు. కేటీఆర్ , హరీశ్ రావులు విమర్శలు చేయాలను కుంటే నిర్మాణాత్మకంగా చేయాలని , కానీ అభి వృద్ధి పై అసత్య ప్రచారం చేస్తే ప్రజల ముందు వాస్తవాలతో సమాధానం చెబుతామని హెచ్చరించారు. మీరు చేసిన అభివృద్ధి ఎంత..? మేము చేసిన అభివృద్ధి ఎంత..? మీడియా సాక్షిగా బహి రంగ చర్చకు రండి. తేదీ , సమయం మీరు నిర్ణయించండి..నేను సిద్ధం. మీరు సిద్ధమా..? అంటూ బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రజలు అమాయకులు కాదని..ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో , ఎవరు ఎన్నికల సమయం లో మాత్రమే కని పిస్తున్నారో ప్రజలకు స్పష్టంగా తెలుసు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇంకా మర్చిపోలేదని అన్నారు. సోషల్ మీడియాలో ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వాస్తవాలను దాచ లేరని ,అభివృద్ధి పనులే కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధానం..ప్రజల తీర్పే బీఆర్ఎస్‌కు అంతిమ సమాధాన మని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మహిళ మృతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 19(ప్రజా వాణి )** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ మహిళ మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని పాత రెడ్యాల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పర్శక బుచ్చమ్మ (56) ఇంటి వద్ద బైనింగ్ తీగకు తడి బట్టలు ఆరేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా అయింది. దీంతో ఆమె విద్యుత్ షాక్‌కు గురై స్పృహ తప్పి కిందపడిపోయింది. తల్లిని రక్షించేందుకు ఆమె కుమారుడు అనిల్ ప్రయత్నించగా అతనికి కూడా విద్యుత్ షాక్ తగిలింది. అయితే అనిల్ స్వల్ప ప్రమాదంతో బయటపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి బుచ్చమ్మను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో పాత రెడ్యాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు జ్యోతికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానం..



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు జంతుశాస్త్రం అధ్యాపకురాలుగా పనిచేస్తున్న పి. జ్యోతి కి ఉస్మానియా యూనివర్సిటీలో జంతుశాస్త్ర విభాగంలో "ఎ స్టడీ ఆన్ డైవర్సిటీ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ సాయిల్ ఆర్థ్రోపోడ్స్ ఫ్రమ్ సెలెక్టెడ్ విలేజెస్ ఆఫ్ నర్సంపేట్ అండ్ పాలొంచ మండల్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై డా. వై. సునీల కుమారి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను సాధించినందుకు గాను, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్. సునీత జ్యోతి ని అభినందించారు. ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థినీ, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ సునీత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఏ క్లాస్ పూర్ లో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు.

● ఎం ఎల్ హెచ్ పి. దాసరి జ్యోతి.




**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం ఏ క్లాస్ పూర్ గ్రామంలో బుధవారం పల్లె దవాఖాన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్ఎల్ హెచ్. పి దాసరి జ్యోతి మాట్లాడుతూ హెచ్ఐవి ని ప్రారంభ దశలోనే గుర్తించి వైద్యుల సూచన మేరకు చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు హెచ్ఐవి ఉందో లేదో తెలుసుకోవడానికి రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా సంక్రమిస్తాయి వారి లక్షణాలు ఏమిటి? వ్యాధిని ఎలా అరికట్టాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ. ఎం శ్రీనివాస్ హెల్త్ సూపర్వైజర్ ఉమాదేవి ఐ సి టి సి కౌన్సిలర్ సత్యానందం కమ్యూనిటీ కోఆర్డినేటర్ రాజేశ్వరి ల్యాబ్ టెక్నీషియన్ సుకుమార్ ఏఎన్ఎం స్వప్న ఆశ వర్కర్లు రజిత రాజేశ్వరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# గిరిజన బిఈడి కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ గడువు పొడిగింపు

● ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం/మన ప్రజావాణి (19 ఆగస్టు 26):** 2026-28 విద్యా సంవత్సరమునకు గాను రాష్ట్రంలోని ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన అభ్యర్థుల సంక్షేమార్థం భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేక గిరిజన బీఈడీ కళాశాలలో (28 వ బ్యాచ్) రెగ్యులర్ బి.ఎడ్ కోర్సులో ప్రవేశం నిమిత్తం ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన పట్టభద్రుల నుండి నేరుగా దరఖాస్తులను ఈనెల 25వ తేదీ వరకు సమర్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో మొత్తం 100 సీట్లు కలవని, కళాశాలలో ప్రవేశానికి అర్హతలు తెలంగాణకు చెందిన అభ్యర్థులు ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతములకు చెందిన గిరిజన పట్టభద్రులై ఉండవలెనని, డిగ్రీ పాసై కనీసం 40శాతం మార్కులు సాధించి ఉండాలని, సంబంధిత డిగ్రీ పరీక్షలో సాధించిన మెరిట్ ని బట్టి ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారము మహిళలకు ప్రత్యేక కేటగిరి వారికే సీట్లు రిజర్వు చేయబడ్డాయని, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 14. తేదీ 12-04-2021, నెంబర్ 53. తేదీ 19-05-2009, ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కళాశాలలో ప్రవేశానికి ప్రాస్పెక్టస్,దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని,ఏటూరు నాగారం,ఉట్నూర్, మన్ననూరు ఐటిడిఏ కార్యాలయంలలోను, గిరిజన బిఈడి కళాశాల భద్రాచలం నందు ప్రోస్పెక్టరేస్దరఖాస్తులు ఉచితంగా పొందవచ్చునని ఆయన అన్నారు. గిరిజన బీఈడీ కళాశాలలో 2026--2028 విద్యా సంవత్సరం వరకు గాను, (28వ బ్యాచ్) రెండు సంవత్సరముల రెగ్యులర్ బిఎడ్ కోర్సులో ప్రవేశానికి ఈనెల 25వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించాలని అన్నారు.మరిన్ని వివరాలకు 8247528404,8247798370,99122 72959, 9959575539 ఫోన్ నెంబర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

# మంథని బాలికల ఉన్నత పాఠశాలలో ఎలక్షన్స్



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతని ఈరోజు 2026 - 27 విద్యా సంవత్సరానికిగాను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ పీపుల్ లీడర్ ఎలక్షన్స్ లో భాగంగా హెడ్ బాయ్ హెడ్ గర్ల్ అసిస్టెంట్ హెడ్ బాయ్ అసిస్టెంట్ హెడ్ గర్ల్ పదవులకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది . ఎన్నికల్లో 26 మంది విద్యార్థులు పోటీ పడగా 241 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో హెడ్ బాయ్ గా చక్రధర్ హెడ్ గర్ల్ గా తేజస్విని అసిస్టెంట్ హెడ్ బాయ్ గా అచ్యుత్ గోపాల్ అసిస్టెంట్ హెడ్ గర్ల్ గా సాయి దివ్య మనస్విని ఎన్నుకోబడ్డారు ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులచే స్కూల్ పీపుల్ లీడర్స్ గా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది . ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయురాలు సుదాడి సుమలత శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎలా ఉంటుందో తెలియడానికి పాఠశాలలో మోడల్ ఎలక్షన్స్ నిర్వహించినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సంక్షేమం,సమన్వయం, క్రమశిక్షణతో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

● జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ను మర్యాదపూర్వకముగా కలసిన పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగస్టు 19(ప్రజా వాణి )**మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారుల సంఘం 2026 ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్ తో పాటు ఉపాధ్యక్షులు బి. సోములు, బి. వెంకన్న, కార్యదర్శి జి. శేఖర్, సంయుక్త కార్యదర్శి బి. రామయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. అనిల్, కోశాధికారి ఎల్. మంగీలాల్ కార్యవర్గ సభ్యులు లింగా స్వామి,సుప్రజ, సురేష్,నాగమణి,ఈ. సురేష్, యాకన్నా గౌడ్ లు ఎస్పీని కలిసి తమ పరిచయాన్ని చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికల నోడల్ అధికారిగా ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకుడిగా ఇన్‌స్పెక్టర్ హతీరామ్, సీఐ వినయ్ ఎస్ఐ దీపిక వ్యవహరించి, కార్యక్రమంలో పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు జిల్లా ఎస్పీ శబరీష్ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమన్వయం, క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణకు సంఘం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమంతో పాటు శాఖలో సమన్వయాన్ని పెంపొందిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా పోలీస్ అధికారుల సంఘం సహకరించాలని ఆకాంక్షించారు.

# రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ:

● మంత్రి కోమటిరెడ్డి




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 19**పెద్దపల్లి జిల్లాలో
రూ.1,700 కోట్ల రహదారి పనులు మంజూరు
ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేస్తాం
సుల్తానాబాద్ బైపాస్‌కు కృషి చేస్తాం

సుల్తానాబాద్, ఆగస్టు 19: రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.

సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో రూ.219.67 కోట్ల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడైన విజయరమణారావును ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని తెలిపారు. హెచ్‌ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే విధంగా పనులు చేపడుతున్నామని, శంకుస్థాపన చేసిన పనులను రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు.

పెద్దపల్లి బైపాస్ రహదారికి ఇప్పటికే రూ.82 కోట్లు మంజూరు చేసి పనులు కొనసాగిస్తున్నామని, ఏడాదిలోపు బైపాస్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. హైదరాబాద్--రామగుండం గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రతిపాదనలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు.

రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ప్రభుత్వం రైతుల ఆదాయం పెంచేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత పదేళ్లలో పెద్దపల్లి జిల్లాలో రూ.900 కోట్ల రహదారి పనులు మాత్రమే మంజూరు కాగా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,700 కోట్ల విలువైన పనులు మంజూరయ్యాయని తెలిపారు. రహదారుల అభివృద్ధితో రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను వేగంగా రవాణా చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు.

ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో గత రెండున్నరేళ్లలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి బైపాస్‌కు మరో రూ.27 కోట్ల భూసేకరణ నిధులు త్వరలో విడుదల చేయించి, ఏడాదిలోపు పనులు పూర్తి చేస్తామని చెప్పారు. సుల్తానాబాద్‌లో ప్రమాదాల నివారణకు బైపాస్ అత్యవసరమని, దాని నిర్మాణానికి మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుందిల్ల గ్రామానికి నూతన వైకుంఠ రథం

■ మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో గ్రామస్థులకు సౌకర్యం.
■ సుందిల్ల అభివృద్ధిలో మరో ముందడుగు.
■ గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 19**రామగిరి మండలం సుందిల్ల గ్రామస్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో సుందిల్ల గ్రామానికి నూతన వైకుంఠ రథాన్ని అందించింది.గ్రామంలో ఎవరైనా మృతి చెందిన సమయంలో అంతిమయాత్ర నిర్వహించేందుకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు.ఇప్పటివరకు అంతిమయాత్రల సమయంలో నడక ద్వారా లేక ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి వచ్చేదని, దీంతో పేద,మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడేదని తెలిపారు.నూతన వైకుంఠ రథం అందుబాటులోకి రావడంతో ఈ ఇబ్బందులు తొలగనున్నాయని అన్నారు.గ్రామస్థుల అవసరాన్ని గుర్తించి వైకుంఠ రథం మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు,శ్రీను బాబు లకు గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్ లకు గ్రామ ప్రజలు,స్థానిక ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అందుబాటులో... వైకుంఠ రథాన్ని గ్రామస్థుల అవసరాల కోసం అందుబాటులో ఉంచనున్నట్లు గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,గ్రామ కార్యదర్శి రమేష్ లు తెలిపారు.అత్యవసర సమయంలో కుటుంబ సభ్యులు సంబంధిత గ్రామస్థులను సంప్రదించి వాహన సేవలను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు,గ్రామ ఉపసర్పంచ్ జనగామ సదానందం,గ్రామ వార్డు సభ్యులు ఈగ శ్రీజ ప్రశాంత్,గర్రెపల్లి చంద్రకళ నరేష్ గౌడ్,విజయగిరి సదాశివ చారి,కొడమళ్లా రవి,దేవాలయ డైరెక్టర్ రేకుంట్ల రవి,రైతు సమన్వయ సమితి కమిటీ సభ్యుడు గడ్డం నాగరాజు,గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు జనగామ కృష్ణస్వామి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోర కొప్పుల లక్ష్మణ్,రాములు, రాజయ్య,మారం నారాయణ,దాసరి పృథ్వీ,ఎఆర్ల సురేష్,ఆర్ల సాయి లు పాల్గొన్నారు.

# రైతుల భూముల నుంచి రోడ్ల అభివృద్ధి వరకు.. ప్రభుత్వ వైఫల్యాలపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** రైతుల భూముల సమస్యలు, ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, రైస్ మిల్లర్ల వ్యవహారం, దుబ్బాకలో రోడ్ల దుస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా 22-A భూముల సమస్య కారణంగా రైతులు, భూముల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, ఇళ్లు, అపార్ట్మెంట్లు నిర్మించుకున్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగక ప్రజలు లబోదిబోమంటున్నారని అన్నారు. 22-ా కారణంగా బ్యాంకులు సైతం రుణాలు ఇవ్వడానికి వెనుకాడుతున్నాయని, ఈ సమస్యకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారశైలిపైనా ఎమ్మెల్యే ప్రశ్నలు సంధించారు. 2020లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆస్తులు ఎంత? ప్రస్తుతం ఆయన ఆస్తులు ఎంత? అనే అంశంపై కాంగ్రెస్ నాయకులే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. అవినీతి ఆరోపణలపై అధికారులను సస్పెండ్ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అవే ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రుల విషయంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనకు మంచి మిత్రుడని, గతంలో ఇద్దరూ పార్లమెంట్ సభ్యులుగా కలిసి పనిచేశామని గుర్తుచేసిన ఎమ్మెల్యే.. ప్రస్తుతం ఆయన రాష్ట్ర మంత్రిగా ఉన్నందున తెలంగాణ ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రైస్ మిల్లర్ల వ్యవహారంలోనూ ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల నుంచి ఐకేపీ కేంద్రాలు, మార్కెట్ యార్డుల ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తున్నారని, దుబ్బాక ప్రాంతంలో కొత్తగా నిర్మించిన కొన్ని మిల్లులు గతంలో బ్లాక్‌లిస్టులో ఉన్నవారికి సంబంధించినవేనని ఆరోపించారు. అధికారులతో కుమ్మక్కై తక్కువ పెట్టుబడితో మిల్లులు నిర్మించి, సరైన నిల్వ సౌకర్యాలు లేకపోయినా భారీ మొత్తంలో ధాన్యాన్ని తరలిస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన కోట్లాది రూపాయలు మిల్లర్ల వద్దే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని, ధాన్యం పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ధాన్యం, బియ్యం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు--బ్రోకర్ల మధ్య ఏర్పడిన వ్యవస్థపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు.ఇదే సమయంలో దుబ్బాకలో రోడ్ల అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సవాల్ విసిరారు. మంత్రి కోమటిరెడ్డి వచ్చిన తర్వాతే రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి జరిగినట్లు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు."మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటింది. ఈ కాలంలో దుబ్బాక నియోజకవర్గంలో ఎక్కడ రోడ్లు వేశారో చూపించండి. మీరు చేసిన రోడ్ల అభివృద్ధిని నిరూపిస్తే 24 గంటల్లో నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మీరు ఈ సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధమా?" అని మంత్రి కోమటిరెడ్డిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. దుబ్బాక నియోజకవర్గంలో అనేక రహదారులు గుంతలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు, రైతులు, వాహనదారులు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం అభివృద్ధి కాదని, ప్రజలకు క్షేత్రస్థాయిలో కనిపించే పనులే నిజమైన అభివృద్ధి అని స్పష్టం చేశారు.దమ్ముంటే దుబ్బాకకు వచ్చి రోడ్ల పరిస్థితిని స్వయంగా చూడండి. మాటలు కాదు.. చేతల్లో అభివృద్ధి చూపించండి. ప్రజల సమస్యలపై ప్రశ్నించే విషయంలో వెనక్కి తగ్గేది లేదు అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రైతులకు న్యాయం జరగాలి.. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ప్రతి రూపాయి ప్రభుత్వానికే రావాలి. 22-ా భూముల సమస్య, ధాన్యం కొనుగోళ్లు, రైస్ మిల్లర్ల వ్యవహారాలు, దుబ్బాక రోడ్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. లేకపోతే దుబ్బాక నుంచే మరో ఉద్యమానికి తెరలేపుతాం అని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.

# బెజ్జంకిలో పీఏసీఎస్ సమావేశం

● ఐదు ఎకరాల్లో సోలార్ ప్లాంట్, ఎఫ్‌పీఓ ఏర్పాటుపై చర్చ



**బెజ్జంకి, ఆగస్టు 19 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ సమావేశం సంఘం అధ్యక్షులు ఒగ్గు దామోదర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు, ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనై?సేషన్ ) నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై పాలకవర్గ సభ్యులు చర్చించారు. రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా పీఏసీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ వాసు, డైరెక్టర్లు బైర రాజేందర్, కుక్కల రాములు, మాశం శంకర్, నూనె రాజేందర్, కట్ట స్వరూప, అడుకని నరసింగం, కేడికా అపర్ణ, లింగాల రామవ్వ, కొమ్మర తిరుపతి, తుమ్మ సుధాకర్ రెడ్డి, చెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన భూములను 22ఏ నుంచి తొలగించాలి

● బాధితులకు న్యాయం చేయాలి: హరీష్‌రావు





**పటాన్చెరు, ఆగస్టు 19 (ప్రజావాణి):** 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన నిజమైన భూములను వెంటనే తొలగించి బాధితులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 22ఏ సెక్షన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులతో ఆయన సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత 40 ఏళ్లుగా నివాసం ఉంటూ, అప్పట్లో హెచ్ఎండీఏ, హుడా అనుమతులతో కొనుగోలు చేసిన భూములను ప్రస్తుతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బాధితులు హరీష్‌రావు దృష్టికి తీసుకువచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన 22ఏ బాధితులు సమావేశానికి హాజరై తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న కొన్ని భూములను ప్రభుత్వం తొలగిస్తున్నప్పటికీ, నిజమైన హక్కుదారులైన మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. హాట్‌కేక్ ప్రాంతాల్లోని కొన్ని భూములను 22ఏ నుంచి తొలగిస్తూ, సామాన్యుల నిజమైన భూములను నిషేధిత జాబితాలో కొనసాగించడం సరికాదన్నారు. 22ఏ నుంచి భూములను తొలగించేందుకు కొంతమంది బ్రోకర్లు 30 శాతం వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఇలాంటి అక్రమాలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఈ సమస్యపై పూర్తి సమాచారం ఉన్నప్పటికీ పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసి, ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న ప్రజల భూములను పరిశీలించి, నిజమైన భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించాలని హరీష్‌రావు కోరారు. బాధిత మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులు, 22ఏ బాధితులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

● ప్రజలకు మెరుగైన సేవలు అందించాలిద
● కేసముద్రం,ఇనుగుర్తి, గూడూరు మండల స్థాయి అధికారుల సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 19(ప్రజా వాణి )**మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ కేసముద్రం, ఇనుగుర్తి, గూడూరు మండల కేంద్రాల్లో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ప్రతి శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, వాటికి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాల్లో ఆయా మండలాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాజుల రామారం యూ పి ఎచ్ సి తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారి డా ఆనంద్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 19 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డీఎంహెచ్ఓ డా. కె. ఆనంద్ గాజులరామారం యూపీహెచ్‌సీని బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ సందర్భంగా విధుల్లో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషియన్‌ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరుకాకపోవడాని గమనించారు. ఈ విషయంపై సంబంధిత సిబ్బందిని వివరణ కోరుతూ, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. యూపీహెచ్‌సీలోని మందుల నిల్వలను స్టాక్ రిజిస్టర్‌తో సరిపోల్చి పరిశీలించారు. మందుల లభ్యత, ముఖ్యంగా సమీప గడువు ఉన్న మందులను తనిఖీ చేసి, వాటి వినియోగం స్టాక్ నిర్వహణపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అలాగే యాంటీ రేబీస్ వ్యాక్సిన్ , యాంటీ స్నేక్ వీనం మందుల నిల్వలు, వాటి నిర్వహణ విధానం, వ్యాక్సిన్‌లు ఇతర అవసరమైన మందుల కోల్డ్ చైన్ నిర్వహణను పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదైన సమాచారంతో క్రాస్ వెరిఫై చేశారు. యూపీహెచ్‌సీలో వైద్య సేవల పనితీరుపై డీఎంహెచ్ఓ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు అందాల్సిన ప్రాథమిక ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనితీరును తక్షణమే మెరుగుపరచాలని ఆదేశించారు. అవుట్‌పేషెంట్ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఏ ఎన్ సి , ఎన్ సి డి స్క్రీనింగ్ చికిత్సా సేవలను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా యూపీహెచ్ సీ పరిధిలోని పాఠశాలలతో సమన్వయం చేసుకుని ఎచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, అర్హులైన విద్యార్థులకు టీకాలు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.

# పాఠాలు చెప్పిన టీచర్‌ను హతమార్చిన విద్యార్థులు

■ జిల్లాలో సంచలనం సృష్టించిన కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్య కేసును ఛేదించిన నల్లగొండ జిల్లా పోలీసులు
■ శాస్త్రీయ దర్యాప్తుతో కీ లక ఆధారాలు,
■ దోపిడీ కోసం దారుణ హత్య,
■ సోషల్ మీడియాలో హత్యపై అన్వేషణా, ఇద్దరు పదో తరగతి విద్యార్థుల అరెస్ట్
■ బాబు'అనే ఒకే ఒక్క మాటతో వీడిన హత్య మిస్టరీ
■ రూ.1.54 లక్షల నగదు ,కత్తి, ఐఫోన్, సెల్‌ఫోన్లు స్వాధీనం.
■ జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్







**దేవరకొండ, ఆగస్టు 19 ( ప్రజావాణి):**క్రైమ్ నం. 150/2026, సెక్షన్ 103 దీఛీూ, కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్.కేసు వివరాలు
తేదీ 11-08-2026న కొండమల్లేపల్లి పరిధిలో నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు సవాలుగా తీసుకుని వెంటనే దేవరకొండా డియస్పీ గారి అద్వర్యంలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నేరస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఆధునిక దర్యాప్తు పద్ధతులను ఉపయోగిస్తూ అన్ని కోణాల్లో విచారణ కొనసాగించాలని ప్రత్యేక బృందాలకు ఎస్పీ గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా ఫోరెన్సిక్ ఆధారాలు, ఫింగర్‌ప్రింట్స్, డాగ్ స్క్వాడ్, సీసీ కెమెరా ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలు, పాత నేరస్తుల వివరాలు, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్ల వెరిఫికేషన్ తదితర అంశాలను ప్రత్యేక బృందాలు క్షుణ్ణంగా పరిశీలించారు. హత్య జరిగిన ప్రదేశంతో పాటు పరిసర ప్రాంతాల్లో సుమారు 30 కిలోమీటర్ల పరిధిని 360 డిగ్రీల కోణంలో పరిశీలిస్తూ, సుమారు 70 సీసీ కెమెరాల ఫుటేజీలను ప్రతిరోజూ రాత్రి పగలు కష్టపడి విశ్లేషించారు. టెక్నికల్ అనాలసిస్, ఇన్ఫర్మేషన్ టీమ్స్‌తో కలిపి మొత్తం 5 ప్రత్యేక బృందాల్లో సుమారు 40 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమించి 80 మందికి పైగా అనుమానితులను విచారించారు.

కేసును కీలక మలుపు తిప్పిన … ఒకే ఒక్క పదం!

హత్యకు ముందు రూపారెడ్డి గారు తన చిన్నమ్మతో ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో చివరిగా "బాబు" అని పలికారు. అనంతరం ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో, "ఆమె చివరిగా బాబు అని ఎవరిని ఉద్దేశించి మాట్లాడారు?" అనే ప్రశ్న పోలీసుల దర్యాప్తులో కీలకంగా మారింది. ఈ కోణంలో విచారణ చేపట్టగా, రూపారెడ్డి గారు తన పాఠశాలలో విద్యార్థులను సాధారణంగా "బాబు" అని పిలిచేవారని పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో దర్యాప్తు పాఠశాల విద్యార్థుల వైపు మళ్లింది. ప్రిన్సిపల్ మరణానికి సంతాప సూచకంగా పాఠశాలకు వరుసగా ఆరు రోజులు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులను విచారించడంలో కొంత ఆలస్యం జరిగింది. పాఠశాల పునఃప్రారంభమైన అనంతరం పోలీసులు విద్యార్థులను ఒక్కొక్కరిని సున్నితంగా విచారిస్తూ దర్యాప్తును కొనసాగించారు.

ఈ క్రమంలో రెండు రోజులుగా పాఠశాలకు హాజరుకాని కొంతమంది విద్యార్థులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. వారిలో అయిదుగురు విద్యార్థులు కొత్తగా జల్సాలకు అలవాటు ఐనా వారిపై ప్రత్యేక దృష్టి సాదించినారు. నేరస్థలం లో లభించిన సిసిటివి ఫూటేజ్ లు అనుమానిత విద్యార్థులతో సరిపోలడంతో వారిపై ప్రత్యేక దృష్టి సారించి నేరానికి పాల్పడినది సదరు విద్యార్థులే అని నిర్దారించుకొని నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు ఉదయం 11:30 గంటల సమయంలో పెండ్లిపాకల "శ" రోడ్డు నుండి మల్లేపల్లి వస్తున్నగా దొనియాల శ రోడ్ వద్ద బైక్‌పై వస్తున్న పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులను అదుపులోకి తీసుకుని సున్నితంగా విచారించి తనిఖీ చేయగా లోదుస్తుల్లో నగదు దాచుకున్నట్లు గుర్తించారు. అందులో సుమారు రూ. 1.54 లక్షల నగదు, అలాగే స్వాదీన పరుచుకున్న మూడు 500 నోట్లపై రక్తపు మరకలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. నగదు ఎక్కడి నుంచి వచ్చిందని విచారించగా, ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యకు పాల్పడి నగదును అపహరించినట్టు వెల్లడించినారు

చట్టంతో సంఘర్షణ పడిన బాలురు..

1). JCL-1, వయస్సు: 16 సంవత్సరాలు, పదో తరగతి విద్యార్థి, (నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్) పుల్సింగ్ తండా, కొండమల్లేపల్లి మండలం, నల్లగొండ జిల్లా.
2). JCL-2,వయస్సు: 16 సంవత్సరాలు, పదో తరగతి విద్యార్థి, (నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్) పిల్యతండ, కొండమల్లేపల్లి మండలం, నల్లగొండ జిల్లా.

హత్యకు పథకం ఎలా రచించారు?

నిందితులు ఇద్దరూ నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ పాఠశాల నందు 10 తరగతి చదువుతు హాస్టల్ నందు ఒకే గాది లో ఉంటున్నారు. వీరు జల్సాలు, చెడు వ్యసనలకు అలవాటుపడి హాస్టల్ గదులలో వారి తల్లి తండ్రులకు తెలియ కుండ సెల్ ఫోన్ లు వినియోగిస్తూ సోషల్ మీడియా , యూట్యూబ్ లలో డబ్బులు తేలికగా ఏలా సంపాదించాలి అని వెతుకెవారు. గతనెలలో వీరిద్దరు హాస్టల్ లో డబ్బులతో ప్రికిపాల్ కి దొరుకుతారు అట్టి విషయం లో ప్రిన్సిపల్ వారియొక్క తల్లి తండ్రుల సమక్షంలో మందలించగ ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని ప్రిన్సిపల్ పై కక్ష పెంచుకుంటారు., ప్రిన్సిపల్ రూపారెడ్డి వద్ద పెద్ద మొత్తంలో డబ్బు ఉంటుందని భావించి సోషల్ మీడియాలో ఆదారాలు దొరకుండా హత్యపై అన్వేషనా చేసి హత్యకు పాల్పడి నగదును అపహరించిన ట్లు దర్యాప్తులో వెల్లడైంది. పథకంలో భాగంగా వీరిద్దరు గత వారం రోజులనుండి ప్రిన్సిపల్ రూపారెడ్డి ని అంతమొందించాలని సాంకేతికంగా దొరకాకుండా రెక్కి నిర్వహించి వారి ప్రణాళికలో భాగంగా మంగళవారం సాయంత్రం సుమారు 4 గంటలకు పాఠశాల నుంచి ఇంటికి వెళ్లి, బ్యాగులో నుంచి ఎరుపు రంగు హుడీ టీషర్ట్, ప్యాంట్ తీసుకుని వచ్చాడు. అనంతరం కొండమల్లేపల్లిలో ఇద్దరు కలిసి కత్తి, గ్లౌజులు కొనుగోలు చేశారు. రూపారెడ్డి ఇంటి సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని, ఎవరైనా వస్తున్నారా అని ఒకరు గమనిస్తుండగా మరొకరు ఇంటి వెనుక భాగం నుంచి లోపలికి ప్రవేశించాడు. అప్పటికే తెరిచి ఉన్న వంటగది ద్వారా ఇంట్లోకి ప్రవేశించి రూపారెడ్డిపై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం బెడ్‌రూమ్‌లో ఉన్న 2.50 లక్షల నగదును తీసుకుని ఇంటి వెనుక గోడ దూకి నిర్మానుష్య ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. కత్తి, గ్లౌజులు, మాస్క్, సెల్‌ఫోన్‌ను చెట్ల పొదల్లో పడేశారు. కొంత దూరంలో బట్టలు మార్చుకుని, ఎరుపు రంగు హుడీని డ్రైనేజీలో వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు విచారణలో వెల్లడైంది.

స్వాధీనం చేసుకున్న వస్తువులు..

పోలీసులు నిందితుల నుంచి రూ. 1.54 లక్షల నగదు, మృతురాలి ఐఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తి, చేతి గ్లౌజులు, మాస్కులు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసును ఛేదించడంలో విశేష ప్రతిభ కనబరిచిన దేవరకొండ డీఎస్పీ M.V. శ్రీనివాసరావు, మల్లెపల్లి సీఐ A. నవీన్ కుమార్, జజూ ఇన్‌స్పెక్టర్ వీ. జితేందర్ రెడ్డి, మల్లెపల్లి ఎస్ఐ A. రమేష్, చింతపల్లి ఎస్ఐ వీ. రామ్మూర్తి, గుడిపల్లి ఎస్ఐ D. నరసింహులు, గుర్రంపొడు ఎస్ఐ N. వెంకన్న, CCS ఎస్ఐ U. సురేష్, హెడ్ కానిస్టేబుళ్లు కరుణాకర్, విష్ణువర్ధనగిరి, వహీద్ పాషా, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, ప్రసాద్ రావు, ఫయాజ్, ప్రభాకర్, కానిస్టేబుళు హేము నాయక్, గులాం దస్తగిరి, సాయికుమార్, శివరాజ్, వీణ జునైద్ అహ్మద్, నరేష్, సాయి, K. కమల్ కిషోర్, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్, శరన్ రెడ్డి, నాగరాజు, అనిల్, హెచ్‌జీ శేఖర్‌లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు అభినందించి రివార్డులు ప్రకటించారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు మాట్లాడుతూ, కేసులో ప్రతి చిన్న ఆధారాన్ని కూడా శాస్త్రీయంగా విశ్లేషిస్తూ, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసు బృందాల కృషి అభినందనీయమని తెలిపారు. నేరం చేసిన వారు ఎంత తెలివిగా వ్యవహరించినా శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయంతో దర్యాప్తు చేస్తే నేరాన్ని ఛేదించవచ్చని పేర్కొన్నారు.

# భూ నిర్వాసితులకు రూ.206 కోట్ల నిధులు విడుదల...

■ హర్షం వ్యక్తం చేసిన బి.ఎన్ తిమ్మాపురం గ్రామస్తులు.
■ సీఎం-ఉత్తమ్-కుంభంకు పాలాభిషేకం చేసిన గ్రామస్తులు.
■ ఎమ్మెల్యేతో కలిసి భూ నిర్వాసితుల ర్యాలీ.





**ఆగస్టు 19 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన బి.ఎన్. తిమ్మాపురం గ్రామస్థులు బుధవారం రోజు సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్అండ్ఆర్ , భూసేకరణ కోసం రూ. 206 కోట్ల నిధులు విడుదల కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి గ్రామస్థులు ర్యాలీగా వెళ్లి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బస్వాపూర్ రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులు , నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో ఆర్అండ్ఆర్ , భూసేకరణకు అవసర మైన నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బి.ఎన్. తిమ్మాపురం గ్రామస్థుల సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రూ. 206 కోట్ల ఆర్అండ్ఆర్, భూ సేకరణ నిధులను విడుదల చేశారని తెలిపారు. అందుకు సీఎంకు భువనగిరి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బస్వాపూర్ ప్రాజెక్టు పూర్తయితే భువనగిరి , వలిగొండ , నకిరేకల్ , రామన్నపేట , తుంగతుర్తి ప్రాంతాల రైతులకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మూసీ మురుగు నీటిపై ఆధారపడకుండా గోదావరి జలాలతో రైతులు సాగు చేసుకునేలా బస్వాపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యమంత్రి హయాంలో బస్వాపూర్ రిజర్వాయర్ లో ఐదు టీఎంసీల నీటిని నింపి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కెనాల్ ద్వారా దిగువ ప్రాంతాలకు నీరు చేరేందుకు నేషనల్ హైవే వద్ద అవసరమైన పనులు చేపట్టామనిశ, బునాదిగాని , ధర్మారెడ్డి , పిల్లాయిపల్లి కాల్వల పనులను కూడా త్వరిత గతిన పూర్తి చేస్తామని తెలిపారు. బస్వాపూర్ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడంతో పాటు, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా , ఆత్మ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి , మున్సిపల్ వైస్ పోతంశెట్టి మంజుల , పిఎసిఎస్ చైర్మన్లు సతీష్ పవన్ , శ్యామ్ గౌడ్ , పట్టణ కౌన్సిలర్లు, భువనగిరి నియోజక వర్గంలోని పలు మండలాల అధ్యక్షులు , ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , బి.ఎన్. తిమ్మాపురం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నెలవారి నేర సమీక్ష నిర్వహించిన ములుగు ఎస్పీ

● సైబర్ నేరాలపై అవగాహన పెంచాలని ఆదేశం.






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి);**-ములుగు జిల్లా ఎస్పీ శ్రీ కేకన్ సుధీర్ రామ్నాథ్, ఐపిఎస్ 19.08.2026 న కాన్ఫరెన్స్ హాల్ లో నెలవారి నేర సమీక్ష నిర్వహించారు. విధుల్లో నిబద్ధత, పక్షపాతం లేకుండా బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశించారు. కోర్టు కేసుల్లో సాక్షులకు సమన్లు సకాలంలో అందించి, నేరస్తులకు శిక్ష పడేలా చూడాలన్నారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ లను ఎప్పటికప్పుడు మానిటర్ చేసి వివరాలు అప్డేట్ చేయాలని సూచించారు. నమోదైన కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. దొంగతనం, ఆర్థిక నేరాల్లో బాధితులకు పోగొట్టుకున్న సొమ్ము తిరిగి ఇప్పించేలా కృషి చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచాలని, సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళలపై నేరాలను వేగంగా పరిష్కరించాలని, ఆన్లైన్ బెట్టింగ్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ గారు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మనన్ భట్, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఐటీ కోర్ టీం పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- మ్యాపింగ్ కాని, అనామలీస్ గు ర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను ప్రారంభించాలి
- డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించాలి
- అర్హత కలిగిన ప్రతి ఓటరు హక్కును పరిరక్షించేందుకు అన్ని చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 19(ప్రజా వాణి )**సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఐ.డి.ఓ.సి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ,ఆగస్టు 17న విడుదలైన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్ని స్థాయిల్లో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించి, వారి నుంచి వచ్చే అభిప్రాయాలు, క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ జరగని ఓటర్ల వివరాలను పరిశీలించాలని, సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టి,సంబంధిత ఓటర్లకు తమ వివరణను అందించే అవకాశం కల్పించాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రతి దశను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నోటీసుల జారీ అనంతరం ఓటర్ల నుంచి అందే వివరణలు, సంబంధిత పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ,మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ గుర్తించిన వారికి నోటీసులు జారీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అందే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా జిల్లాలో అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు హక్కును పరిరక్షించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్,ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ కుమార్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం బ్లాక్ మార్కెటింగ్‌పై పీడీ యాక్ట్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్న ఎన్టీఆర్ జిల్లా వీరులపాడుకు చెందిన కాజా రామారావు అలియాస్ జయంతి రామారావుపై ఖమ్మం పోలీసులు పీడీ యాక్ట్ అమలు చేశారు. 2024, 2026 సంవత్సరాల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నమోదైన మొత్తం 7 కేసుల నేపథ్యంలో చర్యలు తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడేవారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# బోడుప్పల్ బోనాల ఉత్సవాలకు మంత్రులను ఆహ్వానించిన

- బోడుప్పల్ కాంగ్రెస్ నేతలు





**మేడిపల్లి ఆగస్టు 19( మన ప్రజావాణి)**బోడుప్పల్ లో ఈ నెల 23వ తేదీన ఘనంగా నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బుధవారం వారి నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిసి బోనాల ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొగుల దిలీప్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,బుక్యా సుమన్,చీరాల నర్సింహ్మా, సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్,దానగళ్ల యాదగిరి,జక్క రాములు,చంటి శ్రీనివాస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం పోరాటాల సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలపరచండి





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఆర్టీసీలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలు 38 వేలమంది ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తు ను నిర్ణయించడానికని అందువల్ల కార్మిక సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ ఆర్టీసీ సంస్థ రక్షణే ధ్యేయంగా ఐక్య పోరాటాల సారథిగా ఉన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ పెడరేషన్ ను ఆర్టీసీ కార్మికులందరూ బలపరచాలని భారత కార్మిక సంఘాల కేంద్రం(సిఐటియు) అఖిలభారత కోశాధికారి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ఖమ్మం లోని మంచికంటి హాల్లో రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షతన ఏర్పాటైన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో సాయిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. సమావేశంలో ముందుగా వీరాంజనేయులు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబు ప్రసంగిస్తూ 2019లో ఆనాటి ప్రభుత్వం కార్మిక సంఘాల పై ఆంక్షలు విధిస్తే ఆర్టీసీ లోని కార్మిక సంఘాలన్నీ మౌనం దాల్చాయని కేవలం ఎస్ డబ్ల్యూఎఫ్ మాత్రమే తన శక్తి మేరకు కార్మిక సమస్యలపై స్పందించి పోరాడిందన్నారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ సుదీర్ఘకాల పోరాటాల వల్లనే 2026 లో సమ్మె జరిగిందన్నారు. త్వరలో జరగనున్న గుర్తింపు ఎన్నికల్లో కార్మికుల వైపు నిలిచే కార్మిక సంఘం కావాలా? ప్రభుత్వానికి,యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే సంఘాలు కావాలా కార్మికులు ఆలోచన చేయాలన్నారు. ఆర్టీసీలో కార్మికులు రిటైర్ అయ్యి ఏళ్ళు గడుస్తున్నా వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆర్టీసీకి నష్టాలు వస్తున్నాయి అంటే అది ప్రభుత్వ విధానాల మూలంగానే అన్నారు. పెరుగుతున్న డీజిల్ రేట్లు బస్సు విడిభాగాల రేట్లు ప్రభుత్వాల విధానాల ఫలితమేనని కానీ నష్టాల పేరుతో కార్మికులపై పనిభారాలు పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే పెంచిన పనిభారాలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా ఖమ్మం పాత బస్ స్టేషన్ నుండి బస్ డిపో మీదుగా మంచికంటి హాల్ వరకు ఆర్టీసీ కార్మిక ప్రదర్శన జరిగింది. బ్రెడ్ విన్నర్స్ స్కీం లో నియామకం పొందిన వారందరినీ వారి అపాయింట్మెంట్ డేట్ నుండి రెగ్యులర్ చేయాలని,ఈడీల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని, 80% పెంచిన అలవెన్స్ ల పెంపుదలకు సర్కులర్ విడుదల చేయాలని,జూనియర్ అసిస్టెంట్ టెస్ట్ పాస్ అయిన వారందరికీ పోస్టింగులు ఇవ్వాలని,కార్మిక ఐక్యత వర్ధిల్లాలని,ఐక్య పోరాటాల వర్ధిల్లాలని ప్రదర్శనలో కార్మికులు నినదించారు. ప్రదర్శన అగ్రభాగంలో సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,విఎస్ రావు,డిప్యూటీ జనరల్ సెక్రటరీ లింగమూర్తి,సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వర్లు, తుమ్మ విష్ణువర్ధన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు వేము జాకబ్ ఖమ్మం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ ఆర్టీసీ శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ జె.పద్మావతి ఏఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ చిన్న నాగారం గ్రామ కమిటీ ఎన్నిక..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండలంలోని చిన్ననాగారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని బుధవారం మండల ఇన్చార్జి చెడుపాక యాకన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా జల్లె హరీష్,అధికార ప్రతినిధి తూల్ల దినేష్,ప్రధాన కార్యదర్శి చెడుపాక రాజు, చెడుపాక కమలహాసన్,ఉపాధ్యక్షులు చెడుపాక సాయికుమార్,గద్దల ముఖేష్,మునిగంటి సాయికుమార్ లను ఎంపిక చేశారు. కోశాధికారిగా మంకాళి పవన్ కుమార్,కార్యదర్శులు చెడడుపాక బాబు,జల్లే కుమారస్వామి,చెడుపాక సాయికిరణ్,మూరగుండ్ల హరీష్,సహాయ కార్యదర్శులు చెడుపాక అరుణ్,తూళ్ళ బన్ని,జల్లె అన్వేష్,చెడుపాక రాకేష్,తూళ్ల గణేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ అందరి సహకారంతో రిజర్వేషన్ తో పాటు,మాదిగల హక్కులు,సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చెడుపాక సురేష్,సీనియర్ నాయకులు చెడుపాక వెంకన్న,చెడుపాక యాకూబు,చెడుపాక వెంకన్న, మునిగంటి యాకయ్య,చెడుపాక రమేష్,విహెచ్పిఎస్ జిల్లానేత చెడుపాక లక్ష్మణ్,గడ్డం సుధాకర్,చెడుపాక సురేష్,గడ్డం వినోద్ లతోపాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాంకేతిక విద్యను ప్రైవేటీకరించే చర్యలను నిలిపివేయాలి

- పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు
- విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండించాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 19(ప్రజా వాణి )**ప్రభుత్వ సాంకేతిక విద్యను ప్రైవేటీకరించే విధానాలను నిరసిస్తూ, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం, లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పిడిఎస్ యు జిల్లా కమిటీ పేర్కొంది. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్రభుత్వ సాంకేతిక విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రైవేటీకరణ వైపు అడుగులు వేయడం దుర్మార్గమని అన్నారు. జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి మధు మాట్లాడుతూ,పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసి, విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు తమ న్యాయమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా నిరసన చేపడుతుంటే, వారిపై పోలీసులను ప్రయోగించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. విద్యార్థులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సాంకేతిక విద్యను ప్రైవేటీకరించే నిర్ణయాలను ఉపసంహరించుకునే వరకు విద్యార్థి లోకం ఐక్యంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్యవాదులు ఈ పోరాటానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూనావత్ సుస్మంత్,జిల్లా నాయకులు దిలీప్,సంజయ్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం లో చేయూత పెన్షన్లపై సమీక్ష...

- వార్డు అదిధకారులకు దిశ నిర్దేశం చేసిన కమీషనర్.



**ఆగస్టు 19 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం రోజు చేయూత ఫించన్ల అమలుపై వార్డు అధికారులతో మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించ బడింది. ఈ సమావేశంలో కమిషనర్ సమీక్షిస్తూ వార్డు అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఒక్క అర్హుడు కూడా మిగిలి పోకుండా , ప్రతి దరఖాస్తు దారుని కవర్ చేసేలా వార్డుల వారీగా డ్రైవ్ నిర్వహించాలి , కొత్త దరఖాస్తుల స్వీకరించాలి , అర్హత ఉన్న వారందరికీ చేయూత ఫించన్ మంజూరు నిమిత్త ప్రక్రియ పూర్తి చేయాలి , ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల జాబితా ను మరోసారి క్షేత్రస్థాయి లో పూర్తి పారదర్శకతతో వెరిఫై చేయాలి , ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు లను పరిష్కరించాలి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేయూత ఫించన్ లో ఒక్క అర్హుడు కూడా మిగిలిపోకూడదని, ఈ బాధ్యత పూర్తిగా వార్డు అధికారులదే అని కమీషనర్ స్పష్టం చేశారు.

# గుంతలమయంగా మేడ్చల్ రోడ్లు.. అధికారుల దృష్టికి సమస్య



ఇప్పటికే ఉన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

**మేడ్చల్ ఆగస్టు 19 (ప్రజా వాణి)** మేడ్చల్ 297 డివిజన్ పరిధిలో రోడ్ల దుస్థితి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షానికే రోడ్లపై గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకుడు రామన్నగారి మణికంఠ గౌడ్ స్పందించి కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ కమిషనర్‌ను వెంటబెట్టుకుని డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన మణికంఠ గౌడ్.. దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని స్వయంగా చూపించారు. రోడ్లు పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారాయని, వర్షం వచ్చిన ప్రతిసారీ గుంతల్లో నీరు చేరడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వివరించారు. రోడ్లు లేని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని, ముఖ్యంగా మేడ్చల్ పెద్ద చెరువు కట్టపై ఉన్న రహదారితో పాటు నిత్యం రద్దీగా ఉండే చెక్‌పోస్ట్ రోడ్డును కూడా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ స్పందిస్తూ.. మేడ్చల్ డివిజన్‌లో రోడ్ల పరిస్థితిని స్వయంగా గమనించామని తెలిపారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల సమస్యను త్వరగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుదాంష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సన్మానం



**బీర్కూర్:** ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా బీర్కూర్ మండలంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ కొప్పుల గంగాధర్‌తో పాటు ఫోటోగ్రాఫర్లు నగేష్ యాదవ్, సతీష్‌లను బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి ఫోటోగ్రాఫర్లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ మేకల విఠల్ సర్, లయన్ సభ్యులు మేరు భరత్, సతీష్ యాదవ్, పరచు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకుసాపూర్‌కు బాల్యవివాహ రహిత గ్రామంగా గుర్తింపు

● రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలి బాల్యవివాహ రహిత గ్రామంగా అంకుసాపూర్



**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 19** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం జిల్లాలో తొలి బాల్యవివాహ రహిత గ్రామంగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ సర్టిఫికెట్‌ను అందజేశారు.గ్రామంలో బాల్యవివాహాలు జరగలేదని అధికారులు గుర్తించారు. 18 ఏళ్లలోపు బాలికల్లో జీరో ప్రెగ్నెన్సీ రేటు నమోదైనట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో జీరో డ్రాప్‌అవుట్స్‌గా గుర్తింపు లభించిందన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలపై గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు.తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని బాల్యవివాహ రహిత గ్రామంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.బాల్యవివాహాల నిర్మూలనలో అంకుసాపూర్ గ్రామం ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన అన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక నియోజకవర్గంలోని రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ వాళ్ళ అమ్మమ్మ చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే గౌరవనీయులు కొత్త ప్రభాకర్ రెడ్డి. వారితో పాటు రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ యాదగిరి,దుబ్బాక జడ్పీటీసీ రవీందర్ రెడ్డి,ఎంపీపీ కొత్త కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి,తొగుట మండల పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి,సర్పంచ్ రాజు,మంతూర్ సర్పంచ్ పర్వేజుమాజీ,ఎంపీటీసీ రాజుగౌడ్,మాజీ సర్పంచ్ నర్సింలు,శాదుల్ల, ఉప సర్పంచ్ రాజు,నాయకులు లక్ష్మారెడ్డి,నందు,పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణ కు ప్రత్యేక చర్యలు...

● కోతులను పట్టి..అటవీ ప్రాంతంలో వదలండి.



**ఆగస్టు 19 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**భువనగిరి పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో కోతులను పట్టే కార్యక్రమం బుధవారం రోజు మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి , కమిషనర్ చంద్ర ప్రకాశ్ రెడ్డి పర్యవేక్షణలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్- కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని కోతుల బెడద ఎక్కువగా ఉందని ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగింది. ఇట్టి కోతులను సురక్షితం గా పట్టి , అటవీ ప్రాంతంలోకి తరలించే చర్యలు చేపట్టారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్య క్రమంలో కమిషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి , శానిటరి ఇన్స్పెక్టర్లు , మున్సిపల్ సిబ్బంది , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిదర్శనం.. ఫోన్ తిరిగి అందజేసిన ఆటో డ్రైవర్



**హసన్‌పర్తి:** ఆటోలో ప్రయాణించిన ఏఎన్ఎం సిస్టర్స్ తమ సెల్‌ఫోన్‌ను ఆటోలోనే మర్చిపోయి వెళ్లిపోయారు. ఫోన్‌ను గుర్తించిన భీమారం ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ కటుకూరి సోను నిజాయితీగా వ్యవహరించి, సెల్‌ఫోన్‌ను భద్రంగా ఉంచారు.అనంతరం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో సీఐ మహేందర్ చేతుల మీదుగా ఏఎన్ఎం సిస్టర్స్‌కు సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేశారు. కటుకూరి సోను చూపిన నిజాయితీ, మానవత్వాన్ని అభినందిస్తూ హసన్‌పర్తి మన తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఆటో యూనియన్ అధ్యక్షులు తాళ్ల మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మన తెలంగాణ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నేటి రోజుల్లో ఇతరుల వస్తువులపై ఆశపడకుండా, బాధ్యతగా వ్యవహరించి సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేసిన కటుకూరి సోను నిజాయితీ అభినందనీయమన్నారు.సోను చేసిన మంచి పనిని పలువురు ప్రశంసిస్తూ.. ఆటో డ్రైవర్లలో మానవత్వానికి ఇది చక్కటి ఉదాహరణ అని కొనియాడారు

# మంథని రోడ్ల అభివృద్ధికి రూ.800 కోట్లు





**మంథని నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 19 ప్రజావాణి:**మంథని నియోజకవర్గంలో చేపట్టిన రూ.800 కోట్ల రహదారి అభివృద్ధి పనులను 18 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ప్రతి 15 రోజులకు పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. కమాన్‌పూర్--మంథని నాలుగు లేన్ల రహదారికి రూ.200 కోట్లు మంజూరు చేయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తీసుకుంటామని చెప్పారు. గంగాపురిలో రూ.20 కోట్లతో ఎన్ ఎ సి (న్యాక్) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను 8 నెలల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

# ఉబ్బపల్లి నాగరాజు నల్గొండ జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియామకం

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 19** మిర్యాలగూడ భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఉబ్బపల్లి నాగరాజు నియమితులయ్యారు. పార్టీ కోసం బాల్యం నుంచే స్వయంసేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, అనంతరం బీజేవైఎం, ఎస్సీ మోర్చా విభాగాల్లో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన ఆయన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించారు.ఉబ్బపల్లి నాగరాజు బాల్యం నుంచే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యంతో ముందుకు సాగారు. స్వయంసేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకమై, యువతను పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించడంలో తనవంతు పాత్ర పోషించారు. అనంతరం బీజేవైఎంలో వివిధ బాధ్యతలు చేపట్టి యువత సమస్యలపై, పార్టీ కార్యక్రమాల విస్తరణపై పనిచేశారు.అదేవిధంగా బీజేపీ ఎస్సీ మోర్చాలో కూడా వివిధ పదవుల్లో పనిచేస్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం, వారి హక్కులు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కృషి చేశారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన నేపథ్యంలో ప్రస్తుతం నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఉబ్బపల్లి నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్సీ మోర్చా



ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ, మిర్యాలగూడ అసెంబ్లీ ఇన్‌చార్జ్ సాధినేని శ్రీనివాస్, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తనకు అప్పగించిన కొత్త బాధ్యతను పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, పూర్తి అంకితభావంతో నిర్వహిస్తానని నాగరాజు తెలిపారు. నల్గొండ జిల్లాలో ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు, ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఉబ్బపల్లి నాగరాజు నియామకం పట్ల మిర్యాలగూడ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గాంధీనగర్ నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసి జిల్లా స్థాయి బాధ్యతలను అందుకోవడం మిర్యాలగూడ పట్టణ బీజేపీ శ్రేణులకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.
"పార్టీ అప్పగించిన బాధ్యతే లక్ష్యం -- ప్రజాసేవే ప్రాధాన్యం" అనే సంకల్పంతో నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు ఉబ్బపల్లి నాగరాజు సిద్ధమయ్యారు.

# కేసముద్రం 'రైతు వేదిక' సాక్షిగా ఎమ్మెల్యే సీరియస్ వార్నింగ్: 'బాధ్యత మరచిపోతే ఇంటికే..!'

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు: డాక్టర్ భూక్య మురళీ నాయక్ గర్జన.
- ముంచుకొస్తున్న 'సూపర్ ఎల్నినో' ముప్పు.. 'వరి' వద్దు, 'ఆరుతడి' పంటలతోనే రైతుకు రక్ష!
- చీకట్లో గ్రామాలు.. సర్పంచుల ఆవేదనపై స్పందించిన ఎమ్మెల్యే.. విద్యుత్ శాఖపై ఫైర్!
- అర్హులైన 'గుడిసె' వాసులకే ఇందిరమ్మ ఇళ్లు.. బాధితులకు కొత్త పింఛన్ల కొండంత భరోసా!






**లికేసముద్రం, ఆగస్టు 19,ప్రజావాణి.**ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని వహించినా, ప్రభుత్వ ఆశయాలకు గండి కొట్టినా ఎంతటి వారైనా సరే సహించేది లేదని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ అధికారులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు.కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన మండల సమన్వయ, సుదీర్ఘ సమీక్షా సమావేశం రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ రేపింది. ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న గ్రౌండ్ లెవెల్ సమస్యలు, అధికారుల అలసత్వంపై సమావేశంలో వాడీవేడీ చర్చ నడిచింది.

**కరెంటు కోతలపై 'సర్పంచుల' తిరుగుబాటు.. విద్యుత్ శాఖకు అల్టిమేటం!**

గ్రామాల్లో కరెంట్ కోతలు విపరీతంగా పెరిగిపోయాయని, వీధి దీపాలు వెలగక ప్రజలు అంధకారంలో మగ్గుతున్నా విద్యుత్ అధికారులు మొద్దునిద్ర వీడడం లేదని పలు గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యే ముందే తమ ఆవేదనను, ఆగ్రహాన్ని వెళ్లగక్కారు.సర్పంచుల ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్.. విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడకపోతే కఠినమైన శాఖాపరమైన చర్యలు ఉంటాయని సభ ముఖంగానే స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

**సంక్షోభంలో సాగు.. 'సూపర్ ఎల్నినో' ముప్పుపై రైతాంగం రూట్ మార్చాలి!**

వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితుల వల్ల రానున్న 'సూపర్ ఎల్నినో' ముప్పుపై రైతాంగం తక్షణమే అప్రమత్తం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

**ఎండిపోతున్న ఎస్సారెస్పీ:**

వర్షాలు లేక ఎస్సారెస్పీ కాలువలు ఎండిపోతున్న తరుణంలో, ఎక్కువ నీటి వినియోగం అయ్యే వరి పంటల జోలికి వెళ్లి రైతులు నష్టపోవద్దని సూచించారు.

**ఆరుతడి పంటలే శరణ్యం:**

తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో పండే ఆరుతడి పంటల వైపే రైతులు మొగ్గు చూపేలా అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

**యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు:**

ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కేటాయించిన ప్రత్యేక నిధులతో కాలువల మరమ్మత్తు పనులను సర్పంచులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్లలో 'రాజకీయ జోక్యం' వద్దు.. గుడిసె వాసులకే ఫస్ట్ ప్రయారిటీ!**

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి పక్షపాతానికి తావులేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నిజమైన పేదరికం ఉన్న, గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని రాజకీయ గాంభీర్యంతో ప్రకటించారు. అర్హుల హక్కులను కాలరాసే ప్రయత్నం ఎవరు చేసినా ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు.

**కిడ్నీ, బోదకాలు బాధితులకు 'మురళీ నాయక్' కొండంత అండ!**

సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న రోగులకు తామున్నామనే నమ్మకాన్ని ఎమ్మెల్యే కల్పించారు. బోదకాలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులతో పాటు, నిరంతరం రక్తం మార్చాల్సిన (థలసేమియా) దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్న చిన్న పిల్లలందరికీ త్వరలోనే కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మానవీయ కోణంలో ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం బాధితుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపనుంది.ఈ పర్యటనను, సమీక్షా సమావేశాలను గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజలు, సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పిడి మధుసూదన్,ఎంపీ ఓ హరీష్,ఎమ్మార్వో వివేక్,ఏవో బి.వెంకన్న, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గశీట సంజీవరెడ్డి,ఆర్ టీ ఏ నెంబర్ రావుల మురళి, పిఏసిఎస్ వైస్ చైర్మన్లు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు మండల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహుజనుల ఐక్యతే అభివృద్ధికి మార్గం

● బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు




**సిద్దిపేట,ఆగస్టు 19 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మైస చంద్రన్న కన్వెన్షన్ హాల్‌లో దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ వేల్పుల శంకర్ (మాదిగ), హుస్నాబాద్ నియమితులయ్యారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కులాలు వేరైనా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలు అనేకం ఒకటేనన్నారు. అభివృద్ధి, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సమాన అవకాశాల కోసం అన్ని వర్గాలు ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రిజర్వ్‌డ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లోనూ అర్హత కలిగిన బీసీ అభ్యర్థులు ధైర్యంగా పోటీ చేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేయడం ప్రతి అర్హత కలిగిన పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అన్నారు.కులాల పేరుతో పరస్పరం విభజించుకోకుండా బహుజనుల సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని అన్నారు."కులాలు వేరైనా.. సమస్యలపై పోరాటం ఒకటే. ఐక్యతతో అడుగు.. అభివృద్ధి వైపు నడుగు" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా తెల్గేరు శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి రాజా గౌడ్ (సిద్దిపేట), వేల్పుల శంకర్ మాదిగ (హుస్నాబాద్), బోదసు మల్లేశం వడ్డెర (సిద్దిపేట), ఏగ్గడి శేఖర్ మాల (చేగుంట) నియమితులయ్యారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాచవరం మహేందర్ మున్నూరు కాపుతో పాటు మామిల్లా నాగులు, గెళ్ళ శేఖర్ యాదవ్, దేవసాని దయానంద్‌లను నియమించారు. ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నిమ్మ అశోక్, మండోజు దుర్గాచారి, ఆటో కృష్ణలను,జిల్లా ప్రచార కార్యదర్శి గా కాముని నాగేష్ను, సహాయ ప్రచార కార్యదర్శులుగా ప్రవీణ్ మాదిగ, రావుల గణేష్లను నియమించారు.జిల్లా కోశాధికారిగా సుల్తాన్ రాజు, సహాయ కోశాధికారిగా జిల్లాల సంతోష్ గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శిగా గాజుల సల్మాన్ రాజ్, జిల్లా మీడియా అండ్ ప్రెస్ కార్యదర్శులుగా వనం అశోక్, ప్రభు రాజ్ గంగపుత్ర, పరక రవిలను నియమించారు.జిల్లా కార్యవర్గ సభ్యులుగా శివరాత్రి శ్రీనివాస్ వద్దెర, గోపి నరేష్ మాల, అన్నబోయిన మల్లేశం గౌడ్, చిర్ర తిరుపతి, గెల్లి రాశేఖర్ యాదవ్, ఎకలదేవి కనకరాజు, నమూడ్ల శ్రీకాంత్, దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్, సయ్యద్ సిద్దిక్, రాచూరి మల్లేశం, సోదరబోయిన శ్రీనివాస్, గొల్ల రాజేష్ తదితరులను నియమించారు.

## రహదారులపై తిష్టవేస్తున్న పశువులు: రాత్రి వేళ ప్రాణాంతకంగా మారిన ప్రయాణం!

- చీకట్లో కనిపించక ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు.. పట్టించుకోని గ్రామ పంచాయతీ



**వెంకటాపురం-నూగూరు, ఆగస్టు 19, ప్రజావాణి:** మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు, కూడళ్లలో రాత్రి వేళల్లో పశువులు యథేచ్ఛగా నడిరోడ్డుపైనే తిష్టవేస్తుండటంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో వీధి దీపాలు సరిగా వెలగకపోవడం, రోడ్డు మధ్యలో పశువులు పడుకోవడంతో ఎదురుగా వచ్చే వాహనదారులకు అవి కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేగంగా వచ్చే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు హఠాత్తుగా అడ్డువచ్చే పశువులను తప్పించబోయి కిందపడి తీవ్ర గాయాలపాలవుతున్నారని, అత్యవసర పనులపై ప్రయాణించే వారు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ పాలకవర్గం, స్థానిక అధికారులు స్పందించి రహదారులపై పశువులను వదిలేస్తున్న యజమానులను గుర్తించి తగిన హెచ్చరికలు జారీ చేయాలని, అవసరమైతే జరిమానాలు విధించాలని ప్రజాసంఘాల నాయకులు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న చిగురుమామిడి సర్పంచ్



**చిగురుమామిడి (మన ప్రజావాణి ప్రతినిధి):** చిగురుమామిడి మండల సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోగా, మంత్రి ఆయనను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆకవరం భవాని శివప్రసాద్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికీ అందేలా చూస్తానని స్పష్టం చేశారు. సర్పంచ్ చేరికతో చిగురుమామిడి మండలంలో పార్టీ మరింత బలోపేతమైందని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, మండల అధ్యక్షులు అందే సురేష్, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మర్కా రాజ్ కుమార్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, జిల్లాల రమేష్, బోయిన వేణుగోపాల్, బుర్ర శ్రీనివాస్, పోటు మల్లారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, పోలు శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## క్లిక్ రాజ్యం.. ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం!





**చెన్నారావుపేట ఆగస్టు 19 ప్రజావాణి** మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఫోటోగ్రాఫర్లు బుధవారం పండుగలా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండ కార్తీక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ చంద్రశేఖర్‌ను మెమొంటోతో ఘనంగా సన్మానించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రేమ్ నాయక్, యాకులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పుట్టరాజు, తడక రాజు, నరసింహ రాములు, దొంతి సంతోష్, దొంతి సతీష్, అమ్మ రాజు ఇస్లావత్ గోపి, రామగిరి లక్ష్మణ్,అంబాల బిక్షపతి, పోలురాజు, అన్న రాజు, గుడివాడ రాజు, చింతకింది అజేందర్, అనుమండ్ల రమేష్, ఎగ్గడి రాజు,జన్ను దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మున్సిపల్ వైస్ చైర్మన్ జావీద్







**జమ్మికుంట ఆగస్టు 19 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని డి ఎం ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట ఫోటోగ్రాఫర్స్ కి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక్క ఫోటో వెయ్యి జ్ఞాపకాలను,ఎన్నో భావోద్వేగాలను మన కళ్లముందు నిలుపుతుంది కాలం గడిచినా మధుర జ్ఞాపకాలను పదిలంగా భద్రపరిచే అద్భుతమైన కళే ఫోటోగ్రఫీ ప్రపంచాన్ని కొత్త కోణంలో చూపించేది ఫోటోగ్రాఫర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ఎస్సైఫోటోగ్రాఫర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్ జమ్మికుంట అధ్యక్షులు ముస్తఫా,శివకుమార్ నాగరాజు,అనిల్ కుమార్,బిట్ల తిరుపతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండ దండలతో అక్రమ వసూలు దందా...?

- కబ్జా చెరలో చిన్నమండవ మున్నేరు లంక భూములు....?
- సర్వేకు అధికార పార్టీ ఒత్తిళ్లే కారణమా...!
- డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో మైనింగ్ దందా








**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్నమండవ గ్రామం మున్నేటి పరిధిలోని పట్టా పాస్ బుక్ ల పేరుతో అక్రమ వసూలు పాల్పడుతున్నారు ప్రభుత్వ అనుమతితో నడిచే ఇసుక కూపన్ ట్రాకర్స్ ఓనర్స్ దగ్గర నుంచి 500 నుంచి 1000 సిన్ రేజి పేరుతో రోజుకు ఐదు నుంచి పది లక్షల పైగా వసూలు చేస్తున్నారు.. ప్రభుత్వం నిబంధన ప్రకారం తన పొలంలో ఇసుక మెట్టలు వేస్తే జిల్లా మైనింగ్ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలనే నిబంధనలు ఉన్నప్పటికీఅలా ప్రభుత్వం అనుమతి తీసుకోకుండా పాసుబుక్కులు పేరుతో ఇష్టానుసారంగా అక్రమ వసూల్ పాల్పడుతున్నారు. ప్రభుత్వ అనుమతి తీసుకుంటే ప్రతి మెట్రిక్ టన్నుకు చొప్పున పట్టా పాస్ పొలంలో ఇసుక ఉంటే రైతుకు ఆదాయం వస్తుంది. ఇసుక తొలగింపు ద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది, ప్రభుత్వ ఖజానా పెరగడానికి కూడా అవకాశం ఉంటుంది. అప్పుడు చట్టబద్ధమైన ఇసుక సరఫరా జరుగుతుంది ప్రభుత్వ ప్రైవేటు నిర్మాణాలకు ఇసుక సులువుగా లభ్యం అవుతుంది ఇసుక అక్రమ తవ్వకాలని నిరోధించవచ్చు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా గ్రామంలోని ఒక బడా నాయకుడు ఆధ్వర్యంలోనే మైనింగ్ ఇసుక మాఫియా రోజుకు 5లక్షలు నుంచి 10లక్షలు జరుగుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. అతన్ని అక్రమ వసూలు చేస్తున్నావని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడానికి కూడా వెనకడుగులేదని, వారిపై బెదిరింపులకు గురి చేస్తున్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. గతంలో అక్రమ వసూలు పేపర్లో వచ్చిన వరుస కథనాలపై డిప్యూటీ సీఎం మండల అధికారులపై బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే, లంక ఆధిపతులపై కేసులు కూడా నమోదు జరిగింది. గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సర్వే చేయాల్సి ఉండగా వర్ష ప్రభావం వలన సర్వే చేయలేదని, సర్వే చేయకపోవడం వలన ఇదే అదునగా భావించి అక్రమ వసూలు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది మరువకముందే మళ్లీ వసుల దందా మొదలయ్యిందనీ సమాచారం. ఈ అక్రమ వసూలు అధికారులకు తెలిసే జరుగుతుందా లేదనేది ప్రశ్నార్ధకంగా మారింది.. ఈ అక్రమ వసులు చేసే వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో భవిష్యత్తులో తేలనున్నది.

మరికొన్ని సమగ్ర వివరాలతో... రేపటి కథనం 2లో... వేచి చూడండి...!

## పంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు పెంచాలి

- ముల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలనీ.
- బిసీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.



**నర్సాపూర్.ఆగస్టు 19 ప్రజావాణి** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటీయు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం నర్సాపూర్ ఎంపీడీఓ మాలతి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులు గ్రామాలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా విద్యుత్తు తదితర పనులలో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని మారిన ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల 800 పైన కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయారని గుర్తుచేసారు. గత ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన ఈ విధానవల్ల నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల కార్మికులందరికీ తీవ్రంగా నష్టం జరుగుతుందని గుర్తుచేసారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండో పి అర్ సి పరిధిలోకి కార్మికులకు తీసుకోవాలని, కనీస వేతనాల 26000 అమలు చేయాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. కనీస సౌకర్యాలు మరియు దహన సంస్కారాలకు 30,000 చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సమస్యలుపరిష్కరించాలని అన్నారు. రమేష్, నర్సింలు, వీరేశం, భిక్షపతి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో పెద్ది విగ్రహ రాజకీయం ప్రకంపనలు!

- పెద్ది విగ్రహం అక్రమ తొలగింపు పై తిరగబడ్డ చెన్నారావుపేట.
- రగిలిన గ్రామాలు.. సంపూర్ణ బంద్ తో హోరెత్తిన మండల కేంద్రం
- కాంగ్రెస్ దౌర్జన్యం పై తిరగబడ్డ జక్కా అశోక్.. రణరంగమైన హై స్కూల్ సెంటర్!







**చెన్నారావుపేట ఆగస్టు 19 ప్రజావాణి** పెద్ది విగ్రహాన్ని తొలగించొచ్చు.. ప్రజల గుండెలో ఉన్న ఆయన జ్ఞాపకాలను చెర్పివేయగలరా.. బంద్ సందర్భంగా చెన్నారావుపేటలో వినిపించిన ప్రధాన నినాదం! నర్సంపేట మెడికల్ కాలేజ్ వద్ద మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి అక్రమంగా తొలగించిన ఉదంతం మండలంలో తీవ్ర ఆగ్రహజ్వాలలు రగిల్చింది. మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ ఇచ్చిన బంద్ పిలుపుతో బుధవారం మండలం పూర్తిగా స్తంభించిపోయింది. విగ్రహాన్ని తొలగించిన ప్రదేశంలోనే తిరిగి ప్రతిష్టించే వరకు విశ్రమించేది లేదని జక్కా అశోక్ స్పష్టం చేశారు.

**స్వచ్ఛందంగా మూతపడ్డ వ్యాపారాలు..జనాల మద్దతు!**

ప్రజా నాయకుడికి జరిగిన అవమానాన్ని నిరసిస్తూ వ్యాపారులు వర్తకులు ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలు,స్వచ్ఛందంగా మూసివేసి బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహించడం భారీ నిరసన ర్యాలీతో చెన్నారావుపేట మండల కేంద్రం మార్మోగింది. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి జక్కా అశోక్ పాలాభిషేకం చేశారు.

**దొంగల ప్రభుత్వం.. ఓర్వలేకే ఈ కుట్ర: జక్కా అశోక్ నిప్పులు!**

ఈ సందర్భంగా జక్కా అశోక్ కాంగ్రెస్ ప్రభుత్వం పై, స్థానిక ఎమ్మెల్యే పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అభివృద్ధిపై అసూయ..నర్సంపేటకు మెడికల్ కాలేజ్ తెచ్చిన ఘనత పెద్దిది. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నిలిపిన పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానం ప్రజల గుండెల్లో చెరగనిది. ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేక తమ ఉనికి ఎక్కడ గాలిలో కలిసి పోతుందోననే భయంతోనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పెద్ది విగ్రహాన్ని ఆనవాళు లేకుండా చేశారని విమర్శించారు.

**పోలీసుల వెనుక దాక్కుంటున్న ఎమ్మెల్యే.**

ప్రశ్నిస్తే పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారు అధికారంలోకి వచ్చాక డివిజన్ కు సాధించిందేమిటో చెప్పే ధైర్యం ఎమ్మెల్యేకు ఉందా? అని ప్రశ్నించారు. దొంగల దోపిడీ పాలన చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. పాపం ఊరికే పోదు ఈ అవమానం కర్మ రూపంలో వెంటాడుతుంది అని హెచ్చరించారు.

**హై స్కూల్ సెంటర్ వద్ద ఉద్రికత.. అరెస్టులు!**

ర్యాలీగా చెన్నారావుపేట హైస్కూల్ వద్దకు చేరుకొని బంద్ కు సహకరించాలని కోరుతున్న సమయానికి నెక్కొండ సిఐ చెన్నారావుపేట ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు భారీగా మోహరించారు జక్క అశోక్ తో పాటు పలువురు సర్పంచులను,నాయకులను, కార్యకర్తలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు విగ్రహాన్ని అదే స్థానంలో తిరిగి ప్రతిష్టించే వరకు ఈ ఉద్యమం ఆగదని జక్క అశోక్ హెచ్చరించారు.

## నిరుపేద విద్యార్థులకు చేయూతనందించిన పే బ్యాక్ టు సొసైటీ ని అలవర్చుకోవాలి

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్
- పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ అంకూస్ ఉపాధ్యాయ బృందం

**జమ్మికుంట ఆగస్టు 19 (ప్రజావాణి)** జమ్మికుంటపట్టణంలోనికొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్లో చదువుతున్న నిరుపేద ముగ్గురు విద్యార్థులకు పదివేల రూపాయల విలువైన పుస్తకాలను బుధవారం దాతల సహకారంతో కొనిచ్చి ఉదారతను చాటుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ఈ సందర్భంగా పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ మీరు కూడా భవిష్యత్తులో మంచి చదువు చదివి సమాజానికి సేవ చేస్తూ సహకరించాలని మీరంతా డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాలతో నడుచుకోవాలని పే బ్యాక్ టు సొసైటీ అలవర్చుకొని ప్రజలకు సేవ చేయాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు అలాగే రానున్న దసరా కానుకగా పిల్లలందరికీ ఆట వస్తువులు కొనిస్తానని హామీ ఇచ్చారు. వీరితోపాటు బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య పాఠశాలకు 1016 రూపాయలు వితరణ చేశారు. ఈ సందర్భంగా పిల్లల్ని ఉద్దేశించి మొగిలయ్య మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో పెరిగి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ అంకూస్ ఉపాధ్యాయ బృందం కలిసి డాక్టర్ అంబాల ప్రభాకర్ ను సన్మానించారు



# ఫోటో కేవలం చిత్రం కాదు కాలానికి ప్రతిబింబం..

- ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం వెంకట రమణ
- నెల్లికుదురులో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**ప్రజావాణి,నెల్లికుదురు:**ఫోటో కేవలం చిత్రమే కాదు అది ఒక కాలానికి ప్రతిబింబమని ఫోట,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం మండల అధ్యక్షులు కడారి వెంకట రమణ అన్నారు. మండల కేంద్రం నెల్లికుదురు లోఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాకస్ మండే డాగ్యూర్ జ్ఞాపకార్థంగాప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగానిర్వహించి,జెండాఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది సామాన్య ప్రజల జీవితంలో భాగమైపోయిందన్నారు. కాలాన్ని ఆపివేసే కల ఫోటోగ్రఫీ అని దీనిని ఇష్టపడని వ్యక్తి లేదంటే అసిస్ అతిశయోక్తి కాదన్నారు.నేటి ప్రస్తుత పరిస్థితులలో పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానాన్నిసామాజిక మాధ్యమాల సహాయంతోఫోటోగ్రాఫర్లకు పని తగ్గిందని,వస్తున్న కొద్దిగొప్ప అవకాశాలను కొంతమంది ఆశావహులు సద్వినియోగం చేసుకోకుండానిర్ణీతధరకు తగ్గించి, యూనియన్ సభ్యులలోఒకరికొకరు పోటాపోటీగా నిలుస్తూఒకరి అవకాశాన్ని మరొకరు తీసుకునేలా ఉండకూడదని సూచించారు.ఫోటో వీడియో గ్రాఫర్ అందరూ ఒకరికొకరు సహకారం అందించుకోవాలని హితవు పలికారు. అనంతరం మాజీ పిఎస్ఎస్ లకుశాల తో ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలోగౌరవాధ్యక్షులువేములశ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిబోడ నరసింహ,కోశాధికారి గుగులోతు సైదులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లుసింగరంనాగేంద్ర ప్రసాద్,బొమ్మ వెంకన్న చారి,అడెంశ్రీధర్,శ్రీకాంత్ యాదవ్,గుగులోతునగేష్,వల్లపు నరేష్,ఇసంపెల్లి ఉపేందర్,వల్లపు ఐలయ్య మండల ఫోటో వీడియో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉప్పరపల్లి గ్రామస్తులు

- సీనియర్ జర్నలిస్ట్ భూపతి కిరణ్ కుటుంబానికి పరామర్శ.





**చెన్నారావుపేట ఆగస్టు 19 ప్రజావాణి** ప్రజా సమస్యలపై నిరంతరం కొట్లాడే సీనియర్ జర్నలిస్ట్ భూపతి కిరణ్ కుటుంబానికి మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు అండగా నిలిచారు. ఇటీవల కిరణ్ తండ్రి వీరన్న అనారోగ్యంతో కన్నుమూయ ంగా, శనివారం ఉప్పరపల్లి ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్,ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, నాయకుడు తాటికొండ కోటి లు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఊరి ఆపదలో ముందుండే కిరణ్ కుటుంబానికి గ్రామమంతా అండగా ఉంటుందని దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. అనంతరం ఇటీవల మృతిచెందిన గ్రామానికి చెందిన సామల వెంకటయ్య, సంగెం పెద్ద బిక్షపతి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారుఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎదురబోయిన సంతోష్, రాకేష్, రుద్ర వీరయ్య, కొమ్మాలు, సామల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 20న సీపీఎం ధర్నా

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 19**పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ఆందోళన -- ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సీపీఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై. యాకయ్య విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీన పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన



తెలిపారు.ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేసి, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని యాకయ్య డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ధర్నా కార్యక్రమానికి నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి, అనుమల మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు నామని బిక్షపతి, జి. జ్యోతి, కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు తహసీల్దార్ భూపాల్‌కు ఘన సన్మానం

**మేడ్చల్ ఆగస్టు 19 (ప్రజా వాణి):-** ప్రజలకు అందిస్తున్న సేవల్లో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన మేడ్చల్ తహసీల్దార్ భూపాల్‌కు ఘన సన్మానం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు అందుకున్న భూపాల్‌ను మున్సిపల్ కౌన్సిలర్లు సురేష్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, చిన్నోళ్ల భాస్కర్ ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ తహసీల్దార్ భూపాల్ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రజలకు పాలన మరింత చేరువవుతుందని అన్నారు.జిల్లా స్థాయిలో ఉత్తమ తహసీల్దార్‌గా గుర్తింపు పొందడం మేడ్చల్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో భూపాల్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ తహసీల్దార్ భూపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# బయ్యారం మండలంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**బయ్యారం,ప్రజావాణి ఆగస్టు 19:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్తగా గుర్తింపు పొందిన లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రఫీ రంగానికి ప్రతీకగా ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించారు.ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా సమాజంలో జరిగే ఎన్నో ముఖ్యమైన సంఘటనలను భవిష్యత్ తరాలకు అందించే గొప్ప కళ అని ఈ సందర్భంగా సభ్యులు పేర్కొన్నారు. ఒక ఫోటోలో ఒక సంఘటనను, ఒక కాలాన్ని, ఒక వ్యక్తి జ్ఞాపకాన్ని పదిలంగా భద్రపరచే శక్తి ఉంటుందని తెలిపారు. కాలం మారుతున్న కొద్దీ ఫోటోగ్రఫీ రంగంలో సాంకేతికత కూడా ఎంతో అభివృద్ధి



చెందిందని, కెమెరాల నుంచి నేటి ఆధునిక డిజిటల్ కెమెరాలు, మొబైల్ ఫోటోగ్రఫీ వరకు ఎన్నో మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిలో వస్తున్న మార్పులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం వంటి అంశాలపై సభ్యులు చర్చించారు. ఫోటోగ్రఫీ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని, తమ వృత్తికి మరింత గౌరవం తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసచారి, ఫక్రుద్దీన్, విజయ్, ఇమ్మడి వెంకన్న, మోహన్‌రావు, సత్తిబాబు, వినయ్, రాజు, వెంకన్న తదితర ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని, ఫోటోగ్రఫీ రంగ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని సంకల్పించారు.

# పచ్చదనం చెరువు తండా.. పచ్చని భవిష్యత్తుకు శ్రీకారం!

- ప్రతి ఇంటికి పండ్ల మొక్కల పంపిణీ!



**చెన్నారావుపేట ఆగస్టు 19 ప్రజావాణి** మండల కేంద్రంలోని చెరువు కొమ్ము తండా పచ్చదనంతో కొత్త శోభను సంతరించుకుంటోంది.వన మహోత్సవం లో భాగంగా సర్పంచ్ భూక్య మహబూబ్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. నాటిన ప్రతి ఒక మొక్కను వృక్షంగా మార్చే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గ్రామాన్ని హరిత శోభితంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ఆరోగ్యాన్ని పెంచే ఈ హరిత యజ్ఞంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుమాధారంలో గృహాలకు 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్లను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడంతో పాటు, పేద కుటుంబాల విద్యుత్ అవసరాలను మరింత సమర్థవంతంగా తీర్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామాన్ని పైలట్ గ్రామంగా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.బుధవారం చెరువుమాధారం గ్రామంలో గృహాలకు ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించి, లబ్ధిదారులతో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదింటి ఆడబిడ్డలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలన్న హామీ మేరకు గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు.చెరువుమాధారం గ్రామాన్ని మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక చేసి జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు క్రింద సోలార్ గ్రామంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామంలోని అర్హత కలిగిన గృహాలకు 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెల్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో కుటుంబం సాధారణంగా నెలకు 140 నుంచి 150 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తే, సోలార్ వ్యవస్థ ద్వారా సుమారు 250 నుంచి 270 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. కుటుంబం వినియోగించిన తర్వాత మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి, నిబంధనల ప్రకారం మిగులు విద్యుత్‌కు సంబంధించిన మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని వివరించారు.గృహాలకే పరిమితం కాకుండా రైతుల వ్యవసాయ మోటార్లకు కూడా సౌర విద్యుత్ అందించే దిశగా



చెరువుమాధారాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. 10 హెచ్పి సామర్థ్యం కలిగిన వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్ అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గృహాలకు సౌర విద్యుత్, రైతుల వ్యవసాయ మోటార్లకు సౌర విద్యుత్ అందించడం ద్వారా చెరువుమాధారం గ్రామాన్ని సమగ్ర మోడల్ సోలార్ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సోలార్ ప్రాజెక్టుకు దశలవారీగా భారీగా నిధులు వెచ్చిస్తున్నామని, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా గృహజ్యోతి పథకంతో పాటు రైతులకు కూడా సోలార్ విద్యుత్ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, రైతుల మేలు, మహిళల అభ్యున్నతి, యువత భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.ప్రతి ఇంటికి ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్ ద్వారా సుమారు 250 నుంచి 270 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని, గృహజ్యోతి కింద సాధారణంగా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగం ఉండే కుటుంబాలకు వినియోగం అనంతరం మిగిలే విద్యుత్ గ్రిడ్‌కు చేరేలా వ్యవస్థను రూపొందించినట్లు కలెక్టర్ వివరించారు. లబ్ధిదారులు సోలార్ ప్యానెల్లను సక్రమంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ సూచించారు. ప్యానెళ్లపై దుమ్ము, ధూళి పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, సూర్యరశ్మి సక్రమంగా పడేలా చూసుకోవాలని తెలిపారు. ప్యానెళ్లను శుభ్రం చేసేటప్పుడు కేవలం నీటిని ఉపయోగించాలని సూచించారు. సోలార్ వ్యవస్థల నిర్వహణ, సాంకేతిక అంశాలపై లబ్ధిదారులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పిస్తారని, గ్రామంలో అవసరమైన సాంకేతిక సహాయం అందించేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు.సోలార్ కార్యక్రమం ద్వారా చెరువుమాధారం గ్రామం గ్రీన్ ఎనర్జీ వినియోగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం మంత్రి బుద్దారం గ్రామంలో రూ. 197 లక్షల వ్యయంతో బుద్దారం నుండి రాజారాంపేట వరకు, కొంగర గ్రామంలో రూ. 105 లక్షల వ్యయంతో కొంగర నుండి పాలేరు వాగు వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్‌ఇ శ్రీనివాసా చారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సౌదీలో మృత్యువుతో పోరాడి లక్ష్మీనారాయణ కన్నుమూత





**రాయికల్: ఆగస్టు 19 (ప్రజావాణి)**అన్నమయ్య జిల్లా రామాపురానికి చెందిన బి.లక్ష్మీనారాయణ సుమారు ఆరు నెలల క్రితం డ్రైవర్‌గా ఉద్యోగం కోసం సౌదీ అరేబియా రియాద్‌కు వెళ్లారు. గత నెల 22వ తేదీన ఆయనకు ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో యజమాని ఆయన్ను రియాద్‌లోని కింగ్ ఫహద్ వైద్య నగర ఆసుపత్రిలో చేర్పించారు.వైద్య పరీక్షల్లో గుండె రక్తనాళాల్లో మూడు చోట్ల 90 శాతం వరకు అడ్డంకులు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ నెల 3వ తేదీన ఆయనకు గుండె శస్త్రచికిత్స నిర్వహించారు. అయితే ఆపరేషన్ తర్వాత మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోవడంతో ఆయన స్పృహ కోల్పోయారు. చికిత్సకు శరీరం స్పందించడం లేదని వైద్యులు కుటుంబసభ్యులకు తెలిపారు.గత నెల రోజులుగా మృత్యువుతో పోరాడిన లక్ష్మీనారాయణ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు.ఈ విషాద సమాచారాన్ని తెలుగు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తిరుపతిస్వామి స్వర్ణ, సామాజిక కార్యకర్త మహమ్మద్ షబ్బీర్, వైఎస్సార్సీపీ సౌదీ అరేబియా సమన్వయకర్త రబ్బానీ కలిసి కుటుంబసభ్యులకు తెలియజేశారు. లక్ష్మీనారాయణ చికిత్స సమయంలో తెలుగు సంఘం, తెలుగు అసోసియేషన్, గ్లోబల్ తెలుగు సంఘం, గ్లోబల్ ఇండియన్ సంఘం ప్రతినిధులు పలుమార్లు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి కుటుంబానికి అండగా నిలిచారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలుగు సంఘం రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ మాట్లాడుతూ, “మన తెలుగు వారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఆపదలో ఉంటే పార్టీలకు, కులాలకు అతీతంగా సహాయం చేస్తాం” అని తెలిపారు. లక్ష్మీనారాయణ యజమాని కుటుంబం కూడా “ఆయన మా కుటుంబ సభ్యుడి లాంటి వారు. కుటుంబానికి అండగా ఉంటాం” అని భరోసా ఇచ్చినట్లు స్వామి గారు తెలిపారు.అయితే ఇలాంటి విషాద సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు తాము అధికార పార్టీ నాయకులమని, ప్రవాసాంధ్రుల సంక్షేమ సంఘ ప్రతినిధులమని చెప్పుకుంటూ సహాయం చేసే వారిని బెదిరించారని, వ్యక్తిగత విమర్శలు చేశారని కొందరు తెలుగు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీనారాయణ అనారోగ్యంతో ఉన్న 11 రోజులు, ఆయన మృతి చెందిన రోజు కూడా ప్రవాసాంధ్రుల సంక్షేమ సంఘ సమన్వయకర్త ఎవరూ ఆసుపత్రికి రాలేదని ఆరోపించారు. విషాద సమయంలో రాజకీయాలకు, ప్రచారానికి తావు ఇవ్వొద్దని వారు కోరారు.లక్ష్మీనారాయణ మృతికి తెలుగు సంఘం, తెలుగు అసోసియేషన్, గ్లోబల్ తెలుగు సంఘం, గ్లోబల్ ఇండియన్ సంఘం ప్రతినిధులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఈ దుఃఖాన్ని భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు. మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

# పోలీసుల దౌర్జన్యానికి హద్దులేవా?

- డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్ ను కిందపడేసి చొక్కా చింపి ఈడ్చుకెళ్లే ప్రయత్నం చేసిన ఎస్సై అరుణ్ కుమార్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 19(ప్రజా వాణి )** రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్ పై, గుగులోతు సూర్య ప్రకాష్ పై సీఐ కాదు,ఎస్ఐ స్థాయి అధికారి సైతం కర్కశంగా వ్యవహరించిన దృశ్యాలు ఇప్పుడు సంచలనంగా మారుతున్నాయి.పాలిటెక్నిక్ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా నిలిచినందుకు డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్‌పై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడిన వీడియోలు తీవ్ర ఆగ్రహం రేకెత్తిస్తున్నాయి.కిందపడేసి ఈడ్చుకెళ్లడం,కొట్టడం,గొంతు పట్టుకోవడం ఇదేనా విద్యార్థుల పక్షాన నిలబడిన నాయకులపై పోలీసుల వ్యవహరించే తీరు?విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి గొంతుకగా నిలిచిన వారిపై బలప్రయోగం చేయడం సిగ్గుచేటు. పోలీసుల దౌర్జన్యంపై సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి డిమాండ్ చేస్తున్న విద్యార్థి లోకం.

గురువారం, ఆగస్టు 20, 2026

ప్రజావాణి
తెలుగు దైలీ



# పరిగి సబ్ జైలును సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్.





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, ఆగస్టు19:**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,పరిగి సబ్ జైలును సందర్శించి సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు.సబ్ జైలులోని భద్రతా ఏర్పాట్లు,ఖైదీల భద్రత,ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది విధులు తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.జైలు పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జైలులోకి అనధికారిక వస్తువులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని ,అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.అదేవిధంగా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు పోలీస్,జైలు సిబ్బంది సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, లోపాలు గుర్తించిన వెంటనే వాటిని సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జైలు అధికారులు భద్రతా ఏర్పాట్లు,సిబ్బంది విధులు,అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలపై జిల్లా ఎస్పీకి వివరాలు అందించారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, ఐపీ ఎస్,పరిగి డిఎస్పి శ్రీనివాస్,ఏఆర్ డిఎస్పి వీరేష్,పరిగి సిఐ కొండల్ రెడ్డి,పరిగి సబ్ జైల్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్,పరిగి ఎస్ఐ మోహన కృష్ణ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిరాహారదీక్ష

- మండల అధ్యక్షుడు ఎండిగా రవీందర్రావు ఆధ్వర్యంలో దీక్ష
- కోశాధికారి మ్యాకమల్ల రాము అధ్యక్షులు పెరుగు అశోక



**జమ్మికుంట ఆగస్టు 19 (ప్రజావాణి)** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా 19/08/2026 బుధవారం రోజున మండల అధ్యక్షుడు ఎండిగా రవీందర్రావు అధ్యక్షతన మండల ఎంపీడీవో కార్యాలయం ముందు దీక్ష నిర్వహించడం జరిగింది దీక్ష యొక్క ముఖ్య ఉద్దేశం 1 రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బంది పర్మనెంట్ చేయాలని 2పంచాయతీ సిబ్బందిని అందర్నీ రెండో పి ఆర్ సి లో గుర్తించాలని కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించాలి 3 జీవో 51 సవరణ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి కల్పించాలని 4 ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల ప్రకారం గ్రీను ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో వేతనాలు జమ చేయాలి 1 వ తేదీ నేరుగా జమ చేయాలి 5 ఆన్లైన్లో నమోదు కాని పేర్లను నమోదు చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి 20 లక్షల ప్రమాద బీమా కల్పించాలిఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్రావు కోశాధికారి మ్యాకమల్ల రాము అధ్యక్షులు పెరుగు అశోక కమిటీ సభ్యులు సంపత్ రాజయ్య మొగిలి బాబు సంజీవ్ రాజ కొమురయ్య ఉమా వనిత మానస సరోజన సుమారు 50 మంది కార్మికులు పాల్గొన్నారు

# విషాదంలోను మానవత దృక్పథం

- మహేష్ నేత్రదానంతో మరో ఇద్దరికి వెలుగు





**రాయికల్; ఆగస్టు 19(ప్రజావాణి):** రాయికల్ మండలం వడ్డెర కాలనీకి చెందిన అలకుంట మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. విషాద సమయంలోనూ మహేష్ కుటుంబ సభ్యులు గొప్ప మానవతా నిర్ణయం తీసుకున్నారు.మహేష్ తల్లిదండ్రులు అలకుంట పోచయ్య, లక్ష్మి మరియు సోదరుడు సంతోష్ మహేష్ కళ్లను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. మహేష్ కళ్లను హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ నేత్ర ఆసుపత్రి వైద్య బృందం సేకరించింది.భౌతికంగా మన మధ్య లేకపోయినా మహేష్ కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగు ప్రసరించనుంది. అవయవదానం, నేత్రదానం మహాదానం అనే సందేశాన్ని మహేష్ కుటుంబ సభ్యులు తమ చేతల ద్వారా సమాజానికి చాటిచెప్పారు.తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ నేత్రదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యుల సేవాభావాన్ని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రాజేష్, మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ, ఎస్ఐ సుధీర్ రావు, ఏఎస్ఐ దేవేందర్, ఫోరెన్సిక్ వైద్యులు శ్రీనివాస్, నరేష్, రాజలింగం, పాపయ్య తదితరులు కుటుంబాన్ని పరామర్శించి అభినందించారు.ప్రతి ఒక్కరూ నేత్రదానం పట్ల అవగాహన పెంచుకొని మరణానంతరం తమ కళ్లను దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

# మడిపల్లిలో దారుణ హత్య

- వెంబడించి హత్య చేసిన దుండగులు







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 19(ప్రజా వాణి )** మహబూబాబాద్ జిల్లా,తొర్రురు మండలంలోని మడిపల్లి గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గుంటుక రమేష్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. గ్రామంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఐదో రోజు కార్యక్రమం సందర్భంగా జరిగిన ఘర్షణ ఈ హత్యకు దారితీసినట్లు సమాచారం.స్థానికుల సమాచారం ప్రకారం రమేష్‌పై సొంత కులానికి చెందిన సుమారు 12 మంది వ్యక్తులు కలిసి కర్రలు, రాళ్లతో దాడి చేసినట్లు తెలుస్తోంది. వారి నుంచి తప్పించుకునేందుకు రమేష్ గ్రామ శివారులోని చెరువు వైపు పరుగెత్తగా, దుండగులు వెంబడించి అక్కడ కూడా దాడి చేసినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన రమేష్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దాడికి ఉపయోగించినట్లు భావిస్తున్న కర్రలు, రాళ్లను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నట్లు సమాచారం. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు, నిందితుల వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

# గ్రామాల అభివృద్ధే బాలవికాస లక్ష్యంమడిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరం

- బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరీరెడ్డి
- బాలవికాస ఉమెన్ ప్రోగ్రాం మేనేజర్ లత ప్రతాప్‌రెడ్డి
- బాల వికాససెంటర్ మేనేజర్ పబ్బ సులోచన
- గ్రామసర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్
- ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ వార్డు సభ్యులు







**జమ్మికుంట ఆగస్టు 19 (ప్రజావాణి)**జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామంలోని వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సమగ్ర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరీరెడ్డి అన్నారు. మైక్రో సర్వే నిర్వహించి గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు బాలవికాస ఆధ్వర్యంలో 13 కమిటీలకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు మడిపల్లి గ్రామంలో ఆదర్శ గ్రామ నిర్మాణం కోసం నిర్వహించిన గ్రామసభకు ఆయనహాజరై మాట్లాడారు గ్రామాల్లో మూతపడిన పాఠశాలలను ప్రజల సహకారంతో తిరిగి ప్రారంభించి, విద్యార్థుల చదువుకు మార్గం సుగమం చేసినట్లు తెలిపారు. ప్రజల మధ్య సమన్వయం తీసుకురావడం ద్వారా 300 మందికి పైగా విద్యార్థులు విద్యను కొనసాగించేలా కృషి చేసినట్లుచెప్పారుదేశంలో ఉత్తమగ్రామ పంచాయతీగా గుర్తింపు పొందిన గంగదేవిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో బాలవికాస కీలక పాత్ర పోషించిందని, అదే స్ఫూర్తితో మడిపల్లి గ్రామాన్ని కూడా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చినట్లు శౌరీరెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన యువత రైతులు మేధావులు పాత్రికేయులు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్థులు సర్పంచ్ పాలకవర్గానికి అండగా నిలిచి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారుగ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు బాలవికాస ముందుకు రావడం సంతోషకరమని సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్ అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారుబాలవికాస ఉమెన్ ప్రోగ్రాం మేనేజర్ లత ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ రూపురేఖలను మార్చేందుకు ప్రతి ఒక్కరూ పార్టీలకు కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు రావాలని కోరారువితంతు ప్రోగ్రాం, ఆదర్శ గ్రామాల ప్రోగ్రాం మేనేజర్ మంజుల మాట్లాడుతూ బాలవికాస ప్రస్థానం సంస్థ స్థాపకుడు బాలం కృషిని వివరించారు. ఒక వ్యక్తిలో పుట్టిన ఆలోచన లక్షలాది మందిలో వెలుగులు నింపిందని అన్నారుజమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బ సులోచన స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ సమావేశంలో బాలవికాస కోఆర్డినేటర్లు జ్యోతి అమూల్య సుమలత స్వాతి ఆసియా ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ వార్డు సభ్యులు బోనగాని సురేష్ గంగారపు సాయిరాం మహమ్మద్ హసీనాపసర కొండ శ్రీనివాస్ మ్యాకమల్ల సాగరిక మర్రి కళ్యాణి రామిడి రాజమణికస్తూరి శశి వదిన తాళ్లపల్లి అంజి చెన్నవేన చంద్రమౌళి వంగ రాణి కార్యదర్శి మూగల అంజిరెడ్డి బాలవికాస విలేజ్ లీడర్లు హసీనాఅంబాల సుమలతతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబులెన్స్ పనితీరు వేరు




తెలంగాణ రాష్ట్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేద మధ్యతరగతి ప్రజల్లో ఎవరైనా చనిపోయినట్లయితే అట్టి మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లాలి అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయం. ఇదే అదునుగా భావించి ప్రైవేట్ అంబులెన్సులు అధిక మొత్తంలో డబ్బులు తీసుకుంటున్న క్రమంలో అప్పటి ప్రభుత్వం 2016 నవంబర్లో ఈ పార్థివ వాహనాల సర్వీస్ను అందుబాటులోకి తీసుకువచ్చింది ..అట్టి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో అండగా నిలుస్తున్న పార్థివ వాహనాల సర్వీసులు ఇకపైన నిలిచిపోయే ప్రమాదం ఉన్నట్లు సమాచారం ...గత రెండు సంవత్సరాలుగా పార్థివ వాహనాల నిర్వహణ సంస్థకు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానందున వాహనాల సిబ్బందికి జీతం మరియు డీజిల్ వాహన నిర్వహణ ఖర్చులకు నిధులు విడుదల కాలేదు. దానివల్ల సేవలను కొనసాగించడం చాలా కష్టతరంగా మారింది. ఈ వాహనాలలో పని చేసే సిబ్బంది సైతం చాలా పేద మధ్యతరగతి కి చెందినవారు వారికి సైతం నెల నెల రావలసిన జీతాలు సరైన సమయంలో ఇవ్వడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది .ఇట్టి విషయాన్ని నిర్వహణ సంస్థ అధికారులు చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడంలో జాప్యం జరిగి చివరికి వాహన సేవలు నిలిచిపోయే స్థాయికి వెళ్లినట్టు సమాచారం ..ఇదే తరహాలో నిర్వహణ సంస్థ 108, 102 లకు కూడా నిధుల విడుదలలో జాప్యం జరుగుతుందని, వాటి నిర్వహణ కూడా భవిష్యత్తులో కష్టతరంగా మారుతుందని ఉద్యోగస్తులు అధికారులు తెలుపుచున్నారు.. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఇటువంటి సేవలను గుర్తించి సరైన సమయంలో నిధులు విడుదల చేసి సేవలను కొనసాగించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు...

# చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..
- పెండింగ్ దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించి, సకాలంలో పరిష్కరించాలి.







**చుంచుపల్లి/మన ప్రజావాణి (19 ఆగస్టు 26):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం రోజు చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూ భారతి, సాదా బైనామా కింద కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. భూ భారతి కింద కార్యాలయానికి వచ్చిన మొత్తం దరఖాస్తులు, స్వీకరించినవి, పరిశీలనలో ఉన్నవి, ధ్రువీకరించినవి, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను రికార్డుల ఆధారంగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా సాదా బైనామా కింద వచ్చిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్నవి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తు ఎందుకు పెండింగ్‌లో ఉంది, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారు, ఇంకా ఏ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. అవసరమైన విచారణ, రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత నివేదికల ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించిన భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను కూడా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా దరఖాస్తులను నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించి పరిష్కరించారా, సంబంధిత రికార్డులు, ఆధారాలను పరిశీలించారా, అవసరమైన నివేదికలు తీసుకున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని, ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో భూమికి సంబంధించిన రికార్డులు, హక్కులు, ఇతర సంబంధిత వివరాలను నిశితంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పత్రాలు లేదా సమాచారం లోపించిన సందర్భంలో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేసి, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి రోజువారీగా వచ్చే ప్రజల సంఖ్య, స్వీకరిస్తున్న దరఖాస్తులు, వాటి నమోదు, పరిశీలన, పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం వస్తున్న దరఖాస్తుల సంఖ్య, పరిష్కారానికి పడుతున్న సమయం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత కాలపరిమితిలో జారీ చేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తుల ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ భూములు, హక్కులు, ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, వారి దరఖాస్తులను నిబంధనల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఏ దరఖాస్తును కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని, ప్రతి దరఖాస్తును దరఖాస్తుల వారీగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, జాప్యానికి గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని తహసీల్దార్, సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, వ్యవసాయ శాఖ ఏవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరాపూర్‌లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి



**బెజ్జంకి,ఆగస్టు 19 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో బుధవారం "సురక్ష త్రివర్ణ" కార్యక్రమంలో భాగంగా బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మైనర్ డ్రైవింగ్, మూఢనమ్మకాలు తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుముల సతీష్, ఉప సర్పంచ్ అన్నారం లత తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు, బెజ్జంకి పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నేడు

- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు
- చరిత్రను కళ్లముందు నిలిపే అద్భుత కళ ఫోటోగ్రఫీ



**నడికూడా ప్రజావాణి ఆగస్టు 19 ఆగస్టు 19:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 19న నిర్వహిస్తారు. ఒక క్షణాన్ని శాశ్వతంగా భద్రపరిచి, ఆ కాలపు చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక పరిస్థితులు, మానవ జీవన విధానాన్ని భవిష్యత్ తరాలకు అందించే అద్భుత సాధనం ఫోటోగ్రఫీ.

ఫోటోగ్రఫీ చరిత్రలో 19వ శతాబ్దం కీలకమైన మలుపుగా నిలిచింది. 1839లో ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయిస్ డాగ్యూర్ అభివృద్ధి చేసిన డాగ్యురోటైప్ ప్రక్రియ ఫోటోగ్రఫీ అభివృద్ధికి ఎంతో దోహదపడింది. అప్పట్లో ఫోటో తీయడం ఎంతో కష్టసాధ్యమైన ప్రక్రియ కాగా, నేడు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో డిజిటల్ కెమెరాలు, స్మార్ట్‌ఫోన్లు, డ్రోన్లు, అత్యాధునిక కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. ఒకప్పుడు ఫోటో కోసం ప్రత్యేక పరికరాలు, సమయం అవసరమయ్యేది. ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్ కెమెరా ఉండటంతో ఫోటోగ్రఫీ ప్రజల రోజువారీ జీవితంలో ఒక భాగంగా మారింది. కుటుంబ జ్ఞాపకాల నుంచి సామాజిక ఉద్యమాల వరకు ప్రతి సందర్భాన్నీ కెమెరా తనలో భద్రపరుస్తోంది.

ఫోటో ఒక మౌన చరిత్ర

ఫోటోగ్రఫీ కేవలం జ్ఞాపకాలను భద్రపరిచే సాధనం మాత్రమే కాదు. ప్రకృతి అందాలు, సామాజిక సమస్యలు, చారిత్రక ఘట్టాలు, పేదరికం, అభివృద్ధి, మానవ సంబంధాలు, ఆనందం, విషాదం వంటి ఎన్నో భావోద్వేగాలను ప్రపంచానికి చూపించే శక్తివంతమైన మాధ్యమం. ఒక మంచి ఫోటో వందలాది మాటలు చెప్పగలదు. ముఖ్యంగా ఫోటో జర్నలిజం సమాజంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజలకు తెలియని వాస్తవాలను ఒక్క చిత్రంతో ప్రపంచం ముందుకు తీసుకురావడంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది. చరిత్రలో జరిగిన అనేక ముఖ్యమైన సంఘటనలకు నేటి తరాలకు ఆధారాలుగా నిలుస్తున్నవి అప్పట్లో తీసిన ఫోటోలే.

సాంకేతికతతో కొత్త రూపాలు

ప్రస్తుతం ఫోటోగ్రఫీ రంగం వేగంగా మారుతోంది. మొబైల్ ఫోటోగ్రఫీ, డ్రోన్ ఫోటోగ్రఫీ, 360 డిగ్రీ కెమెరాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ), అధునాతన ఎడిటింగ్ సాంకేతికతలు ఫోటోగ్రఫీకి కొత్త అవకాశాలను తీసుకొస్తున్నాయి. అయితే సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా చిత్రాన్ని చూసే దృష్టి, సరైన క్షణాన్ని గుర్తించే ప్రతిభ, వాస్తవాన్ని చూపించే బాధ్యత ప్రతి ఫోటోగ్రాఫర్‌కు అత్యంత ముఖ్యమైనవి.

"ఒక క్షణం గడిచిపోతుంది.. కానీ ఆ క్షణాన్ని ఫోటోగా బంధిస్తే అది చరిత్రగా నిలిచిపోతుంది." ఈ మాటకు ఫోటోగ్రఫీ ఒక ప్రత్యక్ష నిదర్శనం. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లు, ఫోటో జర్నలిస్టులు, కెమెరా కళాకారులు, ప్రకృతి ఫోటోగ్రాఫర్లు, మొబైల్ ఫోటోగ్రఫీని అభిరుచిగా కొనసాగిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు

# ప్రపంచ మానవతా దినోత్సవ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు చేయూతనందించిన

- బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్





**జమ్మికుంట ఆగస్టు 19 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్లో బుధవారం ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా నిరుపేద ముగ్గురు విద్యార్థులకు సుమారు పదివేల రూపాయల విలువ చేసే పుస్తకాలను తను సహాయం చేసి, దాతల సహకారంతో కొనిచ్చి ఉదారతను చాటుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ఈ సందర్భంగా పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ మీరు కూడా భవిష్యత్తులో మంచి చదువులు చదివి గొప్ప గొప్ప డాక్టర్లు ఇంజనీర్లు సైంటిస్టులు లాయర్లు రాజకీయ నాయకులుగా ఉన్నత స్థానంలో నిలిచి సమాజానికి సేవ చేస్తూ సేవ భావాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాలతో నడుచుకోవాలని పే బ్యాక్ టు సొసైటీ అలవర్చుకొని ప్రజలకు సేవ చేయాలని అన్నారు అలాగే రానున్న దసరా పండుగ సందర్భంగా పిల్లలందరికీ ఆట వస్తువులు కొనిస్తానని హామీ ఇచ్చారువీరితో పాటు బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య పాఠశాలకు 1016 రూపాయలు వితరణ చేశారుఈ సందర్భంగా పిల్లల్ని ఉద్దేశించి మొగిలయ్య మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో పెరిగి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ అంకూస్ ఉపాధ్యాయ బృందం కలిసి డాక్టర్ అంబాల ప్రభాకర్ ను ఘనంగా సన్మానించారు

# భాస్కర్‌రెడ్డి సమక్షంలో నూతన కమిటీల ప్రకటన

- శంకరంపేట, దంతనూరులో కాంగ్రెస్ కార్యవర్గాల ఏకగ్రీవ ఎన్నిక





**దేవరకద్ర :** దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సోదరుడు కాంగ్రెస్ నాయకులు గవినోల్ల భాస్కర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం మదనాపురం మండలం శంకరంపేట, దంతనూరు గ్రామాల్లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనుంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు చుక్క శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి భాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీలను ప్రకటించారు. శంకరంపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పి. కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా కె. బాల్‌రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పి. రాజేష్ ఎన్నికయ్యారు. దంతనూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వి. వెంకటన్న, ఉపాధ్యక్షుడిగా గొల్ల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా రామాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన నాయకులు పార్టీ నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు గజ్జల నాగన్న, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, హనుమాన్‌రావు, రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి సుక్క మహేష్, సాయిబాబా, పార్టీ స్పోక్స్‌పర్సన్ మహదేవన్‌గౌడ్, కార్యదర్శి చింతకుంట శేఖర్, మాజీ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ తిరుపతిరెడ్డి, లిఫ్ట్ చైర్మన్ మల్లెపల్లి రాజవర్ధన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటనారాయణ, దంతనూరు సర్పంచ్ నాగరాజుగౌడ్, శంకరంపేట ఉపసర్పంచ్ శ్రవణ్, సీనియర్ నాయకులు జగదీశ్, రవి, శేషన్న పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ హోం శాఖ సహాయ మంత్రిను కలిసిన డా. మద్దిశెట్టి సామేలు బృందం





**న్యూఢిల్లీ/మన ప్రజావాణి (19 ఆగస్టు 26):** అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. మద్దిశెట్టి సామేలు వారి బృందం న్యూఢిల్లీలోని సింధు అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న కేంద్ర మాజీ హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమిత్ షా యూత్ బ్రిగేడ్ ఆధ్వర్యంలో వచ్చే నెల సెప్టెంబర్ నెలలో తెలంగాణ రాష్ట్రంలో భారీగా కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా యూత్ బ్రిగేడ్ జాతీయ అధ్యక్షుడు డా. శుక్లా, పలువురు ముఖ్య నాయకులు కూడా హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు డా. మద్దిశెట్టి సామేలు తెలిపారు. తెలంగాణలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అజయ్ కుమార్ మిశ్రా సానుకూలంగా స్పందించారని, అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలోని విల్లుపురం జిల్లాలోని చిన్నదురై స్వామి ఆలయ నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి, హోం శాఖ ద్వారా లేఖ రాయాలని డా. మద్దిశెట్టి సామేలు వారి బృందం అజయ్ కుమార్ మిశ్రాకి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై కచ్చితంగా లేఖ రాస్తానని, హిందూ దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ప్రభుత్వ పరంగా సాధ్యమైన సహకారం అందించి, న్యాయం జరిగేలా కృషి చేస్తానని అజయ్ కుమార్ మిశ్రా హామీ ఇచ్చారు. ఈ భేటీలో తెలంగాణలో అమిత్ షా యూత్ బ్రిగేడ్ కార్యక్రమాల విస్తరణ, యువతను మరింతగా సంఘటితం చేయడం, రాబోయే కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.

# యువజన కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**బిక్కనూరు, ఆగస్టు 19 ( ప్రజావాణి ):**కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి యువత ముందుండేలా భగీరథిపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు. బుధవారం బిక్కనూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఆయన అధికారికంగా ప్రకటించారు. భగీరథిపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చాపల కుమార్, ఉపాధ్యక్షుడిగా జంగమ అరవింద్, ప్రధాన కార్యదర్శిగా మహేష్లను నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వడ్ల స్వామి, నాయకులు పెద్దపొట్టి సుధాకర్, చాకలి రమేష్ తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# మునిగల వీడులో ఘనంగా బోనాలు



**ప్రజావాణి, నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునిగల వీడులో ముత్యాలమ్మ తల్లి కి బుధవారం ఘనంగా బోనాలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, శివశక్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలను ఎత్తుకొని సామూహికంగా ఆలయం వద్దకు చేరుకొని ప్రదక్షిణలు చేశారు. అనంతరం లోకపావనికి బోన నైవేద్యం, తోపాటు మొక్కులు సమర్పించుకున్నారు. మహిళలతో కలిసి గ్రామ సర్పంచ్ బొల్లికొండ చైతన్య నాగరాజు గ్రామస్తులు అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో పాడి పంటలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలక మండలి మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భిక్కనూర్ మండలం కేంద్రంలో తంతుగా మారుతున్న గ్రామసభలు!




**భిక్కనూర్, ఆగస్ట్ 19 ( ప్రజావాణి ):**

గ్రామాల్లో ప్రజాస్వామ్యాన్ని అట్టడుగు స్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిధుల కేటాయింపులో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఉద్దేశించిన 'గ్రామసభ'లు భిక్కనూర్ మండలం కేంద్రంలో మొక్కుబడి తంతుగా మారుతున్నాయి. చట్టాల ప్రకారం కనీసం వారం రోజుల ముందే ప్రజలకు సమాచారం ఇవ్వాల్సి ఉండగా ఇక్కడ మాత్రం విచిత్రంగా సమావేశానికి ఒక్క రోజు ముందు రాత్రి చాటింపు వేయించి హడావుడిగా గ్రామసభలు నిర్వహిస్తుండడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**చట్టాన్ని తుంగలో తొక్కుతున్న వైనం..**

భారత రాజ్యాంగం కల్పించిన 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తిని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం – 2018 నిబంధనలను స్థానిక యంత్రాంగం పూర్తిగా గాలికొదిలేసింది. చట్టం ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఏడాదికి కనీసం 6 సార్లు గ్రామసభ నిర్వహించాలి. సమావేశ తేదీకి కనీసం 7 రోజుల ముందే ఎజెండా వివరాలతో కూడిన ముందస్తు సమాచారాన్ని చాటింపు నోటీసులు లేదా అనౌన్స్‌మెంట్ల ద్వారా గ్రామస్తులకు తెలియజేయాలి. కానీ భిక్కనూర్ మండలం కేంద్రంలో మాత్రం ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎజెండా ఏమిటో కూడా తెలియజేయకుండా.. సరిగ్గా సమావేశానికి ముందు రోజు రాత్రి పూట హడావుడిగా చాటింపు వేయించి మరుసటి రోజు ఉదయం తూతూమంత్రంగా సభను ముగిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

**ఎవరి ప్రయోజనాల కోసం ఈ తొందరపాటు?**

గ్రామసభ అంటేనే ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకతను చాటే వేదిక. గత అభివృద్ధి పనుల ఆడిట్ నివేదికలు రాబోయే పనుల అంచనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక వంటి అత్యంత కీలకమైన అంశాలు ఈ సభల్లోనే చర్చించి ఆమోదించాలి. కానీ, రాత్రికి రాత్రి చాటింపు వేసి మరుసటి రోజు ఉదయం సభ నిర్వహిస్తే సాధారణ ప్రజలకు, కూలీలకు, రైతన్నలకు, గ్రామంలోని యువకులకు ఈ విషయం ఎలా తెలుస్తుందని స్థానికులు మండిపడుతున్నారు. అభివృద్ధి పనుల్లో జరుగుతున్న లోపాలు బయటపడతాయని కారణంతోనే కావాలనే ఈ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాధనంతో జరిగే అభివృద్ధిపై, పంచాయతీ పాలనపై గ్రామస్తులకు నిలదీసే హక్కు లేకుండా చేయడానికే ఈ 'రాత్రి పూట చాటింపు' డ్రామా నడిపిస్తున్నారనే ఆగ్రహం వ్యక్తమవుతోంది.

నిబంధనలకు విరుద్ధంగా, ప్రజలను భాగస్వామ్యం చేయకుండా కేవలం రాత్రికి రాత్రి సమాచారమిచ్చి మొక్కుబడిగా నిర్వహిస్తున్న ఇలాంటి తంతుపై ఉన్నతాధికారులు స్పందించి, తప్పు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. చట్టబద్ధమైన గడువుతో పారదర్శకంగా గ్రామసభలు జరిగేలా చూడాలని భిక్కనూర్ మండల ప్రజలు, పౌర హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన






**భిక్కనూర్ , ఆగస్టు 19 ( ప్రజావాణి ):**బస్వాపూర్ గ్రామంలో బుధవారం ఆయిల్ పామ్ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రీయ సాగు విధానాలు, పంట నిర్వహణ, నీటి వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగులో నీటి పొదుపుతో పాటు అధిక దిగుబడులు సాధించేందుకు డ్రిప్ ఇరిగేషన్ ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు వివరించారు. కంపెనీ అందిస్తున్న రూ.5,000 డ్రిప్ ఇరిగేషన్ పథకం గురించి రైతులకు వివరించి, అర్హులైన రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో రైతులు తమ సందేహాలను వ్యక్తం చేయగా, అధికారులు మరియు సాంకేతిక సిబ్బంది వాటికి సమాధానాలు ఇచ్చారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆయిల్ పామ్ సాగులో మెరుగైన దిగుబడులు, ఆదాయం సాధించే అవకాశం ఉందని రైతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, క్లస్టర్ మేనేజర్ హిమ కుమార్, ఏ ఈ ఓ,ప్రియాంక, సొసైటీ చైర్మన్ మద్ది స్వామి, సర్పంచ్ తుడుం పద్మ స్వామి, ఉప సర్పంచ్ కార్తీక్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్ కుమార్‌తో పాటు పలువురు ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు. రైతులతో జరిగిన చర్చలు, సందేహ నివృత్తి కార్యక్రమం ఫలవంతంగా సాగింది.

# జగ్గయ్యపేట -- వత్సవాయి రహదారి అధ్వాన్న స్థితిపై ఫిర్యాదు మరియు తక్షణ మరమ్మతుల కోసం విన్నపం



**జగ్గయ్యపేట ఆగస్టు 19, మన ప్రజావాణి** ప్రయాణీకుల ఆవేదన జగ్గయ్యపేట నుండి వత్సవాయి వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం నరకప్రాయంగా మారింది. రోడ్డు మొత్తం భారీ గోతులతో నిండిపోయి, కనీసం డొంక రోడ్లు కూడా నయం అనిపించేలా తయారైంది. ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు, ప్రయాణికులు ప్రాణభయంతో వణికిపోతున్నారు.

ప్రమాదకర పరిస్థితులు

ఇటీవల చిల్లకల్లు -- మక్కపేట వద్ద రోడ్డుపై ఉన్న భారీ గుంతల కారణంగా తీవ్ర ప్రమాదం జరిగి వాహనదారులు గాయపడ్డారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా, ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం.ప్రజా డిమాండ్ ఈ దుస్థితిపై స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలి. రోడ్డు మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉందా? ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడి, తక్షణమే యుద్ధప్రాతిపదికన ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

# పోలంపల్లి మున్నేరు ప్రాజెక్టును పూర్తి చేయాలి

● శంకుస్థాపనలకే పరిమితం చేయకుండా 16,427 ఎకరాలకు సాగునీరు అందించాలి: సీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు



**జగ్గయ్యపేట ఆగస్టు 19 మన ప్రజావాణి** జగ్గయ్యపేట పట్టణంలోని ఈరోజు న విలేకరుల సమావేశంలోసీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడారు పోలంపల్లి మున్నేరు ప్రాజెక్టును రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే పూర్తి చేయాలని జగ్గయ్యపేట పట్టణ సీపీఐ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పోలంపల్లి మున్నేరు ఆనకట్టకు సుదీర్ఘ చరిత్ర ఉందని, పాత ఆనకట్ట స్థానంలో ఆధునిక బ్యారేజ్ నిర్మాణం కోసం గతంలో శంకుస్థాపనలు, నిధుల కేటాయింపులు, పనుల ప్రారంభం జరిగినప్పటికీ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తిస్థాయిలో రైతులకు ప్రయోజనం చేకూర్చలేదని ఆయన అన్నారు.అధికారిక రికార్డుల ప్రకారం మున్నేరు ఆనికట్ కింద 16,427 ఎకరాల ఆయకట్టు ఉందని, ఇంతటి విస్తారమైన సాగుభూమికి నీరు అందించే ప్రాజెక్టు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉండటం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని శ్రీనివాసరావు విమర్శించారు.

శంకుస్థాపనలు కాదు.. పనులు కావాలి

"ప్రభుత్వాలు మారినప్పుడల్లా పోలంపల్లి మున్నేరు ప్రాజెక్టు తెరపైకి వస్తోంది.

శంకుస్థాపనలు, హామీలు, నిధుల ప్రకటనలు జరుగుతున్నాయి. కానీ రైతు పొలానికి నీరు ఎప్పుడు వస్తుందో మాత్రం స్పష్టత లేదు. ఇకపై రాజకీయ ప్రకటనలు కాకుండా పనులు ప్రారంభించి పూర్తి చేసే కార్యాచరణను ప్రభుత్వం ప్రకటించాలి" అని ఆయన అన్నారు.

ప్రాజెక్టు నిర్మాణంలో ఇప్పటివరకు ఎదురైన సాంకేతిక, పరిపాలనా, ఆర్థిక, చట్టపరమైన సమస్యలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఏ అనుమతులు పెండింగ్ లో ఉన్నాయి, ఎంత నిధులు అవసరం, గతంలో ఎంత ఖర్చు చేశారు, ప్రస్తుతం ప్రాజెక్టు పరిస్థితి ఏమిటి అనే అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

రాజకీయ లబ్ధి కోసం ప్రాజెక్టును వాడుకోవద్దు

పోలంపల్లి మున్నేరు ప్రాజెక్టును ఎన్నికల సమయంలో రాజకీయ లబ్ధి కోసం ప్రస్తావించి, అనంతరం పట్టించుకోకపోవడం సరికాదని శ్రీనివాసరావు అన్నారు.

"మున్నేరు రైతులకు సాగునీటి వనరు. ఇది ఏ ఒక్క పార్టీకి చెందిన ప్రాజెక్టు కాదు.

ప్రజాధనంతో నిర్మించాల్సిన ప్రజా ప్రాజెక్టు.

ఎవరు అధికారంలో ఉన్నా ప్రాజెక్టును పూర్తి చేయాల్సిందే.

గతంలో ఎవరు ఆలస్యం చేశారన్న రాజకీయ ఆరోపణల కంటే, ఇప్పుడు ఎవరు పూర్తి చేస్తారన్నదే ప్రజలకు ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు.

చట్టపరమైన సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన భూములు, పర్యావరణం, నీటి వినియోగం, వరద నిర్వహణ, సాంకేతిక అనుమతులు, అంతర్రాష్ట్ర అంశాలు వంటి చట్టపరమైన లేదా పరిపాలనా సమస్యలు ఉంటే వాటిని శాఖల మధ్య సమన్వయంతో పరిష్కరించాలని ఆయన కోరారు.

"చట్టపరమైన సమస్యలను కారణంగా చూపుతూ ప్రాజెక్టును నిరవధికంగా నిలిపివేయడం రైతులకు నష్టం.

అవసరమైన న్యాయపరమైన ప్రక్రియను వేగవంతం చేసి, అన్ని అనుమతులు తీసుకుని పనులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలి" అని శ్రీనివాసరావు అన్నారు.

16,427 ఎకరాలకు నీరు ఎప్పుడు?

మున్నేరు ఆనికట్‌కు అధికారికంగా నమోదైన 16,427 ఎకరాల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రాజెక్టు పూర్తయితే ఏయే గ్రామాలకు ఎంత మేర సాగునీరు అందుతుంది, కాలువల సామర్థ్యం ఎంత, ప్రస్తుతం ఉన్న ఆయకట్టు ఎంత, అదనంగా స్థిరీకరించగల ఆయకట్టు ఎంత అనే వివరాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని కోరారు.

రైతుల తరఫున పోరాటం

పోలంపల్లి మున్నేరు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకువచ్చేందుకు సీపీఐ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలను కలుపుకుని ఉద్యమాన్ని చేపడతామని జూనెబోయిన శ్రీనివాసరావు తెలిపారు.

"మున్నేరు నీటిని సమర్థంగా వినియోగించి రైతుల పొలాలకు సాగునీరు అందించడమే మా లక్ష్యం.

రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

పోలంపల్లి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు ప్రజల తరఫున మా పోరాటం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ





**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, ఆగస్టు 19 :** మండలంలోని గుల్లకోట గ్రామంలో బుధవారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ కోసం భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహాయ సహకారాలు ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను కోసం ఎప్పుడూ ఉంటాయన్నారు. ఎమ్మెల్యే కి ప్రజలు అన్న ప్రజలు కొలిచే దేవుళ్ళు అన్న ఎనలేని అభిమానం అని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కి ప్రజలే దేవుళ్ళు అని గుర్తు చేశారు. అనంతరం మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మని గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. అంతకుముందు గ్రామస్తులు సురేఖమ్మకి ఘన స్వాగతం పలికి కార్యక్రమం ఆరంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, సర్పంచ్లు బానేష్, భాను జిల్లా నాయకులు పూర్ణచందర్రావు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# సహకార సంఘం చైర్ పర్సన్ గా చెల్ల నాగభూషణం





**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, ఆగష్టు 19** మండలంలోని జెండా వెంకటాపూర్ రైతు సహకార సంఘం నూతన చైర్ పర్సన్ గా పట్టణానికి చెందిన చెల్ల నాగభూషణం బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నస్పూరి సత్యం, సంఘం శ్రీనివాస్,గంగినేని హరీష్, భాగ్యమ్మ, సువర్ణ, సుధాకర్, జగ్గన్న, రాజయ్య, లింగయ్య, రత్తయ్య,జంగు ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, గుల్లకోట చైర్ పర్సన్ గా పెయ్యాల దేవేందర్ రెడ్డి తో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సమక్షంలో పాలక వర్గాలకు నియామక పత్రాలు అందజేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు నూతన పాలక వర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు, వెంకట్రావ్ పేట్ సర్పంచ్ నలిమేల రాజు, నాయకులు పూర్ణ చందర్ రావు,దొంత నర్సయ్య,పింగళి రమేష్,మోహన్, సుమన్, సుధాకర్, అనుమాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య



**చెన్నారావుపేట ఆగస్టు 19 ప్రజావాణి** మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోనాపురం గ్రామానికి చెందిన ఉప్పల రంజిత్ (30) కుటుంబంతో సహా హైదరాబాద్‌లో నివాసముంటూ, 5 రోజుల క్రితం భద్రాచలం వెళ్తానని తల్లికి చెప్పి గ్రామానికి వచ్చాడు. గత కొంతకాలంగా తాగుడుకు బానిసైన రంజిత్, ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంగళవారం సాయంత్రం దూలానికి చీరతో ఉరివేసుకున్నాడు. స్థానికులు కాపాడేలోపే మృతి చెందగా, తండ్రి సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

# నవీన్ యాదవ్--భాస్కర్‌రెడ్డి ఆత్మీయ కలయిక





**దేవరకద్ర:** దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సోదరుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గవినోళ్ల భాస్కర్‌రెడ్డి బుధవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌ను మార్గమధ్యంలో ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని కొద్దిసేపు ముచ్చటించారు. పార్టీ కార్యక్రమాలు, రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భిక్కనూర్ మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుపై పాలాభిషేకం

● సీఎం రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం



**భిక్కనూరు, ఆగస్ట్ 19 ( ప్రజావాణి ):**భిక్కనూరు మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం భిక్కనూరు ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, షబ్బీర్ అలీకి గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు కి ఎమ్మెల్యే దగ్గుపాటి నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు

● ముఖ్యమంత్రి చంద్రబాబు ని ప్రత్యేకంగా కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**అనంత పురం బ్యూరో ఆగస్టు 19 ప్రజా వాణి** ఒక సామాన్య క్లస్టర్ ఇంచార్జ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీగా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రమాదేవి దంపతులు, ముఖ్యమంత్రి చంద్రబాబు ని ప్రత్యేకంగా కలిశారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రమాదేవితో పాటు ఆమె భర్త టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం నియోజకవర్గంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు... ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లాలో ప్రజా ప్రతినిధులు అందరితో కలిసి సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమాదేవికి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయి అని చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ఒక సామాన్య బీసీ మహిళకు ఎమ్మెల్సీ పదవి రావడం అన్నది చిన్న విషయం కాదని.. తెలుగుదేశం పార్టీతోనే ఇది సాధ్యమని అన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన బీసీ మహిళలకు ఎమ్మెల్సీ అవకాశం అందించడంపై సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు నూతన ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి కచ్చితంగా న్యాయం చేస్తానని ఆమె తెలిపారు

# ప్రైవేటు ఆసుపత్రి ల్లో సేవలు .. సర్కారు వద్ద జీతాలు?

- పలాస లో సర్కారు డాక్టర్లు అసుప్రతికి ఇలా వచ్చి వెళ్ళమా అన్నట్టుగా ఉన్నారు.
- పలాస ప్రభుత్వఆసుపత్రి వైద్యులు నిబంధనలు బేఖాతర్ చేస్తున్నారు.
- సీరియస్ తో ఉన్న రోగులు పలాస సర్కార్ ఆసుపత్రుకీ వెళితే టెక్కలి ఆసుపత్రికి రిఫర్ చేయడ పై అనుమానాలు ఉన్నాయి







**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఎంతో పేరు ప్రఖ్యాత గాంచిన పలాస జంట పట్టణాల్లోనీ సర్కారు ఆసుపత్రిలో వైద్య సేవలు అంత అంత మాత్రమే వైద్యము చేస్తున్నారు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ చాలా మంది వైద్యులు స్వంతంగా ఆసుపత్రిలు ఏర్పాటు చేసుకొని పూర్తిగా అక్కడే వైద్యము చేయడం వల్ల పలు రకాల విమర్శకులు ఉన్నాయి .ముక్యంగా పలాస లో నీ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సేవలు అంత అంత మాత్రమే ఉన్నాయి అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పేరుకే సర్కార్ వైద్యము తో మామా అని పించలే ఇక్కడ వైద్యము అందిస్తున్నారని అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు .నిబంధనలు మేరకు పలాస ప్రభుత్వ ఆసుపత్రి లో ఉదయము పది గంటల నుంచి మధ్యాహ్న ఒంటి గంట వరకు ఇక్కడ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఉంది. దీనికి విరుద్ధంగా పలాస ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు వివరిస్తున్నారని. ఇక్కడ చర్చ జరుగుతుంది.

ఇక్కడ వైద్యము సేవలు

ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్లు ప్రాక్టీస్ లేదా ప్రైవేట్ వైద్యం చేయడంపై చాలా రాష్ట్రాలలో కఠినమైన నిబంధనలు, నిషేధాలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ ప్రైవేట్ వైద్యం చేయడం వల్ల పేద ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ వైద్య సేవలకు ఆటంకం కలుగుతుందని న్యాయస్థానాలు మరియు ప్రభుత్వాలు స్పష్టం చేస్తున్నాయి.

ప్రభుత్వ వైద్యుల ప్రైవేట్ ప్రాక్టీస్ నిబంధనలు

చట్టపరమైన నిషేధం: చాలా వరకు ప్రభుత్వ వైద్య కళాశాలలు మరియు ఆసుపత్రుల డాక్టర్లు ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి. దీనికోసం వారికి ప్రభుత్వం 'నాన్-ప్రాక్టీసింగ్ అలవెన్స్' (భీమా) కూడా అందిస్తుంది.

కోర్టుల ఆగ్రహం:

ప్రభుత్వ ఆసుపత్రులలో ఉండాల్సిన డాక్టర్లు రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించడం లేదా ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడంపై సుప్రీంకోర్టు, హైకోర్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఇలాంటి వారిపై కఠిన విచారణలు, సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి.

ప్రభుత్వ చర్యలు: డ్యూటీ సమయాల్లో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడం, ప్రభుత్వ విధులకు గైర్హాజరై వేరే ప్రైవేట్ వ్యక్తులను లేదా ప్రాక్టీస్‌ను ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు, ఎఫ్ఐఆర్‌లు మరియు సస్పెన్షన్లు ఉంటున్నాయి.

నిబంధనలు అమలు చేయని ప్రభుత్వం వైద్యులు పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు హర్షనీయం

● రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసులు చంద్రమోహన్



**అనంత పురం బ్యూరో ఆగస్టు 19 మన ప్రజా వాణి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం హర్షనీయమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు, బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే విషయములో తెలుగుదేశం పార్టీయే ముందు అని, ఇది బీసీల సామాజిక న్యాయం రాజకీయ సాధికారత దిశగా మరో కీలక అడుగని పేర్కొన్నారు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు టిడిపి బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.బీసీల హక్కులను కాపాడటమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని,అన్ని వర్గాలకు రాజ్యాధికారం అందించాలని ఆలోచనతో ముందుకు వచ్చిన తొలి పార్టీగా టిడిపి చరిత్రలో నిలిచిపోతుందని బిసి రిజర్వేషన్లపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అక్టోబర్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకోవడం శుభ పరిణామమని బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అంటే బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడం అని స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం అన్నది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని మాసూలు చంద్రమోహన్ అన్నారు,

# పలాస డివిజన్లో మందులు అమ్మే వారు నిబంధనలు అమలు చేయడం లేదు

- మందులు షాపులే మినీ ఆసుపత్రులుగా వైద్యము జరుగుతుంది
- సర్కార్ నిబ oధనలు పాటించకుండా ఇక్కడ మందులు షాపులు అమ్మకాలు చేస్తున్న విషయం తెలిసిందే?

**పలాస ప్రజావాణి ప్రతినిధి** కొత్తగా ఏర్పడినా పలాస డివిజన్ లో మెడికల్ షాపుల్లో యాజమానులు నిబంధనలు అమలు చేయడము లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు డ్రగ్స్ నియంత్రణ అధికారులు మమ్ములకు అలవాటు పడి ఇక్కడ మందులు షాపులు ల్లో అక్రమ అమ్మకాలు పై నోరు మెదపడం అధికారులు డివిజన్ లో మెడికల్ షాపులు పై నియంత్రణ కరువైంది. పేదల అవసరం ఆసరా చేసుకుని మెడికల్ షాపుల యజమానులు డాక్టర్లలా సలహాలు ఇస్తూ అడ్డగోలుగా మందులు విక్రయిస్తున్నారనీ ఇక్కడ చర్చ జరుగుతుంది. అంతేకాకుండా యథేచ్ఛగా నకిలీ మందుల దందా సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో సుమారు ఆసుపత్రులు పెరిగాయి అలాగే మందులు షాపులు పెరిగాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పైగా మెడికల్ షాపులు ఉండగా వీటిలో చాలా వరకు ఫార్మాసిస్టులు లేకుండానే విక్రయాలు చేస్తున్నారు. రోగి మెడికల్ షాపులకు వెళ్లి జబ్బు పేరు చెబితే ఇంటర్మీడియట్ కూడా చదవని వారు మనకు మందులు



ఇస్తున్నారు. కనీసం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ కూడా అవసరం లేదు. ఏ మందులు ఎన్ని రోజులు వాడాలో మెడికల్ షాపుల నిర్వహకులే చెబుతారు. ఈ విధంగా కొమురం భీం ఆసిఫాబాద్ గిరిజన జిల్లాలో మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలుగా తమ బిజినెస్ చేస్తున్నారు. దీంతో ప్రజల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**అధిక లాభాలు ఇచ్చే మందులే విక్రయం..**

ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కేవలం ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపుల దందాను కొనసాగిస్తున్నారు. ఇందుకోసం మెడికల్ లో అత్యధికంగా లాభాలు ఇచ్చే నాణ్యతలేని మందులను



రోగులకు తెచ్చి ఆంటగడూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైద్యులు యాం టీబయాటిక్స్ సూచించినప్పుడు ఎందుకోసం రాశారో సదరు ప్రిస్క్రిప్షన్ లో రాయాల్సి దేనని గతంలో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాని ప్రకారమే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను ఎక్కడా పాటించడం లేదు. షాపులో ఏది అందుబాటులో ఉంటే అది.. దీనిపై ఎక్కువ లాభం ఉంటే ఆ మందుగానే రోగులకు ప్రతిపాదిస్తున్నారు. అలాగే ఎలాంటి అనుమతులు లేని కొన్ని మందులను సైతం గుట్టుచప్పుడదు కాకుండా అమ్మకాలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు .

# సమస్యలపై జిపి కార్మికులు ఎంపీడీవో కు వినతి



**ప్రజావాణి,నెల్లికుదురు:** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు కార్మికులు ఎంపీడీవో సింగారపు కుమార్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిపి వర్కర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు తీర్చాలని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్లకు నెలకు రూ. 26 వేల చొప్పున వేతనం చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారంగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను నేరుగా బ్యాంకు ఖాతాలో వేయాలని వయస్సు పైబడిన వర్కర్ల కుటుంబ సభ్యులకు వారి స్థానంలో అవకాశం కల్పించాలని కోరారు.మల్టీపర్పస్ వర్కర్ల విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు బానోతు వెంకన్న, చంద్ర రెడ్డి, బొమ్మన బోయిన సోమయ్య, గుగులోతు మల్సూర్, జి వెంకటయ్య,జలక వీరయ్య,ఏర్పుల విజయ, చెడుపాక ఉపేంద్ర,ఆరెపల్లి రాధ, తూళ్ళ మంజుల తదితరులు ఉన్నారు

# కూనవరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 19.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలోని కూనవరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు.ఆదివాసుల హక్కులు, ఉద్యోగ అవకాశాలు మరియు భూమి రక్షణ కోసం ప్రధానంగా ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు: 1. G.O. నెంబర్ 3ను పునరుద్ధరించాలి. 2. G.O. నెంబర్ 3 పునరుద్ధరణకు అసెంబ్లీలో తీర్మానం చేయాలి. 3. 1/70 చట్టాన్ని పరిరక్షించి, పటిష్టంగా అమలు చేయాలి.ఆదివాసుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది.ఆదివాసి గిరిజన సంఘం కూనవరం మండల కమిటీఁ

# కోండ్రాజుపేట గ్రామ ఆదివాసులపై కేసును కొట్టివేస్తూ రంపచోడవరం జ్యూడిషల్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 19** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కోండ్రాజుపేట గ్రామానికి చెందిన సోడే రామయ్య ( మాజీ పార్లమెంట్ సభ్యులు), గుజ్జా మోహనరావు ( సీపీఐ డివిజన్ కార్యదర్శి) తో సహా మరో ఎనిమిది మంది పైన కూనవరం రేంజ్ ఫారెస్ట్ అధికారులు 2021 వ సంవత్సరంలో నమోదు చేసిన కేసు విచారణ, వాదనల అనంతరం కేసును కొట్టివేస్తూ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా కేసు వాదించిన న్యాయవాదులు ధర్మల లక్ష్మీనారాయణ, మడివి రవితేజలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. సోడే రామయ్య( మాజీ పార్లమెంట్ సభ్యులు), గుజ్జా మోహనరావు లాంటి నాటి తరం ఉద్యమ నేతల తరుపున కోర్టు లో వాదించడం గర్వకారణం అని న్యాయవాదులు పేర్కొన్నారు.

# ఓబి మట్టి రవాణాతో రూ.40 లక్షల రోడ్డు ధ్వంసం.. సింగరేణి నిధులతోనే మళ్లీ మరమ్మతులా?

**రామగిరి: 19 ఆగస్టు**

సింగరేణి ఆర్జీ–3 పరిధి నుంచి ఓబీ మట్టిని గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి తరలించేందుకు భారీ వాహనాలను వినియోగించడం వల్ల పన్నూరు సెంటర్ నుంచి ఏఎల్‌పీ మైన్, జీఎం కార్యాలయం, జేఎన్‌టీయూ యూనివర్సిటీ, వి.టి.సి. ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి ధ్వంసమై గుంతలమయంగా మారిందని బీజేపీ నాయకుడు, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన రహదారి కొద్దికాలంలోనే దెబ్బతినడానికి ఓవర్‌లోడ్ వాల్వో లారీల రాకపోకలే కారణమని కార్మికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రహదారి మరమ్మతుల బాధ్యత గతంలో మట్టి తరలింపు సంస్థలే చేపడతాయని అధికారులు చెప్పినప్పటికీ, ప్రస్తుతం సింగరేణి నిధులతో మరమ్మతులు చేపట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఓబీ మట్టి తరలింపునకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఎలాంటి ఉత్తర్వులు, ఒప్పందాలు, నిబంధనల ప్రకారం అనుమతించారు? వాహనాలకు ఎంత పరిమాణంలో మట్టి తరలించేందుకు అనుమతి ఉంది? ఎన్ని వాహనాలు ఎన్ని



ట్రిప్పులు తిరిగాయి? ఓవర్‌లోడ్‌ను ఎవరు తనిఖీ చేశారు? రోడ్డు మరమ్మతుల బాధ్యత ఎవరిది? ప్రస్తుతం సింగరేణి ఎంత మొత్తం ఖర్చు చేస్తోంది? వంటి వివరాలను అధికారులు ప్రజల ముందుంచాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఓ సింగరేణి కార్మికుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయిన ఘటన కూడా జరిగిందని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి నిధుల కొరత ఉందని చెబుతూ మరోవైపు ప్రైవేట్ కాంట్రాక్టు పనులకు సింగరేణి నిధులు ఖర్చు చేయడం సరికాదన్నారు. ఆర్జీ–3లో ఓబీ మట్టి తరలింపు, భారీ వాహనాల రాకపోకలు, రోడ్డు నిర్మాణం, మరమ్మతుల ఖర్చు, కాంట్రాక్టు నిబంధనలు, ప్రమాదాలపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అవసరమైతే కేంద్ర విజిలెన్స్‌కు కూడా ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ జరిగే వరకు ఆందోళనలు చేపడతామని శ్రీనివాస్ ప్రకటించారు.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 19 ( ప్రజావాణి న్యూస్ )**లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలా వీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జున స్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# చింతలపూడి గ్రంథాలయాన్ని పరిశీలించిన జుత్తుక నాగరాజు.

**చింతలపూడి. ఆగస్టు 19 :**

ఏలూరు జిల్లా చింతలపూడి గ్రంథాలయాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి జుత్తుక నాగరాజు సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల సంఖ్య, వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాల వివరాలను పరిశీలించారు. అలాగే ఆధార పట్టికలు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి గ్రంథాలయ నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని నాగరాజు తెలిపారు. విద్యార్థులకు ఏవైనా ప్రత్యేక పుస్తకాలు లేదా స్టడీ మెటీరియల్ అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన మెటీరియల్‌ను తప్పకుండా అందుబాటులోకి




తీసుకువస్తామని చెప్పారు.అదేవిధంగా చింతలపూడి గ్రంథాల యంలో త్వరలోనే డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిజిటల్ వనరుల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సమాచారాన్ని అందించడమే లక్ష్యమన్నారు.గ్రంథాలయాన్ని విద్యార్థులు, పాఠకులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జుత్తుక నాగరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నోరు అదుపులో పెట్టుకోవాలి: అరిగే రమేష్

-- కబ్జాకోరుగా నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా

-- దమ్ముంటే చర్చకు రావాలని సవాల్



**కొల్చారం, ఆగస్టు 19**

కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తన కుటుంబంపై నిరాధారమైన ఫిర్యాదులు చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆంజనేయులు గౌడ్ తన స్థాయిని గుర్తించి మాట్లాడాలని సూచించారు.కొల్చారం మండల కేంద్రంలోని బాబా ఫంక్షన్ హాల్లో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశంలో అరిగే రమేష్ మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో తన కుటుంబంపై ఆంజనేయులు గౌడ్ కలెక్టర్‌కు 11 సార్లు నిరాధారమైన ఫిర్యాదులు చేశారని ఆరోపించారు.తనను కబ్జాకోరుగా, తన భార్య మద్యం విక్రయిస్తుందని ఆంజనేయులు గౌడ్ ఆరోపణలు చేశారని రమేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై కూడా పలు సందర్భాల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, ఇకనైనా ఆంజనేయులు గౌడ్ నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు. ప్రజలకు తాను చేసిన సేవలపై చర్చకు రావాలని ఆంజనేయులు గౌడ్‌కు రమేష్ సవాల్ విసిరారు. తనను కబ్జాకోరుగా నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. అదే విధంగా తన సవాల్‌ను స్వీకరించి చర్చకు వస్తే ఆంజనేయులు గౌడ్‌పై తాను చేసిన ఆరోపణలను నిరూపిస్తానని అన్నారు.ఆంజనేయులు గౌడ్‌ను జిల్లాలో కొందరు 'బ్రోకర్' అని సంబోధిస్తారని రమేష్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఆంజనేయులు గౌడ్ బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.అనంతరం సమావేశంలో పాల్గొన్న మండల బీఆర్ఎస్ నాయకులు రమేష్ వ్యాఖ్యలకు మద్దతు తెలిపారు. ఆంజనేయులు గౌడ్ ఇకపై ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com